అద్దాల మేడలో ఉన్నవాడు
అబద్దం చెప్పినా నిజమే అనుకుంటారు.
కానీ... పూరి గుడిసెలో ఉన్నవాడు
నిజం చెప్పినా అబద్దం అంటారు
ఈ జనం.
ఈ సమాజం మనిషిని నమ్మదు,
వారి వెనుక ఉన్న ఆస్తినే నమ్ముతుంది

నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 28 సంచిక : 74 మంగళవారం, డిసెంబర్ 09, 2025 , పేజీలు - 12 వెల : 2/-

## మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా
# వందేమాతరం

వేదకాలం నుంచి మాతను కొలవడం ఆదర్శం
అదే స్ఫూర్తితో వందేమాతర గీతం రచన
దేశ స్వాతంత్ర్యానికి వందేమాతరం ప్రేరణ
ఈ గీతమే జనప్రవాహాన్ని కదిలించింది
బ్రిటిష్ వారితో పోరాటంలో ముందు నిలిచింది
కానీ..నెహ్రూ ఈ గీతాన్ని అవమానించాడు
జిన్నా ఉద్యమానికి తలొగ్గిన నెహ్రూ
వందేమాత్రం 150 ఏళ్ల ప్రస్థానంపై లోక్‌సభలో మోడీ ప్రసంగం



**న్యూఢిల్లీ,డిసెంబర్ 8 :** దేశ స్వాతంత్ర్యానికి వదేమాతర గీతం ప్రేరణ అని ప్రధాని మోడీ అన్నారు. కోట్లాది మంది భారతీయులు ఈ గీతానికి ఉత్తేజితులై స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారని అన్నారు. ఇది దేశానికి ప్రేరణ ఇచ్చిన గీతమని, స్వాంతంత్ర్య సముపార్జనకు నాందిగా మారిందని అన్నారు. లోక్‌సభలో వందేమాతర గీతం 150వ వార్షికోత్సవంపై జరిగిన చర్చలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ చర్చ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. బకించంద్ర ఛటోపాధ్యాయ రాసిన వందేమాతర గీతం బెంగాల్‌లో బాగా ప్రాచుర్యం అయినట్లు మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా వార పత్రిక 'ఇండియన్ ఒపినియన్'లో డిఎంబర్ 2, 1905న రాశారు. బెంగాల్ స్వదేశీ ఉద్యమ సమయంలో బకించంద్ర రాసిన పాటను పాడటానికి లక్షలాది మంది ప్రజలు గుమిగూడి భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ పాట ఎంతగా ప్రాచుర్యం పొందింది అంటే.. మిగతా2లో...

## అట్టహాసంగా తెలంగాణ
# రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

- సమ్మిట్‌ను ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆకాంక్ష



**హైదరాబాద్,డిసెంబర్ 8 :** నెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా ప్రారంభమైంది. సమ్మిట్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు.సోమవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ వర్మ మాట్లాడుతూ.. తెలంగాణ 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం దోహదపడుతోందని గవర్నర్ పేర్కొన్నారు. సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, దేశ విదేశాల నుంచి వచ్చిన ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు పాల్గొన్నారు. పెట్టుబడులు, ఉపాధి, ఇన్నోవేషన్ ప్రధాన లక్ష్యంగా 27 అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సదస్సును మిగతా2లో...

## నిర్వహణా లోపమే ఇండిగో సంక్షభానికి కారణం

భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా చర్యలు
మరిన్ని ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించే యత్నం
రాజ్యసభలో మంత్రి కె.రామ్మోహన్ నాయుడు



2లో

## తెలంగాణ రైజింగ్
# అన్‌స్టాపబుల్

రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
కొత్త రాష్ట్రం అయినా అభివృద్ధిలో దూకుడు
2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ మా లక్ష్యం
దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది ఆశయం
గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలు
క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్ అమలు
అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములు
పెట్టుబడులకు తెలంగాణ అన్ని విధాలుగా అనుకూలం
తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్,డిసెంబర్ 8 :** తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ అంటూ రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావా లని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపో తోందని అన్నారు. 2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలనేదే తమ ఆశయమన్నారు. ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న ' తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలు, అభిప్రాయాలు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమిని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది తమ ఆశయమన్నారు. లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడి సాధిస్తామనే నమ్మకం మాకుంది. అందరి సహకారంతో మా లక్ష్యాన్ని అందుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో తెలంగాణ భవిష్యత్ మిగతా2లో...

## వందేమాతరంపై ఇప్పుడే ఎందుకు చర్చ?

ఎందుకంటే..బెంగాల్ ఎన్నికలు మాత్రమే
అలాగే సమస్యల నుంచి దృష్టి మళ్లించడం కూడా
నెహ్రూ విజన్‌తోనే నేటి సాంకేతకి ప్రగతి సాగింది
లోక్‌సభలో వందేమాతరంపై ప్రియాంక ప్రసంగం



2లో



## హైదరాబాద్ దేశ అర్థిక వ్యవస్థకు మూలస్తంభం

ఐటి, ఇన్నోవేషన్, ఫార్మా, ఏరోస్పేస్ టెక్నాలీజలకు కేంద్రం
హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీనిపెంచేందుకు కలసికట్టుగా కృషి
ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరణ
తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, 8 :** హైదరాబాద్ కేవలం ఓ రాష్ట్రానికి రాజ ధాని నగరం కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మిగతా2లో...

## రేవంత్ రెడ్డి
# బిల్డప్ బాబాయ్

అబద్దాలే ఆయన శ్వాసగా పాలన
రేవంత్‌ది ప్రైవేట్ లిమిటెడ్ పాలన
రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత ఏదీ
రెండేళ్ల పాలనపై బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,డిసెంబర్ 8 :** రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్ అని, ఆయన ఏం మాట్లాడినా అబద్ధమే అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రెండేండ్ల పాలనలో దోపిడీ తప్ప పారదర్శక లేదని, ఆత్మస్తుతి, పరనిం ద తప్ప రేవంత్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. ముఖ్యమ ంత్రిది ప్రైవేట్ లిమిటెడ్ పాలన అని, తన రెండేండ్ల పాలనలో చేసింది ఒక్కటైనా చెప్పగలడా అని ప్రశ్నించారు. ప్రజాభవన్‌ను జల్సాలకు, విందులు, వినోదాలకు ప్రజాభవన్‌ను కేరాఫ్‌గా మార్చారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. పార్టీ నేతలతో మిగతా2లో...



## ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు

### - క్యాట్ ఉత్తర్వులపై హైకోర్టు స్టే

**హైదరాబాద్,డిసెంబర్ 8:** ఏఎస్ అధికారి ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆమ్రపాలికి సూచించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ గత ఏడాది అక్టోబర్‌లో కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చింది. వాటిని ఆమె క్యాట్‌లో సవాలు చేశారు. దీంతో ఆమ్రపాలిని మిగతా2లో...

## మరోమారు దావోస్‌కు
# చంద్రబాబు

- జనవరి 19 నుంచి 23వ పర్యటన



2లో

# మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా వందేమాతరం

(మొదటి పేజీ తరువాయి)

ఈ గీతమే మన జాతీయ గీతంగా మారింది. ఈ పాట భావాలు గొప్పవి. ఇది ఇతర దేశాల పాటల కంటే తియ్యగా ఉంటుంది. దేశభక్తిని మేల్కొల్పడం దీని ఏకైక లక్ష్యం. ఇది భారతదేశాన్ని తల్లిగా చూస్తుంది' అని అన్నారు. రుగ్వేదంలోని శ్లోకాన్ని, రామాయణంలో రాముడు పలికిన వాక్యాలను ఈ సందర్భంగా ప్రధాని మోడీ తన ప్రసంగంలో ప్రస్తావించారు. దేశమంటే మన మాతృభూమిగా కొలవడం అనాదిగా వస్తోందని, వందేమితర గీతానికి ఇవే ప్రేరణలని అన్నారు. లోక్‌సభలో వందేమాతరంపై జరుగుతున్న ప్రత్యేక చర్చ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై, భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ గతంలో జాతీయ గీతాన్ని 'తుక్డే తుక్డే' చేసినట్టు ఆరోపించారు. అలాగే, వందేమాతరంతో ముస్లింలను రెచ్చగొట్టే విధంగా ఉందని నెహ్రూ పేర్కొన్నాడని చెప్పారు. సభలో 'షేమ్ షేమ్' నినాదాలు వినిపించినప్పటికీ, మోడీ వ్యాఖ్యానిస్తూ.. గత శతాబ్దంలో కొన్ని శక్తులు జాతీయ గీతానికి సర్వనాశనం చేశాయని పేర్కొన్నారు. ఆ చరిత్రను వచ్చే తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనదేనని ప్రధాని మోడీ అన్నారు. 1937లో మహమ్మద్ అలీ జిన్నా నేతృత్వంలోని ముస్లిం లీగ్ వందేమాతరానికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించిందని ప్రధాని మోడీ గుర్తు చేశారు. అయితే, కాంగ్రెస్, నెహ్రూలు ఆ పోరాటాన్ని ఎదిరించ కుండా, వందేమాతరం పై విచారణకు ఆదేశాలు జారీ చేశారని విమర్శించారు. జిన్నా ఆందోళన తరువాత సుభాష్ చంద్ర బోస్‌కు నెహ్రూ రాసిన లేఖలో- వందేమాతరం మొత్తం చదివిన తరువాత అది ముస్లింలను రెచ్చగొట్టేలా ఉందని భావిస్తున్నానని ఆయన వెల్లడించారు. అలాగే, అత్యవసర పరిస్థితి కాలాన్ని గుర్తు చేసుకుంటూ.. వందేమాతరం 50 సంవత్సరాలు పూర్తయ్యే సమయానికి దేశం మొత్తం బ్రిటిష్ వారి పాలనలో ఉండగా.. 100 ఏళ్లు పూర్తి అయ్యే సమయానికి దేశంలో అత్యవసర పరిస్థితి దేశాన్ని కబలించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను జైలులో పెట్టిన ఆ కాలం భారత చరిత్రలో బ్లాక్ డేస్ గుర్తించబడిందని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. అయితే, వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఆ గీతానికి గౌరవం తిరిగి తీసుకురావాల్సిన సమయం ఇదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. 1875లో బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయ రచించిన ఈ గీతం భారత స్వాతంత్య్ర ఉద్యమానికి ఊపిరిగా నిలిచిందని ప్రశంసించారు. వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో పార్లమెంట్ ఉభయ సభల్లో 10 గంటల ప్రత్యేక చర్చను ఏర్పాటు చేసింది.

# అట్టహాసంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ... నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ ముందుకెళ్తోందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వెల్లడించారు. వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్ కొనసాగుతోందన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. బస్సుల నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇచ్చామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో స్థిరమైన, పారదర్శకమైన ప్రభుత్వం ఉందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వివరించారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందని నోబెల్ అవార్డు గ్రహీత కైలాశ్ సత్యార్థి తెలిపారు. తెలంగాణ ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో 20 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందని చెప్పారు. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని గుర్తు చేశారు. వికసిత్ భారత్ లక్ష్యం దిశగా తెలంగాణ వేగంగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. సంస్కృతి,కళలు,టెక్నాలజీ, పరిశ్రమల హబ్‌గా తెలంగాణ ఉందన్నారు. ఐకమత్యంతోపాటు శాంతియుత పరిస్థితులతోనే అభివృద్ధి సాధ్యమని కైలాశ్ సత్యార్థి వివరించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం ప్రారంభమైంది. ఈ సమ్మిట్ మంగళవారంతో ముగియనుంది. ఈ సమ్మిట్‌కు సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు కేంద్ర మంత్రులు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తోపాటు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు. దాదాపు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు, అతిథులు ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు. దేశ, విదేశీ ప్రముఖులు ఈ సమ్మిట్‌కు హాజరయిన నేపథ్యంలో భారీగా బందోబస్తును ఏర్పాటు చేశారు.

# సిద్ధరామయ్య ఎన్నికపై సవాల్

**• నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 8 :** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది . 2023లో వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ కె శంకర అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌కు సమాధానం ఇవ్వాలని సిద్ధరామయ్యను ఆదేశిస్తూ కోర్టు ఇవాళ నోటీసులు జారీచేసింది.కాగా 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధన ప్రకారం సిద్ధరామయ్య అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని, వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నిక చెల్లదని ప్రకటించాలని పిటిషనర్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఆ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. దాంతో పిటిషనర్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు ఇవాళ సిద్ధరామయ్యకు నోటీసులు జారీచేసింది.ఒకవైపు కర్ణాటకలో సీఎం మార్పుపై ఊహాగానాలు తీవ్ర స్థాయిలో చక్కర్లు కొడుతున్న వేళ సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశమైంది. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో డీకే శివకుమార్‌కు ఆర్థిక నేరాల విభాగం నోటీసులు జారీచేసింది. ఆర్థిక విషయాలు, లావాదేవీలపై శివకుమార్ వివరణ కోరుతూ ఇక్షచి నోటీసులు ఇచ్చింది.

# నిర్వహణా లోపమే ఇండిగో సంక్షభానికి కారణం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 8 :** ఇండిగో నిర్వహణ వైఫల్యమే ప్రస్తుత పరిస్థితులకు దారితీసిందని పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు అన్నారు.'ఇండిగో సంక్షోభం' నేపథ్యంలో రామ్మోహన్ నాయుడు సోమవారం పార్లమెంట్‌లో ఓ ప్రకటన చేశారు. భవిష్యత్తులో ఇతర ఎయిర్‌లైన్స్ నుంచి ఇలాంటివి పునరావృతం కాకుండా మా చర్యలు ఉండనున్నాయి. భారతదేశంలో కొత్త విమానయాన సంస్థ ప్రారంభం కావడానికి ఇదే మంచి తరుణం. పోటీ సంస్థలు ఏర్పాటయ్యేలా చర్చలు జరపనున్నాం అని మంత్రి రాజ్యసభలో మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే ఇండిగో సంక్షోభంపై చర్చ జరపాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి స్పందించి ప్రకటన చేశారు. విమానయాన సిబ్బంది పని గంటలపై పరిమితులకు సంబంధించిన నిబంధనలను ఇండిగో సరిగా అమలుచేయకపోవడమే సర్వీసుల రద్దుకు దారితీసిందని వెల్లడించారు. ఏవియేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్ ఈ అంతరాయాలకు కారణం కాదని తెలిపారు. సిబ్బందికి సంబంధించిన రోస్టరింగ్ విధానాన్ని సరిగా అమలుచేయలేదు.ఈ వైఫల్యానికి ఏఎంఎస్ఎస్ సిస్టమ్ కారణం కాదు. డిసెంబర్ ఒకటిన రోస్టరింగ్ నిబంధనలకు సంబంధించి ఇండిగోతో సమావేశం నిర్వహించాం. ఆ సంస్థ ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలపై మేం స్పష్టత ఇచ్చాం. అప్పుడు వారు ఎలాంటి సమస్యలను ప్రస్తావించలేదు. ఇక సమస్యను పరిష్కరించేందుకు ఎయిర్‌లైన్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం కొన్ని రోజులుగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న తీవ్ర అంతరాయానికి చింతిస్తున్నాను. ఈ సమస్యను మేం తేలిగ్గా తీసుకోలేదు. ఇప్పటికే దర్యాప్తునకు ఆదేశించాం. ఇదిలాఉంటే.. ఇండిగో వ్యవహారంపై కేంద్రం ఇప్పటికే ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. కొద్దిరోజులుగా సేవల్లో అంతరాయానికి గల కారణాలను విచారించనుంది. బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. మొత్తం నలుగురు సభ్యులతో కూడిన కమిటీని పౌర విమానయాన శాఖ ఏర్పాటుచేసింది. ఈ కమిటీలో డీజీసీఏ జాయింట్ డైరెక్టర్ సంజయ్ కె.బ్రహ్మనే, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అమిత్ గుప్తా, సీనియర్ ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ కెప్టెన్ కపిల్ మాన్‌గ్లిక్, ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ రాంపాల్ ఉన్నారు. వీరు భవిష్యత్తులో ఎలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా కొన్ని సిఫార్సులు కూడా చేయనున్నారు.

# తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్

(మొదటి పేజీ తరువాయి)

విజన్‌ను స్పష్టంగా వివరించారు. దేశ భవిష్యత్ కోసం రాజ్యాంగ సభ ఏర్పాటు చేసి భారత రాజ్యాంగ నిర్మాతల దృష్టిని గౌరవించడం చారిత్రక నిర్ణయమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్దాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలని ఆయన అన్నారు. విడిపోయిన తర్వాత ప్రజా పోరాటంతో సాధించిన ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ 2014లో సోనియా గాంధీ, డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో భారత పటంలో చోటు చేసుకుందని గుర్తు చేశారు. గత దశాబ్దంలో రాష్ట్రం అత్యధిక అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగిందన్నారు. రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికల కోసం నిపుణుల కమిటీ ఏర్పాటుతో 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్'ను సిద్ధం చేసినట్లు సీఎం వెల్లడించారు. ఈ డాక్యుమెంట్ ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించేలా రూపొందించబడిందని, నీతి ఆయోగ్, నిపుణుల సూచనలు ప్రధాన పాత్ర పోషించాయని చెప్పారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదగడం ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ జనాభాలో 2.9 శాతమే ఉన్నా.. దేశ జిడిపిలో 5 శాతం వాటా సాధించిన తెలంగాణ 2047 నాటికి దాన్ని 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. రాష్ట్ర అభివృద్ధి కోసం మొదటిసారి క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్‌ను అమలు చేస్తున్నామన్నారు. చైనా గ్వాంగ్‌డాంగ్ మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని.. జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ వంటి దేశాల పోటీ స్థాయికి తెలంగాణను తీసుకెళ్లే ప్రణాళిక ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములని.. వారికి ఈ సందర్భంగా ఆహ్వానం పలుకుతున్నట్లు సీఎం అన్నారు. కష్టం అయితే వెంటనే చేయండి.. అసాధ్యమైతే డెడ్‌లైన్ పెంచుతాం అని సందేశం ఇచ్చారు. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించాం. వాటిని సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించాం. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నాం. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో సహకరించిన వారందరికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధికి పారిశ్రామిక వేత్తలు, ఆర్థికవేత్తల సూచనలను ఆహ్వానిస్తున్నామన్నారు. దేశ స్వాతంత్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా భవిష్యత్తుకు రోడ్ మ్యాప్ వేశారని వివరించారు. అలాగే తాము సైతం తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలనుకున్నామన్నారు. 2047 నాటికి భారత దేశ జీడీపీలో 10 శాతం వాటాను తెలంగాణ నుంచి అందించాలన్నది తమ లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు. సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం.. ఇలా తెలంగాణను మూడు భాగాలుగా విభజించి.. ప్రాంతాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశిరచు కున్నామని వివరించారు. ఇలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్న రాష్ట్రాల్లో తెలంగాణ దేశంలోనే మొట్టమొదటిదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందుకోసం కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ, రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ మోడల్స్ నిర్దేశించామని చెప్పారు. ఈ సందర్భంగా చైనాలోని గ్వాంగ్-డాంగ్ ప్రావిన్స్ సాధించిన అభివృద్ధి గురించి సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. చైనాలోనే ఈ ప్రావిన్స్ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అని తెలిపారు. 20 ఏళ్లలో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులతోపాటు వృద్ధి రేటు సాధించారని వివరించారు. తెలంగాణలో సైతం తాము అదే నమూనాను అనుసరించాలని భావిస్తున్నామని చెప్పారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి తామేంతో ప్రేరణ పొందామన్నారు. ప్రస్తుతం ఆయా దేశాలతో తాము పోటీ పడాలనుకుంటున్నామని తెలిపారు. ఈ విజన్ కష్టంగా అనిపించవచ్చు.. కానీ ఆ విజన్‌ను సాధించగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# వందేమాతరంపై ఇప్పుడే ఎందుకు చర్చ?

**న్యూఢిల్లీ,డిసెంబర్ 8 :** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు అవుతున్నదని, ఇప్పుడు వందేమాతరంపై చర్చ దేనికని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు, వాయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ ప్రశ్నించారు. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్రం ఇవాళ లోక్‌సభలో ఈ గేయంపై చర్చ చేపట్టింది. ఈ చర్చలో పాల్గొన్న ప్రియాంకాగాంధీ ప్రభుత్వాన్ని పైవిధంగా ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు వందేమాతరంపై చర్చ చేపట్టడానికి రెండే రెండు కారణాలు ఉన్నాయని ప్రియాంకాగాంధీ చెప్పారు. అందులో మొదటిది వచ్చే ఏడాది జరగనున్న బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు కాగా, రెండోది దేశ ప్రజల దృష్టిని భవిష్యత్తు వైపు మళ్లకుండా గతంపైనే నిలిపి ఉంచడం కోసమని ఆమె వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ మంచి ప్రసంగం చేశారు కానీ, నిజాలు చెప్పడంలో ఆయన బలహీనంగా కనిపించారని అన్నారు.అంతేగాక 'మీరు ఎన్నికల కోసం పనిచేస్తుంటే మేం దేశ ప్రజల కోసం పనిచేస్తున్నాం' అని బీజేపీని ఉద్దేశించి ప్రియాంకాగాంధీ అన్నారు. మేం ఎన్ని ఎన్నికలు ఓడిపోయామనేది విషయం కాదని, మేం ప్రజల కోసం మీతో, మీ సిద్ధాంతాలతో పోరాడుతూనే ఉంటామని చెప్పారు. దేశం కోసం మా పోరాటం కొనసాగుతుందని, మా పోరాటాన్ని మీరు అడ్డుకోలేరని వ్యాఖ్యానించారు.

# మరోమారు దావోస్‌కు చంద్రబాబు

**• జనవరి 19 నుంచి 23వ పర్యటన**

**అమరావతి,డిసెంబర్ 8 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. వచ్చే ఏడాది జనవరి 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు దావోస్‌లో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. దావోస్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు సీఎం చంద్రబాబు హాజరు కానున్నారు. చంద్రబాబు బృందంలో మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ ఉన్నారు. ఈ మేరకు సీఎం దావోస్ పర్యటన షెడ్యూల్‌ను అధికార వర్గాలు ఖరారు చేశారు. సోమవారం దావోస్ పర్యటనకు సంబంధించిన ప్రకటన విడుదల చేశారు. అయితే దావోస్ పర్యటనలో పలువురు పారిశ్రామికవేత్తలను కూడా సీఎం కలిసే అవకాశాలు ఉన్నాయి. ఏపీకి కావాల్సిన పెట్టుబడులపై పారిశ్రామిక వేత్తలతో చంద్రబాబు చర్చించే ఛాన్స్ ఉంది. ఏపీ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇందులో భాగంగానే ఇప్పటికే అమెరికాలోని డల్లాస్‌లో లోకేశ్ పర్యటిస్తున్న విషయం తెలిసిందే.

# రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్

(మొదటి పేజీ తరువాయి)

కలిసి రేవంత్ రెండేండ్ల పాలనపై తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. 'రేవంత్ పాలనలో రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత లేదు. ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ రెండేండ్లలో చేసిందేమి లేదు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారు. రెండేండ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం ఎందుకు తగ్గింది?. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేశాం. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో తెలంగాణను నంబర్ వన్‌గా నిలబెట్టాం. ఎన్నో కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతీరోజు ప్రజల్ని కలుస్తానని రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో చెప్పారు. రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఒక్క రోజు మాత్రమే ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. నాలుగైదు రోజులు మంత్రులు వచ్చారు.. ఆ తర్వాత వాళ్లు కూడా పత్తా లేరు. ఐటీఐకి, ఐఐటీ, ఐఐఐటీకి తేడా కూడా తెలియని మూర్ఖుడు ఈరోజు ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్నాడు. కల్యాణలక్ష్మి చెక్కులు తీసుకునేందుకు మహిళలు వారి పిల్లలతో వస్తున్నారు. పెళ్లికి సహాయం చేస్తున్నావా లేక పిల్లల 21వ రోజుకు సహాయం చేస్తున్నావా?. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకానికి ఇవ్వాల్సిన రూ.980 కోట్ల నిధులు పెండింగ్‌లో పెట్టింది. అవినీతి ఎలా చేయాలో కాంగ్రెస్ పాలన చూసి నేర్చుకోవాలి. కరప్షన్ నేర్పడానికి కాలేజీ పెడితే.. తెలంగాణ కాంగ్రెస్ కరప్షన్ పాలనను ఒక సిలబస్ మోడల్‌గా పెట్టొచ్చు.బిల్లు రావాలి అంటే 30 శాతం ఇవ్వాలి. భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్, ఉత్తమ్, ఆర్ఆర్ ట్యాక్స్ తీసుకువచ్చారు.

# ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో క్యాట్ ఉత్తర్వులను డీవోపీటీ మళ్లీ హైకోర్టులో అప్పీలు చేసింది. ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని డీవోపీటీ వాదించింది. హరికిరణ్ రిజర్వ్ కేటగిరీ కాబట్టి ఆయనతో ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని వివరించింది. ఈ క్రమంలో క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# హైదరాబాద్ దేశ అర్థిక వ్యవస్థకు మూలస్తంభం

(మొదటి పేజీ తరువాయి)

ఐటీ హబ్‌గా, ఇన్నొవేషన్ కారిడార్‌గా, ఫార్మాసూటికల్ క్యాపిటల్‌గా, ఏరోస్పేస్ టెక్నాలజీ సెంటర్‌గా వర్ధిల్లుతోంది. ఈ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని మరింత పెంచేందుకు అందరమూ కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా వెలుగొందాలని తరచూ ప్రధాని మోదీ పిలుపునిస్తూ ఉంటారు. అయితే రాష్ట్రాల సహకారంతోనే ఈ కల సాకారమవుతుందని ఆయన అన్నారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా మొదలైంది. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అనేక విషయాలపై మాట్లాడారు. హైదరాబాద్ నగరం అంటేనే సాంకేతికతో సంప్రదాయం, శాస్త్ర పరిజ్ఞానంతో ఆధ్యాత్మికత, వారసత్వ సంపదతో సృజనాత్మకత కలగలిసి ఉంటాయని అన్నారు. తెలంగాణ ఏర్పడిన 2014లోనే మార్పు, పారదర్శకత నినాదంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరించింది. పేదరిక నిర్మూలన, డిజిటల్ సాధికారత, వడివడిగా మౌలికవసతుల కల్పన, రైతుల సంక్షేమం, స్టార్టప్స్ కు ప్రోత్సాహం ఇలా అన్ని రంగాల్లో ముమ్మందుకు సాగిపోతోందన్నారు. పరిశ్రమలను, స్టార్టప్స్ ను, టాలెంట్ ను, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో రాష్ట్రాలు పోటీ పడాలి. రాష్ట్రాల మధ్య సుహృద్భావ పోటీతోనే ప్రమాణాలు పెరగడంతో పాటు సంస్కరణలకు వీలు కలుగుతుందని.. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. 2014 నుంచి 25 వరకు 748.78 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు దశాబ్దంతో పోలిస్తే ఏకంగా 143 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి రహిత పాలన పెరిగింది. దీంతో పెట్టబడిదారుల్లో నమ్మకం పెరిగింది. భారత్‌ను పెట్టుబడులకు సురక్షితమైన దేశంగా అంతర్జాతీయ పెట్టుబడిదారులు భావిస్తున్నారు. 'ఆత్మ నిర్భర్ భారత్', 'మేకిన్ ఇండియా' ద్వారా భారత్ మొబైల్ ఫోన్ల తయారీ రంగంలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా అవతరిం చింది. 2014లో రెండు యూనిట్లు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య ఏకంగా 300 యూనిట్లకు పెరిగింది. రక్షణ రంగం ఎగుమతులు 2013-14లో రూ.686 కోట్లు ఉండగా, ఇప్పుడు 34 రెట్లు పెరిగి ఏకంగా రూ.23,622 కోట్లకు ఎగబాకాయి. ఆపరేషనల్ ఎయిర్ పోర్టులు 2014లో 74 ఉండగా, ఇప్పుడు అది రెట్టింపై 160కి పెరిగాయి.

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
డిసెంబర్ 09, 2025



# అంగరంగ వైభవంగా ముదిరాజుల వనభోజనాలు



**కొత్తగూడెం :** ముదిరాజుల వనభోజనాలు ఆదివారంనాడు పాల కేంద్రంలో గల కార్తీకవనములో కొత్తగూడెం నియోజకవర్గా నికి చెందిన ముదిరాజ్ కుటుంబ సభ్యులు అందరూ కలిసి ముదిరాజుల వనభోజనాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో పిల్లలు పెద్దలు ఎన్నో విధమైన ఆటలు, పాటలతో వచ్చిన ముదిరాజ్ బంధువులను ఎంటర్టైన్ చేస్తూ అలరించడం జరిగింది. ముదిరాజ్ బంధువులలో కొందరు వక్తలు ముదిరాజుల యొక్క చరిత్రను వివరించి












లో గెలిచిన వారికి ఒకటి రెండు మూడు ప్రాతిపదికన గిఫ్ట్ ఇవ్వడం జరిగింది. అలానే ఆటపాటలతో అలరించిన పిల్లలకు బహుమతులు బహూకరించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో నాయిని రాజేష్ , బండారి సాగర్, మామిడి సాంబశివరావు, బరిగల సంపత్, సోప్పరి క్రాంతి, నూనె లింగయ్య, కోళ్ల ఏలయ్య, శానబోయిన రాజు, గంట హనుమంత్, భవాని, పల్లె శంకర్రావు, పిల్లి దుర్గాప్రసాద్ , సోప్పరి రమేష్, ఉదయ్, కోళ్ల నాగవర్మ , పైడయ్య, బుర్ర సతీష్, సంతోష్, మల్లికార్జున్ , అంబటి సతీష్, ఇట్టబోయిన శివ, కోళ్ల హరీష్, మల్లం సతీష్, రాము, రామారావు , హేమంత్, అనిల్, రాజు , రాజేష్,























భావితరాలకు మన చరిత్ర ఏంటో తెలియజేయాలని కోరడం జరిగింది. ముదిరాజ్ వనభోజనాలు ఎంతో ఉత్సాహంగా ఆనందంగా అందరూ కలిసికట్టుగా జరుపుకొని విజయవంతం చేసుకున్నారని ముదిరాజ్ వనభోజనాల కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ముందు ముందు చాలా గొప్పగా చేసుకోవాలని ముదిరాజులందరూ సంఘటితమై ముదిరాజ్ బంధువులు అందరూ ఒకరినొకరు సహకరించుకుంటూ రాజకీయంగాను , ఆర్థికంగానూ , వ్యాపార పరంగాను అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గేమ్స్

వెంకటేశ్వర్లు, యాకయ్య, పిట్టల శ్రీను, సున్నం ప్రవీణ్ , కుమార్, నవీన్ , రవి తదితరులు పాల్గొనడం జరిగింది.





# మా బిడ్డను రక్షించండి

**- మాలి దేశంలో తీవ్రవాదులు కిడ్నాప్ చేశారు 15 రోజులైనా ఆచూకీ లేదు**
**- ఆ దేశ ప్రభుత్వంతో మాట్లాడి మా బిడ్డలను కిడ్నాపర్ల చెర నుండి విడిపించండి**
**- కేంద్ర మంత్రి బండి సంజయ్ కు ప్రవీణ్, రామచంద్ర కుటుంబ సభ్యుల మొర**
**- సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి విదేశాంగ శాఖతో మాట్లాడిన బండి సంజయ్**
**- కిడ్నాప్ అయిన వారిని రక్షించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడి**



చర్చ :- బ్యూరో కరీంనగర్
పొట్ట చేతపట్టుకుని బతుకు దెరువు కోసం మాలి దేశంలో పనిచేస్తున్న నల్లమాసు ప్రవీణ్ రెడి, కుమారాకుల రామచంద్రలను కిడ్నాపర్ల చెర నుండి విడిపించేలా చొరవ తీసుకోవాలని కోరుతూ బాధితుల కుటుంబ సభ్యులు ఈరోజు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారు. ప్రవీణ్ రెడ్డి తండ్రి జంగయ్యతోపాటు రామచంద్ర సహోద్యోగులు, స్నేహితులు పలువురు ఈరోజు కరీంనగర్ లో కేంద్ర మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా బండ సోమారం గ్రామానికి చెందిన ప్రవీణ్, ఏపీలోని కర్నూలు జిల్లాకు చెందిన రామచంద్ర మాలి దేశంలో రూబీ కంపెనీలో ఏడాది కాలంగా ఉద్యోగం చేస్తున్నారని వారిని గత నెల 23న మాలి దేశంలోని జె.ఎన్.ఐ.ఎం అనే తీవ్రవాద సంస్థ సభ్యులు కిడ్నాప్ చేశారని వాపోయారు. ఇప్పటి వరకు వారిద్దరి ఆచూకీ లేదని, పక్షం రోజులు దాటినా ఆ దేశ ప్రభుత్వం తమకు ఎలాంటి సమాచారం కూడా ఇవ్వడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. తామంతా కూలీ పని చేసుకుంటూ పొలం పనులకు వెళుతూ జీవనం సాగిస్తున్నామని, తమ బిడ్డలను కిడ్నాప్ ఎందుకు చేశారో కూడా తమకు తెలియడం లేదని పేర్కొన్నారు. మాలి దేశ ప్రభుత్వంతో మాట్లాడి వారిద్దరిని కిడ్నాపర్ల చెర నుండి రక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ భారత విదేశాంగ శాఖ మంత్రిత్వ కార్యాలయ అధికారులతో మాట్లాడారు. మాలి ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి కిడ్నాపర్ల చెర నుండి తెలంగాణ వాసులను రక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ బాధిత కుటుంబ సభ్యులు, స్నేహితులతో మాట్లాడుతూ... ప్రవీణ్, రామచంద్రలను కిడ్నాపర్ల చెర నుండి విడిపించేందుకు మాలి దేశంతో సంప్రదింపులు జరిపి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

**- కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ బలపరిచిన వార్డు సభ్యులు**



చర్చ, చుంచుపల్లి కొత్తగూడెం నియోజకవర్గం, స్థానిక ఎన్నికల నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఊపందుకున్నాయి. భద్రాద్రి జిల్లా చుంచుపల్లి మండలం రామాంజనేయకాలనీ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన వార్డు సభ్యులు పోకల శ్రీలత, దారావత్ మంజు, దారావత్ నాగ ప్రతాప్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి డీసీసీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, కాంగ్రెస్ నాయకులు జెవిఎస్ చౌదరి, ఆళ్ల మురళి, ఊకంటి గోపాల్ రావు, జేబి శౌరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, గౌస్ మొయినుద్దీన్, మరియు తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ ఎన్నికల్లో అభివృద్ధికే పట్టం గట్టాలి

**- నియోజవర్గ ప్రజలకు ఎమ్మెల్య డాక్టర్ కవ్వంపల్లి పిలుపు**

చర్చ :- కరీంనగర్
రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న సర్పంచులు, వార్డు సభ్యులను గెలిపించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఇల్లంతకుంట మండలంలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులు,వార్డు సభ్యులు సోమవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారికి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 8మంది సర్పంచులు ఏకగ్రీవం కావడం సంతోషకరమని, విజేతలతోపాటు ఏకగ్రీవ ఎన్నికకు సహరించిన వారిని, ప్రజలను అభినందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా జరుగుతున్న అభివృద్దే సర్పంచుల ఏకగ్రీవానికి కారణమని ఆయన పేర్కొన్నారు. ఏకగ్రీవ పంచాయతీల అభివృద్ధికి అదనపు నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ఈనెల 14న జరిగే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న వారిని గెలిపించాలని ఆయన కోరారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి అటకెక్కిందని, పదేళ్లలో బీఆర్ఎస్ పాలకులు చేయని అభివృద్ధిని రేవంత్ రెడ్డి సర్కార్ రెండేళ్లలోనే






చూసి చూపించిందన్నారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ పనితీరుతో మరోమారు స్పష్టమైందని ఆయన పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల్లా ముందుకు సాగుతున్నాయన్నారు. ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఏకగ్రీవ సర్పంచుల్లో కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి(ముస్కానీపేట),బొల్లం మంజుల-రమేశ్ (తిప్పాపూర్), బద్దం శేఖర్ రెడ్డి (గాలిపెల్లి), పండుగ అనిత-తిరుపతి (జంగంరెడ్డిపల్లి), జక్కుల మల్లవ్వ(కిష్టారావుపల్లి), జుట్టు శేఖర్ (పత్తికుంటపల్లి), పోతరాజు చంటి (కేశన్నపల్లి)తోపాటు పలువురు ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు గుడిసె అయిలయ్య యాదవ్, ఊట్కూరి వెంకట రమణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లందుల ప్రసాద్ తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి డిపో ఎస్సీ ఎస్టీ వెలోఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక.

చర్చ, సత్తుపల్లి:
సత్తుపల్లి డిపో ఎస్సీ ఎస్టీ వెలోఫేర్ నూతన కమిటీ ప్రెసిడెంట్ పి .రాఘవులు, సెక్రటరీగా కే సర్వేశ్వరరావు ఎన్నికయ్యారు. శుక్రవారం రాత్రి స్థానిక విశ్వశాంతి స్కూల్లో జిల్లా కమిటీ సెక్రటరీ ఎన్ నాగయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక జరిగినది. ప్రెసిడెంట్ పప్పుల రాఘవులు,సెక్రటరీ కల్లేపల్లి సర్వేశ్వరరావు,ట్రెజరర్ మంచినీళ్ల ముత్తయ్య,జాయింట్ సెక్రెటరీ వేల్పుల వెంకట రమణ, వైస్ ప్రెసిడెంట్ నార్లపాటి రాంబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మాలోతు వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి కిన్నెర ఆనందరావు.గౌరవ సలహాదారు జొన్నగడ్డ వెంకటయ్య,జిల్లా కమిటీ మెంబర్ జొన్నలగడ్డ. జగన్నాథం ఎన్నికైనారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్ష, కార్యదర్శిలు మాట్లాడుతూ డిపోలోని ఎస్సీ ఎస్టీ కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తామని అన్నారు. కార్మికులకు అందుబాటులో ఉంటూ డిపో సమస్యలపై ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు. రావు, కోట నల్లయ్య, సత్తుపల్లి డిపో నుండి పి. ఇజ్రాయిల్, బాలరావు, అనిల్ బాబు,సత్తిబాబు, వి వి రమణ,రాంబాబు, వి కుమార్, రత్నాకర్, హుస్సేన్,ముత్తయ్య,రత్నరాజు, టి వెంకటకృష? , సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ పార్టీ డిజిటల్ బుక్కు ఆవిష్కరణ

**- కార్యకర్తలపై దాడులను ప్రతిఘటించడానికి ఐ వి ఆర్ ఎస్ కోడ్ కు 040ొ4171718 నెంబర్కు ఫిర్యాదు చేయవచ్చు**

చర్చ : ప్రతినిధి కుక్కునూరు
వైయస్సార్సీపీ కేంద్ర కార్యాలయం యందు పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు అదేశాల మేరకు డిజిటల్ బుక్ ఆవిష్కరించిన కుక్కునూరు మండల కన్వీనర్ తాంత్ర రాజేష్ కాగా మండల నాయకులూ.ఈ సందర్భంగా కన్వీనర్ తాంత్ర రాజేష్ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు గౌరవ మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అన్యాయానికి గురైన కార్యకర్తలకు అండగా నిలిచేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రూపొందించిన"డిజిటల్ బుక్"ను అవిష్కరించము అని అన్నారు.అన్యాయానికి గురైన ప్రతి వైయస్సార్సీపీ నాయకులకు, కార్యకర్తకు అండగా నిలిచేందుకు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ ను రూపొందించరని, ఈ డిజిటల్ బుక్ రెండు విధాలుగా పనిచేస్తుందని, ఒకటి డిజిటల్ బుక్ పోర్టల్ %ఎఅస్త్రఖుశ్రీ-ఎశీశీఎ.షవఎంతీఎజూ.ఎశీఎ% లో ఫోటోలు, ఆధారాలు కూడా అప్లోడ్ చేయవచ్చని, రెండవదిగా ఐ.వి.ఆర్.ఎస్ నెంబర్ 040-49171718 ద్వారా కూడా కార్యకర్తలు ఫిర్యాదు చేయవచ్చని కాగా అన్యాయానికి గురైన కుక్కునూరు మండల నాయకులూ కార్యకర్తలు డిజిటల్ బుక్ ను వినియోగించుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ కుక్కునూరు మండల చరిత్రలో కుక్కునూరు మండలంలో మునిపెన్నడు దాడులు జరిగిన సందరాలేు లేవు దాడులకు పాల్పడే సాంకృతిని తీసుకురాలేదని ఈ మధ్యనే ఇటీవల కాలంలో దాడులకు పాల్పడే సంప్రదాయం చూస్తున్నాం అని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదు అని గుర్తు చేసారు.శుభకార్యాలకు సౌండ్ పర్మిషన్ తీసుకోవాలని కొత్త తరహా సర తు లుకు కూటమి ప్రభుత్వం తీసుకొస్తున్నారు అని ఇది ఈడ్డూరంగా ఉందని అన్నారు.2019 నుండి 24 మధ్యలో ఎన్ని ప్రైవేట్ కార్యక్రమాలు చేసిన మీరు ఏనాడు కూడా పర్మిషన్ తీసుకొని డిజెలు పెట్టలేదని, అయినప్పటికీ మేము ఏరోజు మిమ్మల్ని ఆపేప్ర యత్నం కూడా చేయలేదని, అది మా విజ్ఞత తప్ప చేతగానితనం కాదు అని హెచ్చరించారు మీ కూటమి పార్టీ జనాల్లో అభివృద్ధి చెందాలి అంటే అభివృద్ధి చెయ్యండి ప్రజలకు మంచి చేస్తే ప్రజల మిమ్మల్ని నచ్చుతారు అంతే తప్ప వైఎస్ఆర్సిపి పార్టీ వాళ్ళని అణిచివేద్దాం అని ప్రయత్నం చేస్తే అది మీ అవివేకమే అవుతుందని అన్నారు, ప్రజలను భయపెడుదాం, బెదిరిద్దాం, దొంగ కేసులు పెడదాం అనే ప్రయత్నం చేస్తే ప్రజలు అన్ని గమనిస్తున్నారని, మిమ్మల్ని వ్యతిరేకించి గ్రామాల్లోకి కూడా రానివ్వకుండా చేస్తారు అని హెచ్చరించారు..బి కుక్కునూరు మండలంలో అంబేత్కర్ రాసిన రాజ్యాంగం నడవటం లేదు అని రెడ్ బుక్ రాజ్యాంగ నడుస్తుందని అన్నారు, అంబేద్కర్ రాజ్యాంగం జగన్ మోహన్ రెడ్డిగారు నడిపించారని, కులం, మతం ప్రాంతం, పార్టీలు చూడకుండా అందరిని సమానంగా చూసారని అన్నారు..కుకునూరు మండలంలో ఉన్న కూటమి నేతలకు, అదేవిధంగా ఈ ప్రభుత్వంలో పనిచేస్తున్న అధికా రులకు కూడా ఒక్కటే చెప్తున్నాను అని, మీరు అన్యాయంగా వైఎస్ఆర్సిపి కార్యకర్తలని గాని నాయకులు గాని ఇబ్బంది పెడదాం అనుకుంటే మీరు మర్చిపోయిన మా జగన్ మోహన్ రెడ్డి గారు రూపొందించిన డిజిటల్ బుక్ మాత్రం మర్చిపోదని, 2029 తర్వాత మీరు ఎక్కడున్నా సరే మిమ్మల్ని గుర్తు చేసేది డిజిటల్ బుక్ మాత్రమే అని ఇది మాత్రం పక్కగా గుర్తు పెట్టుకోవాలని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో మండల నాయకులూ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..




# అక్రమ నగదు,మద్యం రవాణాను సమర్ధవంతంగా అరికట్టాలి

**- భద్రాచలం చెక్పోస్టు ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**
**- పోలింగ్ పూర్తయ్యే వరకు చెక్పోస్టుల వద్ద పనిచేసే అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**





చర్చ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం భద్రాచలం బ్రిడ్జి పాయింట్ నందు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేసిన %ూూ% (స్టాటిక్ సర్వేలెయన్స్ టీం) చెక్పోస్టును తనిఖీ చేశారు.చెక్పోస్టు నందు అధికారులు,సిబ్బంది నిర్వహిస్తున్న వాహన తనిఖీలను పరిశీలించారు.ఈ సందర్భంగా చెక్పోస్టు వద్ద పనిచేసే అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు.ప్రతీ వాహనాన్ని క్షుణ?ంగా తనిఖీ చేసి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా జరిగే నగదు,మద్యం వంటి అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా అధికారులు భాద్యతగా వ్యవహారించాలని అన్నారు.జిల్లా ప్రజలందరూ తమ ఓటు హక్కును నిరభయంగా వినియోగించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లను పూర్తిచేసినట్లు ఈ సందర్భంగా ఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సై సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ అమృత్ స్కీంతో శ్రీ రామ కాలనీవాసులఐదేళ్ల మంచినీటి సమస్యకు పరిష్కారం

**- కేంద్ర మంత్రి బండి సంజయ్ , మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపిన కాలనీ ప్రజలు,బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్.....**

చర్చ :-కరీంనగర్
కరీంనగర్ పట్టణం 39వ డివిజన్ పోచమ్మవాడ లోని శ్రీరామ కాలనీ ప్రజల మంచినీటి కష్టాలకు విముక్తి లభించింది. దాదాపు 5సంవత్సరాల నుండి మంచినీటి సౌకర్యం లేకుండా కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.. ఇటీవల కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులను కలిసి మంచినీటి సమస్యను పరిష్కరించాలని కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర మంత్రి బండి సంజయ్ మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి అమృత్ స్కీం కింద శ్రీరామ కాలనీ ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. కేంద్ర మంత్రి ఆదేశాలతో కదిలిన మున్సిపల్ అధికారులు అమృత్ స్కీం కింద మంచినీటి పైప్ లైన్ వేసి మంచినీరు సౌకర్యాన్ని కల్పించారు. ఈ మేరకు బిజెపి కాంటెస్ట్ కార్పొరేటర్ మాసం గణేష్, స్థానిక కాలనీ ప్రజలతో కలిసి సోమవారం రోజున కేంద్ర మంత్రి వర్యులు మనోహర్ లాల్ కట్టర్ , బండి సంజయ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి , నల్ల కనెక్షన్ ను ప్రారంభించారు . ఏళ్ల తరబడి గా కాలనీ ప్రజలు ఎదురుచూసిన మంచినీటి సమస్య పరిష్కారం కోసం కృషిచేసిన కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కి , మున్సిపల్ కమిషనర్ , అధికారులకు బిజెపి కాంటెస్ట్ కార్పోరేటర్ మాసం గణేష్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



# గుండెపోటుతో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ దుర్మరణం



చర్చ:- కరీంనగర్ కరీంనగర్: కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నఎర్రోజు దేవేందర్ (53) గుండెపోటు కారణంగా ఈరోజు (సోమవారంనాడు) మృతి చెందారు. హెడ్ కానిస్టేబుల్ దేవేందర్ ఈరోజు ఉదయం కరీంనగర్‌లోని గాంధీ చౌరస్తాలో మధ్యాహ్నం 12 గంటల వరకు ట్రాఫిక్ డ్యూటీలో పాల్గొన్నారు. డ్యూటీ ముగించుకుని ఇంటికి చేరుకున్న వెంటనే ఆయన ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. 1992లో ఏఆర్ కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో చేరిన దేవేందర్, ఆ తర్వాత సివిల్ పోలీసు కానిస్టేబుల్‌గా కన్వర్షన్ పొంది, ప్రస్తుతం హెడ్ కానిస్టేబుల్‌గా తన సేవలు అందిస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఘటనపై కరీంనగర్ పోలీస్ కమీషనర్ శ్రీ గౌస్ ఆలం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ మృతి పట్ల ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. విషయం తెలిసిన వెంటనే ట్రాఫిక్ ఏసీపీ, సీఐలు, ఎస్ఐలు తదితర పోలీసు ఉన్నతాధికారులు ఆసుపత్రికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

## పంచాయతీ ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





చర్చ భద్రాద్రి కొత్తగూడెం

పంచాయతీ ఎన్నికల సంపూర్ణ ప్రక్రియను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన చండ్రుగొండ మండలంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్.ఓలు, ఏఆర్ఓలతో సమావేశమై ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశను నియమ నిబంధనలకు అనుగుణంగా అమలు చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు నిర్వహిస్తున్న రికార్డులను విపులంగా పరిశీలించిన ఆయన, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది నుండి పోస్టల్ బ్యాలెట్ జారీ చేసే సమయంలో ఫారం--%17, డ్యూటీ ఆర్డర్ కాపీని తప్పనిసరిగా పరిశీలించాలని, పోస్టల్ బ్యాలెట్ వెనుక రిటర్నింగ్ అధికారి సంతకం స్పష్టంగా ఉండాలని, అదే లేకపోతే ఆ ఓటు చెల్లదని స్పష్టం చేశారు. అదేవిధంగా బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాలలో ఏర్పాటు చేయాల్సిన వసతులు, పోలింగ్ సిబ్బందికి అందించాల్సిన భోజన ఏర్పాట్లు, రూట్‌వారీగా మెటీరియల్ పంపిణీ, రవాణా ప్రణాళికలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల పోలింగ్ పూర్తయిన తర్వాత ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచి ఎంపిక, తిరిగి బ్యాలెట్ బాక్సులను రిసెప్షన్ సెంటర్‌కు పంపిణీ చేసే దశల్లో అత్యంత జాగ్రత్తలు, భద్రతా చర్యలు పాటించాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిడ్డను చంపిన పాపం ఎవరిది



చర్చ:- హుస్నాబాద్: ఒక అమాయకున్ని బలి తీసుకున్నారు విశ్వకర్మ ముద్దుబిడ్డ సాయి ఈశ్వరా చారి 42 రిజర్వేషన్లు అమలు జరగడం లేదని మనస్తాపం చెంది పెట్రోల్ పోసుకొని ఆత్మ హత్య చేసుకోవడం బాధాకరం. ఈరోజు ఆ కుటుంబాన్ని నీ ఎవరు ఆదుకోవాలి, అసలు అతను ఎవరి ఆలోచనలతో ఇంత అగత్యానికి పాలుపడ్డాడు. ఎందరో ఉద్యమకారులు ఉన్నారు. ఎవరికి గాని ఆలోచన వీరికే ఎందుకు వచ్చింది.? వారిని ప్రోత్సహించింది ఎవరూ అనే కోణంలో ఆలోచనలకు తావిస్తోంది. మొత్తానికి ఒక పేద వాన్ని బలి తీసుకున్నారు ఈ సంఘాలన్ని అతని ప్రాణాన్ని తెగలుగుతారా ? మరెందుకు ప్రభుత్వంపై బురద చల్లడమా నా, లేక వారి మరణంతో లబ్ధి పొందుదామనా ఒకమనిషిని చంపి హక్కులు పొందుతామనుకోవడం పాపవికం తప్పా మరొకటి కాదుపైన కేంద్ర ప్రభుత్వం, కింద రాష్ట్ర ప్రభుత్వం రెండు ప్రభుత్వాల నిజమైన వైఖరి. ఏంటో తెలుసుకొని నిస్వార్ధ పోరాటం చెయ్యాలి గాని వలస వాద ఉద్యమాలు చేయడం మద్య తరగతి ప్రజలను పిచ్చివాళ్లను చేయ్యడమే అవుతుంది. హక్కుల కోసం యువత ఆవేశంలో పడి ప్రాణాలు తీసుకోవద్దు అని వారు హితవు పలికారు.

# పోలవరం జిల్లాలో పోలవరం షెడ్యూల్ మండలాలు మరియు నాన్ షెడ్యూల్లోనీ ఆదివాసి గ్రామాలు పోలవరం జిల్లాలో చేర్చాలి.

**- సీపీఎం ఆధ్వర్యంలో మాధవరం సచివాలయం ముందు ధర్నా**

**- సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు**





చర్చ ప్రతినిధి కుక్కునూరు డిసెంబర్ 8 : పోలవరం జిల్లాలో పోలవరం షెడ్యూల్ మండలాలు మరియు నాన్ షెడ్యూల్లోనీ ఆదివాసి గ్రామాలు పోలవరం జిల్లాలో చేర్చాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు మండలంలోని మాధవరం సచివాలయం కార్యాలయం వద్ద సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సచివాలయం సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేంద్రరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎన్నికలకు ముందు గిరిజన ప్రాంతాలు, ముంపు మండలాలను కలుపుతూ పోలవరం జిల్లా ఏర్పాటు చేస్తాను అని ప్రకటన చేసి ఇప్పుడు పోలవరం జిల్లాను ఏర్పాటు చేస్తూ అందులో పోలవరంలోని షెడ్యూల్ మండలాలు మరియు నాన్ షెడ్యూల్లోనీ ఆదివాసి గ్రామాలు చేర్చకపోవడం వలన ఈ నియోజకవర్గం ప్రజలు అభివృద్ధి జరగదని. పాలనా సౌలభ్యం, ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని చింతూరు, రంపచోడవరం, పోలవరం రెవెన్యూ డివిజన్లను కలిపి ప్రత్యేక గిరిజన జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మూడు డివిజన్లు ఆదివాసీ మెజారిటీ ప్రాంతమే కాదు పోలవరం ముంపు ప్రాంతం కూడా. దీర్ఘకాలం కొనసాగే ప్రత్యేక సమస్యలున్నాయి. చింతూరు, రంపచోడవరం ఈ రెండు రెవెన్యూ డివిజన్లతోపాటు, పోలవరంలోని షెడ్యూల్ మండలాలు మరియు నాన్ షెడ్యూల్లోనీ ఆదివాసి గ్రామాలు కూడా కలిపి ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలన్నది ప్రజలు కోరిక అని ప్రజా భిప్రాయానికి గౌరవం ఇస్తూ మూడు డివిజన్లను కలిపి జిల్లా ఏర్పాటు చేయాలని లేదంటే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం మండల కార్య దర్శి యర్రం సాయికిరణ్, సీపీఎం మండల కమిటీ సభ్యులు మేడిపల్లి బాబు, నాగరాజు, బాలరాజు, నాగేంద్ర, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ విజయ నర్సింగ్ హోమ్‌లో శిశువు మృతి ఆసుపత్రి నిర్లక్ష్యంపై తీవ్ర ఆరోపణలు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:చర్చ పాల్వంచ





పాల్వంచ లోని విజయ నర్సింగ్ హోమ్‌లో శిశువు మృతి చెందిన ఘటన పై భాదితులు స్థానిక ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు ఈ ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. నవంబర్ 26న జరిగిన ఈ ఘటనపై బాధిత కుటుంబం ఆసుపత్రి వైద్యులు మరియు సిబ్బంది నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ఆరోపిస్తూ న్యాయం కోరుతోంది. బాధితురాలు గిరిజన మహిళ కావడంతో ఈ ఘటన స్థానికంగా మరింత చర్చనీయాంశమైంది. విచారణ అధికారిని చూసి వైద్యురాలి వెళ్లిపోవడం అనుమానాస్పదంమీడియా కథనాల నేపథ్యంలో పాల్వంచ డిప్యూటీ డీఎం %ఒ% ఎచ్.ఓ డా. జయలక్ష్మి ఆసుపత్రికి విచారణకు వెళ్లగా, ఆమెను చూసిన వెంటనే ప్రధాన వైద్యురాలు ఆసుపత్రి ప్రాంగణాన్ని విడిచిపెట్టడం సందేహాలకు తావిచ్చింది. అదే సమయంలో, ముఖ్యమైన పేషెంట్ కేస్‌షీట్ ఆసుపత్రిలో లభించకపోవడం విచారణను మరింత సంక్లిష్టం చేసింది. అధికారులు కోరిన రికార్డులు, వివరాలను కూడా యాజమాన్యం అందించకపోవడం, సిబ్బంది తటపటాయించి చినట్టు వ్యవహరించడం విచారణకు ఆటంకం కలిగించింది. బాధితురాలిపై ఒత్తిడి సీక్రెట్ వీడియోతో తప్పును కప్పిపుచ్చే ప్రయత్నమా?బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం, ఆసుపత్రి సిబ్బంది ఒక లాయర్ తరఫాలో బాధితురాలికి, "జరిగిపోయింది జరిగిపోయింది%%% బిడ్డ తిరిగిరాదు%%% మీ వాళ్లు అనవసరంగా గొడవ చేస్తున్నారు" అని కౌన్సెలింగ్ చేసినట్లు ఆరోపించారు. ఈ సంభాషణను రహస్యంగా వీడియో రికార్డ్ చేసి, దానిని "మా తప్పు లేదు" అని చూపించుకోవడానికి ఆసుపత్రి ఉపయోగిస్తున్నట్లు కుటుంబం ఆరోపిస్తోంది. రికార్డుల్లో తారుమార్పు, వైద్య విధానాల్లో తీవ్రమైన లోపాలువిచారణలో వెలుగులోకి వస్తున్న ప్రధాన అంశాలు: ఆపరేషన్‌కు ముందు అవసరమైన పాతోగ్రామ్ వంటి కీలక పరీక్షలు చేయకపోవడం. ఘటన సమయంలో డ్యూటీ డాక్టర్లు అందుబాటులో లేకపోవడం. ఆసుపత్రి రికార్డుల్లో మార్పులు జరిగినట్లు అనుమానాలు. విచారణ అధికారి అడిగిన ప్రశ్నలకు సిబ్బంది స్పష్టమైన సమాధానాలు ఇవ్వకపోవడంతో పరిస్థితులన్నీ కలిపి చూస్తే, ఆసుపత్రి నిర్లక్ష్యం, రికార్డు లోపాలు, అలాగే తప్పిదాలను కప్పిపుచ్చే ప్రయత్నాలు ఉన్నాయన్న అనుమానాలు బలపడుతున్నాయి. అధికారుల పూర్తి నివేదిక కోసం ప్రజల ఎదురు చూపు, విచారణ అనంతరం "పూర్తి వివరాలు తర్వాత వెల్లడిస్తాం" అని తెలిపిన అధికారులు, ఇప్పటి వరకు సంఘటనపై తుది నివేదిక విడుదల చేయకపోవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో ఆసుపత్రి డాక్టర్ భర్త ప్రెస్ మీట్ పెట్టడం ఘటనపై గందరగోళాన్ని మరింత పెంచింది. బాధిత కుటుంబం, స్థానిక నేతలు, గిరిజన సంఘాలు ఆసుపత్రి పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ను కోరుతున్నారు.

# తిమ్మాపూర్ మండలంలో ఎమ్మెల్యే విస్తృత ప్రచారం









చర్చ:- కరీంనగర్

తిమ్మాపూర్ మండలంలోని తిమ్మాపూర్, రామకృష్ణ? కాలనీ, ఇందిరానగర్, కొత్తపల్లి, జూగుండ్ల తదితర గ్రామాల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నదన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే గత బీఆర్ఎస్ పాలకులు చేయలేని పని చేసి చూపించగలిగిందన్నారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అధికార పక్షానికి చెందిన వారిని సర్పంచులుగా గెలిపించుకుంటే గ్రామాలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. ప్రతిపక్షాలు చేసే తప్పుడు ప్రచారాలకు మోసపోకుండా అధికార పార్టీకి చెందిన వారినే సర్పంచులుగా, వార్డు సభ్యులుగా ఎన్నుకోవాలని ఆయన కోరారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో తిమ్మాపూర్ సర్పంచ్ అభ్యర్థి గంకిడి లక్ష్మారెడ్డి, రామకృష్ణ? కాలనీ అభ్యర్థి దావు సుజాత - సంపత్ రెడ్డి, ఇందిరానగర్ సర్పంచ్ అభ్యర్థి సుంకె నరేందర్, కొత్తపల్లి సర్పంచ్ అభ్యర్థి గోదరి లక్ష్మీ %--% రాజమల్లు, నేదునూరు అభ్యర్థి రెడ్డిగాని విజయ రాణి %--% రాజు, లక్ష్మీదేవిపల్లి అభ్యర్థి నీలం చంద్రారెడ్డి, రామా హనుమాన్ నగర్ అభ్యర్థి వడ్లకొండ లత తిరుపతి, జూగుండ్ల అభ్యర్థి పురం నర్సమ్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేష్, పార్టీ నాయకులు శ్రీగిరి రంగారావు, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, మాచర్ల అంజయ్య, పోలు రాము, రమేష్, అనిల్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వ్యయాల పర్యవేక్షణలో భాగంగా పెంట్లం, చంద్రుగొండ మండలాల్లో పర్యటించిన ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ లావణ్య.





చర్చ, భద్రాద్రి కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రాంపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల వ్యయాల పర్యవేక్షణను మరింత బలోపేతం చేయడానికి నియమితులైన ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ లావణ్య సోమవారం పెంట్లం ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఎస్.ఎస్.టీ., ఎఫ్.ఎస్.టీ. బృందాలు చురుకుగా పనిచేయాలని, అక్రమ రవాణా, నగదు పంపిణీ, విలువైన వస్తువుల తరలింపులను కట్టడి చేసి, ప్రతి తనిఖీని తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే ఏ చర్యలైనా తక్షణమే నివేదించాలని ఆమె స్పష్టం చేశారు. అనంతరం చంద్రుగొండ మండల కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొని, పోటీ అభ్యర్థులు మరియు ఎన్నికల సంబంధిత బృందాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అబ్జర్వర్ మాట్లాడుతూ, ఎన్నికల వ్యయాల పట్ల పూర్తి పారదర్శకత పాటించాలని, ఖర్చుల నిర్వహణలో ఎటువంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఎన్నికల వ్యయాల పత్రాలను విధి విధానాలకు అనుగుణంగా నిర్వహించి, నిర్దిష్ట సమయానికి సమర్పించాలని సూచించారు. సమీక్షా సమావేశంలో జిల్లా వ్యయ నోడల్ అధికారి, మండల ప్రత్యేక బృందాలు, పరిశీలన అధికారులు, పోటీ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి పదకొండు లక్షల విలువ గల 222.966 కి గ్రా ల గంజాయి పట్టివేత

- ఇప్పటివరకు సంవత్సరంలో 30 కోట్ల విలువ గల 6,000 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్న జిల్లా పోలీసులు

**చర్ల, భద్రాద్రి కొత్తగూడెం**

ఆదివారం తేది 07.12.2025 న సాయంత్రం 7 గంటల సమయంలో భద్రాచలం ఎస్సై సతీష్ మరియు తన సిబ్బందితో కూనవరం రోడ్ లోని వీరభద్ర ఫంక్షన్ హాల్ దగ్గర్లో వాహన తనిఖీలు నిర్వహించుచుండగా సుమారు 7 గంటల 20 నిమిషాల సమయంలో కూనవరం వైపు నుండి భద్రాచలం కు నలుగురు మగ వ్యక్తులు ఒక అశోక్ లేలాండ్ వాహనాన్ని వేసుకొని కూనవరం వైపు నుండి భద్రాచలం వైపుగా వేగంగా వస్తూ కొంత దూరంలో పోలీస్ వారిని చూసి అట్టి అశోక్ లేలాండ్ వాహనాన్ని వెనుకకు మళ్ళించి తప్పించుకొని పారిపోయే ప్రయత్నం చేయగా అట్టి అశోక్ లేలాండ్ వాహనాన్ని కొంత దూరం వెంబడించి పట్టుకొని ఆర్ టీ ఓ ఆఫీసు వద్దకు తీసుకొని వచ్చి వెలుతురులో అట్టి వాహనాన్ని తనిఖీ చేయగా, అందులో 110 ప్రభుత్వ నిషేదిత గంజాయి పాకెట్లను పట్టుకోవడమైనది. అట్టి 110 పాకెట్లలో సుమారుగా రూ: 1,11,48,300/-ల విలువ గల 222.966 కేజీల ప్రభుత్వ నిషేదిత గంజాయిని పంచనామా యుక్తంగా పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి పట్టుబడిన నలుగురు వ్యక్తులతో పాటు ఇట్టి గంజాయిని విక్రయించిన మరియు కొనుగోలు చేస్తున్న వ్యక్తులపై కూడా కేసు నమోదు చేయడం జరిగింది. అరెస్టు చేయబడిన ముద్దాయిల వివరములు 1) కూరపాటి బుచ్చయ్య ఏ మణి, తండ్రి పేరు: (లేట్) విటల్, వయస్సు: 39 సం:రాలు, వృత్తి: హోటల్ వ్యాపారం, ప్రస్తుత నివాసం: మోతుగూడెం, చింతూరు మండలం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 2) కలుముల రమేష్, తండ్రి పేరు: గంగయ్య, వయస్సు: 26 సం:లు, వృత్తి: కూలీ %డ% వ్యాపారం, నివాసం: చొప్పుమామిడి ఏ సుకుమామిడి, మోతుగూడెం, చింతూరు మండలం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 3) షేక్ షఫీవుద్దిన్ ఏ అబ్దుల్ జాఫర్, తండ్రి పేరు: (లేట్) అబ్దుల్ జావిద్, వయస్సు: 55 సం:






రాలు, వృత్తి: డ్రైవర్, నివాసం: బృందావన్ కాలని, టోలి చౌక్, హైదరాబాద్. 4) మహమ్మద్ మోసిన్, తండ్రి పేరు: మున్నిర్, వయస్సు: 30 సం: రాలు, వృత్తి: కూలీ మరియు డ్రైవర్, నివాసం: సాలార్జంగ్ కాలని, హైదరాబాద్. విచారణలో తెలిసిన విషయాలు-1 కూరపాటి బుచ్చయ్య ఏ మణి, %ూ%-2) కలుముల రమేష్, 3) షేక్ షఫీవుద్దిన్ ఏ అబ్దుల్ జాఫర్, %ూ%-4) మహమ్మద్ మోసిన్%ూ%-5) ప్రీతం పాత్రో ఏ మున్నా ఏ హరి %17 లు మోతుగూడెం ప్రాంతంలోని సుకుమామిడి గ్రామం దగ్గరలో గంజాయి 110 ప్యాకెట్లను కొబ్బరి పీచు కట్టల (బేళ్ళు) మధ్యలో బొలెరో వాహనంలో వేసుకొని మహారాష్ట్రలోని సోలాపూర్ ప్రాంతానికి వెళ్ళి ప్రీతం పాత్రో చెప్పే వాళ్ళకు ఇట్టి గంజాయిని అప్పగించడానికి భద్రాచలం మీదుగా అశోక్ లేల్యాండ్ వాహనం %ూ-07-ఖజ%-6969 లో వెళ్ళుచుండగా, భద్రాచలం పోలీస్ వారు 110 పాకెట్లలోని 222.966 %ఖస్త్రం% కలిగి రూ: 1,11,48,300/-ల విలువ గల గంజాయి, అశోక్ లేయలాండ్ బేరింగ్ %చీశీ: ూ-07-ఖజ%-6969 (04) స్వాధీనపరచుకోవడం జరిగింది. ఈ సంవత్సరం ఇప్పటివరకు సుమారుగా 30 కోట్ల రూపాయల విలువ గల 6000 కిలోల గంజాయిని జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి గంజాయి కేసులతో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులపై పీడి యాక్టులను నమోదు చేసి జైలుకు తరలించడం జరిగింది. మరో ముగ్గురికి సంబంధించిన ఆస్తులను కూడా జప్తు చేయడం జరిగింది. మరికొంతమందిపై పీడియాక్టు నమోదు చేసేందుకు పోలీసులు జాబితాను సిద్ధం చేస్తున్నారు. ఇట్టి గంజాయిని మరియు నేరస్తులను పట్టుకోవడంలో దాకచక్యంగా వ్యవహరించిన భద్రాచలం ఎస్ ఐ సతీష్ ను వారి సిబ్బందిని, సీసీఎస్ టీం ను మరియు ఈ కేసు విచారణాధికారి సిఐ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. నాగరాజు వారి సిబ్బందిని %డ% కేసు పర్యవేక్షణ అధికారి ఏఎస్పీ, భద్రాచలం ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# సీనియర్ జర్నలిస్ట్ రంగు వెంకటేష్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా

- మొక్కను నాటిన ప్రకృతి ప్రేమికులు



**చర్ల, భద్రాద్రి కొత్తగూడెం:** కుత్బుల్లాపూర్ సీనియర్ జర్నలిస్ట్ రంగు వెంకటేష్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ప్రకృతి ప్రేమికులు, మన్ కీ బాత్‌లో దేశ ప్రధాని మోదీచే ప్రశంసలందుకున్న సింగరేణియన్ కె.ఎన్.రాజ శేఖర్, ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజావాతో కలిసి రామవరం హైస్కూల్లో పనస మొక్కను నాటి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు వారి వారి పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి ప్రత్యేక తేదీల్లో మొక్కలు నాటడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవచ్చునని పిలుపునిచ్చారు.

# ఎలివేటెడ్ షెడ్ల వల్ల జీవాల్లో అంటురోగాలు నివారించవచ్చు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**చర్ల, భద్రాద్రి కొత్తగూడెం :** ఎలివేటెడ్ షెడ్ల వల్ల జీవాల్లో అంటురోగాలు నివారించవచ్చు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.ముద్దుకూరు గ్రామం లో రైతు తలారి రవి ఏర్పాటు చేసిన ఎలివేటెడ్ మేకలు/గొర్రెల పెంపక షెడ్‌ను పరిశీలించారు సోమవారం కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎలివేటెడ్ షెడ్ విధానం పశు సంవర్ధక రంగంలో ఆధునిక, శాస్త్రీయ పద్ధతి అని, ఈ విధానం ద్వారా జీవుల్లో అంటు వ్యాధులు గణనీయంగా తగ్గుతాయని అన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లల మరణాల శాతం ఈ విధానంతో స్పష్టంగా తగ్గడం శుభపరిణామమని అన్నారు. ఎలివేటెడ్ ఫ్లోరింగ్ కారణంగా పేడ, మూత్రం నేలపై నేరుగా పడిపోవడం వల్ల ఫ్లోర్ ఎప్పటికప్పుడు పొడి, పరిశుభ్రంగా ఉంటుంది. దీని వలన తడి లేకుండా శుభ్రమైన వాతావరణం ఏర్పడి, జీవుల్లో అంటు వ్యాధులు ప్రబలే అవకాశాలు తగ్గుతాయి అని తెలిపారు. పరిశుభ్రత పెరగడం వల్ల జీవాలు ఆరోగ్యంగా పెరిగి, పెరుగుదల శాతం కూడా గణనీయంగా మెరుగుపడుతుందని చెప్పారు. అలాగే రైతు తలారి రవి స్వయంగా రూపొందించిన గడ్డి కోసే యంత్రం, ఫర్నిచర్ యూనిట్, ఫీడ్ మిక్సర్ వంటి వినూత్న ఆవిష్కరణలను కలెక్టర్ పరిశీలించి అభినందించారు. గ్రామీణ స్థాయిలో రైతులు ఇలాంటి సృజనాత్మకతను ప్రదర్శించడం పశుసంవర్ధక రంగ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఎలివేటెడ్ షెడ్ నిర్మాణ వివరాలను కూడా కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. భూమికి 4%--%6 అడుగుల ఎత్తులో ఫ్లోరింగ్ ఎత్తుగా ఏర్పాటు చేసి, సుమారు 20%--%25 మేకలు/గొర్రెల కోసం 21 అడుగుల పొడవు, 14 అడుగుల వెడల్పు, 12 అడుగుల ఎత్తుతో షెడ్‌ను నిర్మించవచ్చని సూచించారు. సరైన గాలి ప్రసరణ, వెలుతురు మరియు పొడి వాతావరణం ఉండేలా ఈ షెడ్‌ను డిజైన్ చేయడం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య %డ% పశుసంవర్ధక శాఖ అధికారి డా వెంకటేశ్వర్లు, మండల పశుసంవర్ధక అధికారి డాక్టర్ ఎం వి సంతోష్, రెవెన్యూ అధికారి సంధ్యారాణి, రైతు తలారి రవి మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# చిట్టి రామవరంలో విజయవంతమైన క్షయ ఎక్సరే ప్రోగ్రాం

- క్షయ రైత సమాజాన్ని ఏర్పరచడమే మన లక్ష్యం
- మాజీ కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్





**చర్ల కొత్తగూడెం (అర్బన్)**క్షయ రైత సమాజాన్ని నెలకొల్పడమే ఏకైక లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ మరియు డిఎం అండ్ హెచ్ ఓ ఆదేశాల మేరకు రామవరం పిహెచ్సి ఆధ్వర్యంలో చిట్టి రామవరం లో క్షయ వ్యాధిగ్రస్తుల ఎక్రే కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా చిట్టి రామవరం బస్తీ దావకానలో ఏర్పాటు చేసిన ఎక్సరే కార్యక్రమంలో డాక్టర్ %జు% రాము ,మాజీ 11వ వార్డ్ కౌన్సిలర్ భూక్య శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ క్షయ రైత సమాజాన్ని నెలకొల్పాలనే ఏకై లక్ష్యం తో కలెక్టర్ తీసుకున్న ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలందరూ పూలుకోవాలని వారి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సుమారు 150 మందికి ఎక్రేలు తీసి అలాగే తెమడ పరీక్షల కోసం వారి శాంపిల్స్ తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు. రోగ నిర్ధారణ అనంతరం వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. అలాగే జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో, మారుమూల పల్లెల్లో కూడా క్షయ ఎక్సరే, తెమడ పరీక్షలు నిర్వహించి క్షయ నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అజయ్, పబ్లిక్ హెల్త్ మేనేజర్ వి శ్రీనివాసరావు, కృష?వేణి, రఫెల్, ఎక్రే టెక్నీషియన్ సాయికుమార్, ఏఎన్ఎంలు కే.కవిత, బి.తార, పి. శ్రీలక్ష్మి, వరకుమారి అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి, తులసి,రమాదేవి, సరోజిని, భవాని (ఆశ), టీ.రాజమణి పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకం : జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్.





**చర్ల, భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల సూక్ష్మ పరిశీలకుల (మైక్రో అబ్జర్వర్ల) శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించడంలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. మూడువిడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. పోలింగ్‌కు ఒక రోజు ముందుగానే మైక్రో అబ్జర్వర్లు తమ తమ పోలింగ్ స్టేషన్లకు చేరుకుని ఏర్పాట్లను పరిశీలించాలని సూచించారు. పోలింగ్ ప్రారంభానికి ముందు, పోలింగ్ సమయంలో, పోలింగ్ ముగిసిన తరువాత ప్రతి దశలోనూ సూక్ష్మంగా పరిశీలించి ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో జరిగే ప్రతి అంశాన్ని నిశితంగా గమనించి, ఎన్నికల నియమావళి ఖచ్చితంగా అమలవుతున్నదేనా అనే విషయాన్ని అంచనా వేసి తగిన నివేదికను సాధారణ పరిశీలకులకు సమర్పించాలని శ్రీరామ్ ఆదేశించారు. ఎలాంటి అనుచిత చర్యలు, నిబంధనల ఉల్లంఘనలు గమనించిన వెంటనే సాధారణ పరిశీలకుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.జిల్లాలో స్వేచ్ఛ?, నిష్పాక్షిక, పారదర్శక ఎన్నికల నిర్వహణకు సూక్ష్మ పరిశీలకుల సేవలు అత్యంత ముఖ్యమైనవని ఈ సందర్భంగా నోడల్ అధికారి హితవు పలికారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి సాయి కృష?, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్‌లో నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరైన నర్సింగ్ సిబ్బంది

**ఖైరతాబాద్, డిసెంబర్ 8 :** నిమ్స్‌లో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో తమ సమస్యలను పరిష్కరించడం లేదంటూ నర్సింగ్ ఉద్యోగులు ఆందోళన బాటపట్టారు. యాజమాన్యం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సోమవారం నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. నిమ్స్ నర్సెస్ యూనియన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్. ఆశాలత, తేజావత్ కృష?లు మాట్లాడుతూ ఈఎల్ ఎన్‌క్యాష్‌మెంట్స్‌ను నిమ్స్ ఎగ్జిక్యూటివ్ బోర్డు ఆమోదించినా యాజామన్యం పట్టించుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.56 ప్రకారం గ్రాట్యూటీ మొత్తాన్ని రూ.16లక్షల వరకు పెంచి అమలు చేయాలని, జీవోఎంఎస్ నం. 209 ప్రకారం మూడు నెలల శిశు సంరక్షణ సెలవులను మంజూరు చేయాలన్నారు.కానీ, యాజమాన్యం పట్టింపు లేని దోరణి అవలంభిస్తుందన్నారు. నిమ్స్‌లో ఖాళీగా ఉన్న పోస్టులకు శాశ్వత నియామకాలు చేపట్టాలని, కాంట్రాక్ట్ నర్సింగ్ అధికారులను క్రమబద్ధీకరించాలని, క్లినికల్ నర్సింగ్ అధికారులు, నిమ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సిబ్బందికి జాతీయ నర్సింగ్ కౌన్సిల్ ప్రకారం సరైన హోదా కల్పించాలన్నారు. నర్సింగ్ ఉద్యోగులకు సంవత్సరానికి వైద్య పరీక్షల సౌకర్యం కల్పించాలని, సూచించిన మందులను పూర్తి స్థాయిలో సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ నర్సింగ్ ఆఫీసర్స్ కుటుంబీకులకు కూడా నిమ్స్‌లో వైద్య సేవలను పునరుద్దరించాలన్నారు. మెడికల్ సప్లయిస్‌ను సమృద్ధిగా అందించాలని, చీఫ్ నర్సింగ్ ఆఫీసర్, డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్‌కు ప్రత్యేక కార్యాలయ గదులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేవలం నర్సింగ్ అధికారుల్లో కొనసాగుతున్న వ్యత్యాసాన్ని తొలగించాలని, మోడల్ ప్రకారం ప్రమోషన్ విధానం అమలు చేసి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరారు.

చర్చ
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
డిసెంబర్ 09, 2025



# నిర్మల్ యువకుడి అరుదైన ఘనత
## - సైక్లింగ్‌లో అంతర్జాతీయ పోటీలకు అర్హత



**నిర్మల్ :**కొందరు శరీరం ఫిట్‌నెస్‌గా ఉండటం కోసం సైక్లింగ్ చేస్తారు. మరికొందరు ఇష్టంతో సైక్లింగ్ చేస్తారు. కారణమేదైనా, అందులో తమకంటూ ప్రత్యేక గుర్తింపు పొందాలని కొందరు ఆరాటపడుతుంటారు. నిర్మల్ జిల్లాకు చెందిన గందె రాహుల్ కూడా సైక్లింగ్‌లో ప్రత్యేక స్థానం సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇటీవలే సైక్లింగ్‌లో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభించినట్లుగా పేర్కొనే ఎస్ఆర్ (సూపర్ రాండన్యుర్) టైటిల్?కు రాహుల్ అర్హత సాధించిన సైక్లిస్టుగా రికార్డు నెలకొల్పారు. దీని ద్వారా అంతర్జాతీయ సైక్లింగ్ పోటీలకు అర్హత సాధించారు. ఈ ఫీట్ పొందేందుకు నిర్దిష్ట సమయంలో నిరీత దూరాన్ని చేరుకోవాల్సి ఉంటుంది. అత్యంత కఠినమైన సవాళ్లలో దీన్ని ఒక దానిగా పరిగణిస్తారు.పరుగు నుంచి సైక్లింగ్‌కు చేరి : నిర్మల్ పట్టణానికి చెందిన గందె సునీల్, పద్మ దంపతుల సంతానమే రాహుల్. ప్రస్తుతం ఈయన స్థానిక ప్రాంతంలోనే ఓ మెడికల్ షాప్?ను నిర్వహిస్తున్నారు. రాహుల్?కు సైక్లింగ్ కంటే ముందు పరుగు పందెమంటే ఎంతో ఆసక్తి. తరచూ మారథాన్‌లో కూడా పాల్గొంటుంటారు. అయితే, గతంలో నిర్మల్ పట్టణంలో ప్రారంభమైన నిర్మల్ సైక్లింగ్ క్లబలో ఈయన ఓ సభ్యుడిగా చేరారు. ఆ విధంగా సైక్లింగ్‌పై మక్కువ పెరిగింది. ఈ క్రమంలోనే తన సహచర సభ్యుడి ద్వారా, రాహుల్? ఎస్?ఆర్ టైటిల్ గురించి తెలుసుకున్నారు. అలా తానూ ఆ టైటిల్?ను గెలుపొందడమే ధ్యేయంగా పెట్టుకున్నారు.ఈ సంస్థ ఆధ్వర్యంలో : ఆడక్స్ క్లబ్ పారిసియన్? అనే సంస్థ ప్రతి ఏటా తన ఆధ్వర్యంలో సైక్లింగ్ పోటీలను నిర్వహిస్తుంటుంది. ఒక సంవత్సర కాలంకో పలు నిర్దిష్ట సమయాల్లో కేటాయించిన నిరీ?త దూరాన్ని చేరుకున్న వారిని, సంస్థ విజేతగా ప్రకటిస్తుంది. దీని కోసం కొన్ని కఠినమైన సైక్లింగ్? ఈవెంట్స్ నిర్వహిస్తుంటుంది.

**13 గంటల్లో 200 కిలోమీటర్ల గమ్యాన్ని చేరుకోవడం**
**20 గంటల్లో 300 కిలోమీటర్ల దూరాన్ని పూర్తిచేయడం**
**400 కిలోమీటర్ల దూరాన్ని 27 గంటల్లో చేరుకోవడం**
**40 గంటల్లో 600 కిలోమీటర్ల దూరాన్ని పూర్తిచేయడం**

ఈ ఈవెంట్లన్నింటినీ పూర్తిచేసిన వారికే టైటిల్ సొంతమవుతుంది. ఈ ఫీట్?ను సాధించడం సైక్లింగ్ ప్రపంచంలో దీన్ని సవాలుగా పేర్కొంటారు.లక్ష్యానికి చేరుకునేందుకు : రాహుల్ ఎస్?ఆర్ టైటిలకు అర్హత సాధించడం కోసం తీవ్రంగా శ్రమించారు. యోగా, పోషకాహారంపై ద ృష్టి సారించారు. ముందుగా ఒక రోజు మొత్తంలో 100 కిలోమీటర్ల చొప్పున సైకిల్? తొక్కేవారు. తర్వాత పారిసియన్ క్లబ్ నిర్దేశించిన ఈవెంట్లును ఒక ఏడాది కాలంలోనే 200, 300, 400 కిలోమీటర్ల సైక్లింగ్ ఈవెంట్లను సాధించారు. తాజాగా 600 కిలోమీటర్ల ఈవెంట్?ను సైతం గెలుపొంది ఎస్ఆర్ టైటిల్?కు అర్హత సాధించాడు. మరో మూడు, నాలుగు రోజుల్లో ఈ టైటిల్?ను అధికారికంగా జారీ చేస్తారని ఆయన తెలిపారు. ఈ పోటీలకు ఎంతో మంది ప్రయత్నిస్తున్నా, చాలా తక్కువ మంది మాత్రమే అర్హత సాధిస్తారు."టైటిల్?కు అర్హత సాధించిన వారు అంతర్జాతీయ సైక్లింగ్? పోటీల్లో పాల్గనవచ్చు. దీంతో అంతర్జాతీయ గుర్తింపు పొందినట్లే. ఎస్?ఆర్ టైటిల్?కు అర్హత సాధించడం పట్ల నాకెంతో ఆనందంగా ఉంది. కశ్మీర్? నుంచి కన్యాకుమారి వరకు జరిగే సైక్లింగ్ పోటీల్లో పాల్గొని గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. పట్టుదల, సహనం ఉంటే ఎవరైనా, ఎందులోనైనా రాణించేందుకు అవకాశముంది"– గందె రాహుల్, నిర్మల్

# తల్లి ముందే కుమార్తె గొంతు కోసి దారుణ హత్య – వారాసిగూడలో ఘటన

**సికింద్రాబాద్:** వారాసిగూడ పోలీస్? స్టేషన్? పరిధిలో దారుణం చోటు చేసుకుంది. ఇంటర్ చదువుతున్న యువతి(17)ని మధ్యాహ్నం సమయంలో సమీప బంధువు ఉమాశంకర్ అనే యువకుడు కత్తితో గొంతు కోసి దారుణంగా హత్య చేశాడు. టైల్స్ పనిచేసే ఉమాశంకర్?కు ఎక్కువగా మద్యం సేవించే అలవాటు ఉండటంతో సదరు యువతి కొంత అనాసక్తి చూపింది. దీంతో ఆ యువతిపై కక్ష పెంచుకున్న ఉమాశంకర్ ఈ దారుణానికి ఒడిగట్టాడు.



బోరున విలపించిన తల్లిదండ్రులు : యువతి ఇంట్లోకి వెళ్లిన ఉమాశంకర్ తనతో తీసుకువచ్చిన కత్తితో ఆమె మెడపై విచక్షణా రహితంగా దాడి చేశాడు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలై, రక్తస్రావం కాగా ఆ విద్యార్థిని కొట్టుమిట్టాడుతూ అక్కడికక్కడే మ ృతి చెందింది. కుమార్తె దారుణ హత్యకు గురికావడంతో తల్లిదండ్రులు బోరున విలపించారు. ఘటనాస్థలికి చేరుకున్న వారాసిగూడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తల్లి ముందే కుమార్తె గొంతు కోసి దారుణ హత్య – వారాసిగూడలో ఘటన

%అసలు ఏమయ్యిందంటే : ఇంటర్? విద్యార్థినికి మేనబావ వరసయ్యే యువకుడు ఉమాశంకర్?తో ఇటీవల తమ పెద్దలు పెళ్లి నిశ్చయించారు. అనంతరం వారి ఇద్దరి మధ్య అభిప్రాయబేధాలు తలెత్తాయి. దీంతో ఆ యువతిపై ఉమాశంకర్? కోపం పెంచుకున్నాడు. ఈరోజు మాట్లాడతానంటూ యువతి ఇంటికి వెళ్లి తల్లి ముందే దారుణంగా చాకుతో యువతి గొంతు కోసి పరారయ్యాడు. ఉమాశంకర్? ఘటనాస్థలిలోనే కత్తి, సెల్‌ఫోన్ వదిలేశాడు. ఈ హత్యపై క్లూస్ టీం, పోలీసులు వివరాలు సేకరించారు.విజయవాడకు వెళ్లొద్దని వారించాడు : ఇటీవల యువతి తల్లిదండ్రులతో కలిసి దైవదర్శనం కోసం విజయవాడ వెళ్తున్నట్లు ఉమాశంకర్?కు చెప్పగా అతను వద్దని వారించాడు. కానీ యువతి తమ కుటుంబంతో విజయవాడ వెళ్లింది. ఉమాశంకర్? మాట యువతి వినకపోయే సరికి అతను కోపంతో ఊగిపోయాడు. తాను చెప్పిన మాట కాదని వెళ్లిందని కక్ష పెంచుకున్నాడు. ఇందులో ఇంకో అనుమానం కూడా వచ్చింది. విజయవాడలో ఆ యువతికి వేరే సంబంధం చూస్తున్నారనే డౌట్ పెట్టుకున్నాడు.

"వారిద్దరికీ పెళ్లి కుదిరింది. సంక్రాంతి తర్వాత పెళ్లి చేద్దామనుకున్నాం. విజయవాడ దేవస్థానానికి వద్దన్నాడు. ఆ అమ్మాయి వాళ్ల కుటుంబ సభ్యులతో కలిసి గుడికి వెళ్లింది. ఆ కోపంతో ఈరోజు వచ్చి చంపేసి వెళ్లిపోయాడు" –లక్ష్మి, మ ృతురాలి బంధువు

మాట్లాడతాడనుకుంటే పొడిచి పరారయ్యాడు : ఈ ఘటనల నేపథ్యంలో ఉమాశంకర్? ఆ యువతితో మాట్లాడటానికి వారాసిగూడలోని ఇంటికి వెళ్లాడు. దీంతో ఎప్పటిలాగే మాట్లాడతాడేమోనని కుటుంబసభ్యులు అనుకున్నారు. కానీ అతడు తెచ్చుకున్న కత్తితో ఆ యువతిపై దారుణంగా దాడి చేయడంతో ఆమె అక్కడిక్కడే ప్రాణాలు విడిచింది. అనంతరం మ ృతదేహాన్ని ముషీరాబాద్?లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఈ ఘటనతో తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనతో అక్కడి స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఆ ప్రాంతలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఐ.డి.ఓ.సి మీటింగ్ హాల్ నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు







**చర్చ భద్రాద్రి కొత్తగూడెం**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఐ.డి.ఓ.సి మీటింగ్ హాల్ నందు జిల్లా సంక్షేమ అధికారిణి స్వర?లత లెనినా అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ విద్యా చందన, జడ్.పి. సి.ఇ.ఓ. నాగలక్ష్మి, మెప్మ పీడీ రాజేష్ జ్యోతి, దివ్యాంగ సంఘాల అధ్యక్షులు ప్రజ్వలన చేసి ఈ వేడుకలను ప్రారంభించారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు యు.డి.ఐ.డి. కార్డులు పొందాలని, వివరాలను తెలియ చేశారు. క్రితంలో పొందిన యు.డి.ఐ.డి. కార్డుల సవరణలు పోర్టల్ ద్వారా చేసుకోవచ్చుని, జిల్లాలో దివ్యాంగుల డ్వాక్రా సంఘాలుగా తయారయి, పొదుపు చేసి రుణాలు పొందవచ్చుని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఇన్సూరెన్స్ పథకాలను పొందాలని, దివ్యాంగులు ఎలాంటి సమస్యలు ఉన్న తమను సంప్రదిస్తే జిల్లా కలెక్టర్ ద ృష్టికి తీసుకు వెళ్లి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. జెడ్. పి. సి.ఈ.ఓ. (జిల్లా విద్యా శాఖ ఇంచార్జీ) మాట్లాడుతూ ప్రతి మండలంలో భవిత సెంటర్లు ఏర్పాటు చేశామనీ, ప్రత్యేక అవసరత కలిగిన పిల్లలకు ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ అందిస్తున్నామని, వారిలో నైపుణ్యాన్ని వెలికి తీస్తున్నామని, భవిత సెంటర్లను అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దామని ఈ సౌకర్యాలు ప్రత్యేక అవసరత ఉన్న పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వీరి కోసం ఐ.ఈ.డి. కోఆర్డినేటర్స్ మండలాల వారిగా పనిచేస్తున్నారని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారిణి మాట్లాడుతూ జిల్లాలోని దివ్యాంగులకు తమ శాఖ ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలు అయినటువంటి వివాహ ప్రోత్సాహక బహుమతి–దివ్యాంగులను సకలంగులు లేదా దివ్యాంగులను దివ్యాంగులు వివాహం చేసుకున్న వారికి లక్ష రూపాయలు ప్రోత్సాహక బహుమతికి



అర్హులని, టీజీ ఈపాస్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేయాలని, ప్రీమెట్రిక్, పోస్టుమాటిక్స్ స్కాలర్షిప్ల కొరకు ఒకటి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్లు మంజూరు చేస్తామని, టీజీ ఈపాస్ ద్వారా మరియు పోస్ట్మెట్రిక్ స్కాలర్షిప్ల కొరకు దరఖాస్తు చేయాలని, స్వయం ఉపాధి పథకం ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తున్నామని వాటిని టీజీ ఓబి ఎంఎంఎస్ నందు వెబ్సైట్ నందు నోటిఫికేషన్ వెలువడినప్పుడే ఆన్లై ఆన్లైన్ లో దరఖాస్తు చేయాలని, సహాయ ఉపకరణాల కొరకు కూడా టీజీ ఓబి ఎంఎంఎస్ వెబ్సైట్ నందు నోటిఫికేషన్ వెలువడినప్పుడే దరఖాస్తు చేయాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నామని తెలిపారు. వికాసం ప్రత్యేక పాఠశాల బధిర విద్యార్థులు వేసిన న ృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలలో ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులు విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. వివిధ రంగాలలో దివ్యాంగుల కొరకు సేవలు అందిస్తున్న వారికి, అసోసియేషన్ సభ్యులకు, ఎం.ఈ.జి.ఆర్.ఎస్., సెర్ప్ సిబ్బందిని, ప్రభుత్వ శాఖలలో వివిధ హోదాలలో పనిచేస్తున్న సిబ్బందిని మొత్తం 120 మందిని మెమెంటో, శాల్వాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెర్ప్ సిబ్బంది, ఐ.ఈ.డి. కోఆర్డినేటర్ సైదులు, బ్లైండ్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్, బదిరుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామలింగారెడ్డి, తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం అధ్యక్షులు సతీష్, మదర్ తెరిసా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు క ృష?, విహెచ్పిఎస్ సంఘం అధ్యక్షుడు సుధాకర్, అక్షయ దివ్యాంగుల సంఘం అధ్యక్షురాలు షమీం, ఎన్ పి ఆర్ డి సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు జగ్గుదాస్, బి.లక్ష్మణ్, ఎం.డి ముజాహిద్, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది మరియు దివ్యాంగులు పాల్గొన్నారు.

# పాత పాల్వంచలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ పూజ

## -పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల దంపతులు

**చర్చ పాల్వంచ** పాత పాల్వంచ షిరిడి సాయిబాబా దేవాలయం ప్రాంగణంలో గురు స్వామి పాశం నాసరయ్య, పార్వతీ దంపతుల ఆధ్వర్యంలో మహా పడిపూజ నిర్వహించారు. సోమవారం సాయిబాబా దేవాలయం ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం పూజారి బ ృందావనం నరసింహామూర్తి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాపడి పూజలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి యం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు విమలాదేవి దంపతులు పాల్గొని పూజలు చేశారు. నాసరయ్య దంపతులను ఘనంగా సన్మానించిన–కొత్వాల 18సార్లు అయ్యప్ప మాల వేసి శబరిమలై వెళుతున్న గురు స్వామి పాశం నాశరయ్య దంపతులను కొత్వాల శాలువా పూలదండలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు



ఊకంటి గోపాలరావు, జాలే జానకి రెడ్డి, ఎర్రం శెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, పైడిపల్లి మహేష్, పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ,శిరిడి సాయిబాబా



దేవాలయం కమిటీ సభ్యులు ముత్యాల కోటేశ్వరరావు, కట్టు నరసింహారావు, పాశం నరసింహారావు, పాశం గోపాలరావు, కట్టా శ్రీను,బొందిల శేషగిరిరావు, మిర్యాల కమలాకర్, మసనం శరత్, వంగా రమేష్, కోసూరి కిరణ్, కరకుల సతీష్, మల్లెల నాగేందర్, కిలారి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి మరక లేని యువ నాయకుడు మాలోతు మురళి- కూనంనేని భరత్

**- తండ్రి గ్రామాన్ని నిర్మించాడు, కుమారుడు అభివృద్ధి చేసి చూపిస్తాడు - కామ్రేడ్ కటుకూరి**

**- ఎమ్మెల్యే నిధులను సమీకరించైనా అభివృద్ధికి శ్రీకారం చుడత - మాలోత్ మురళి( సర్పంచ్ అభ్యర్థి)**

**చర్చ, నంద తండా**

చుంచుపల్లి మండలం నందతండా గ్రామపంచాయతీ కి సిపిఐ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మాలోత్ మురళి ప్రచారం లో భాగంగా ఆదివారం నియోజకవర్గ ఎమ్మెల్యే కుమారుడు కూనంనేని భరత్ మాట్లాడుతూ, మాలోత్ రాందాస్ మరియు కటుకూరి రామక ృష? కుటుంబాలు ఎమ్మెల్యే తో, సిపిఐ పార్టీ తో 50 సంవత్సరాల అనుబంధాన్ని కలిగి ఉన్నాయని, అధికారం ఉన్న లేకపోయినా పార్టీ కి అండగా ఉన్నారని, అభివ ృద్దే లక్ష్యం గా పార్టీ పని చేస్తుంది కాబట్టి, పార్టీ వార్డ్ మెంబెర్ గా గెలిచి సర్పంచ్ స్థాయికి ఎదిగిన మాలోత్ మురళికి మనం సహకరించాలని, గుర్తు పై ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించాలని కోరారు.

**అనంతరం కామ్రేడ్ కటుకూరి రామక ృష? మాట్లాడుతూ,**

పంచాయతీ కార్యాలయం లో గ్రామ అభివ ృద్ధి కోసం బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ మాలోత్ లక్ష్మీ పని చేసిన రోజుల కంటే సిపిఐ పార్టీ నుండి వార్డ్ మెంబెర్ గా గెలిచిన మాలోత్ మురళి పని చేసిన రోజులే ఎక్కువ అని ఎద్దేవ చేసారు.

నియోజకవర్గం లో సిపిఐ గెలిచిన వెంటనే మాలోత్ మురళి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారం తో రెండు డాంబర్ రోడ్లు వేయించాడు.

**విద్యానగర్ వైపుగా బైపాస్ రోడ్ వేయించాడు.**

గ్రామం లో ఉన్న డ్రైనేజీ వ్యవస్థను ఎటువంటి విబేధాలు రాకుండా సామరస్యంగా పరిష్కరించాడు.చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి ని సంప్రదించి గ్రామంలో 8 వేల రూపాయల ఖర్చు తో వీధి లైట్లు వేయించాడు.

పంచాయతీ కి 19 ఇందిరమ్మ ఇళ్లను తీసుకు వచ్చాడు.

**ఏ పదవి లేకుండానే ఇటువంటి అభివ ృద్ధి పనులు చేసాడు.**

పొత్తుల కారణం చేత ప్రతి సారి సిపిఐ పార్టీ సర్పంచ్ పదవిని త్యాగం చేయాల్సి వచ్చింది. మొదటి సారి నందతండా గ్రామ



పంచాయతీ నుండి సిపిఐ, సర్పంచ్ పదవికి పోటీ చేస్తుంది. ఒంటరిగా పోటీకి దిగిన మాలోత్ మురళి చిన్న వాడు కాదు ఎటువంటి అవినీతి మరక లేని యువ నాయకుడు. ఈ గ్రామం నిలబడటానికి కారణమైన మాలోత్ రాందాస్ వారసుడు. తండ్రి బాటలోనే, తండ్రి నిలబెట్టిన గ్రామాన్ని మరింత అభివ ృద్ధి చేయాలనే సంకల్పం తో ముందుకు వచ్చాడు.స్థానిక ఎమ్మెల్యే మన అందరికి అందుబాటులో ఉంటారు, పంచాయతీ నిధులు సకాలంలో అందకపోయినా ఎమ్మెల్యే నిధులని పంచాతీ అభివ ృద్ధి కి వినియోగించేలా కార్యాచరణ చేయగలడు.గత సర్పంచ్ మాలోత్ హరిలాల్ ఒక్క అవకాశం ఇవ్వండి పంచాయతీ ని అభివ ృద్ధి పదంలో నడిపిస్తా అన్నారు, మనం అవకాశం ఇచ్చాము.

**వారి అనారోగ్యం కారణం చేత వారు కాలం చెందారు.**

పంచాయతీ సర్పంచ్ గా మాలోత్ లక్ష్మి ఉన్నప్పటికీ పెత్తనం ఇద్దరు కుమారుల చేతికి వెళ్ళింది.

**పంచాయతీ పరిస్థితి పిచ్చి వాడి చేతిలో రాయి లాగ తయారయింది.**

ఎవరి తల పగులుతుందో తెలియని పరిస్థితిలో గ్రామస్తులు ఉన్నారు. హౌసింగ్ బోర్డ్ వారి స్థలాన్ని పల్లె పక ృతి వనం గా ఏర్పాటు చేసారు. పట్టించుకోకపోవడం వల్ల పల్లె వనంగా మారింది.

**నిధులు వారి బ్యాంకు అకౌంట్ లోకి పోయాయి, పాములన్ని మా ఇళ్లలోకి చేరాయి.**

తెలంగాణ క్రీడా ప్రాంగణం అని నిధులు తీసుకున్నారు, ఇది హౌసింగ్ బోర్డ్ స్థలం అని బోర్డ్ వాళ్ళు కాంపౌండ్ లు కట్టారు.

వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం రాందాస్ తండా లో 17 వేల రూపాయలు పెట్టి స్థలాన్ని కొనుగోలు చేసారు.

అదే స్థలాన్ని లక్ష యాభై వేలకు విక్రయించుకున్నారు.

హౌసింగ్ బోర్డ్ వారి గ్రీన్ ల్యాండ్ లో 33 లక్షల వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయించారు. ఆ నీళ్లు ఎక్కడికి పోతున్నాయి?

సిపిఐ వారు వేసిన వీధి లైట్లు మేం వేసాం అంటారు.

బంజారా హిల్స్ మేం డెవలప్ చేసాం అంటారు.

తమ్ముడు తప్పు చేసాడు అన్నగా నేను ఉద్దరిస్తాను నాకొక అవకాశం అనే రాయిని ఇవ్వండి, 5 వేలు పెట్టి కొంటాను, 5 సంవత్సరాలు తల పగలగొడతాను అంటున్నాడు.

5 వేల రూపాయలకు 5 సంవత్సరాలు మన తల తాకట్టు పెడదామా? అని ప్రశ్నించారు.

పదవిలో లేకున్నా పని చేసే ఏకైక పార్టీ సిపిఐ పార్టీ.

**అలాంటిది ఇప్పుడు మనం పదవిలో ఉన్నాం, మన పంచాయతీ ని అభివ ృద్ధి పదంలోనికి నడిపిద్దాం.**

మీ ఓటుని మాలోత్ మురళి గుర్తు అయిన బాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి అని గ్రామస్థులకి పిలుపునిచ్చారు.

అనంతరం మాలోత్ మురళి మాట్లాడుతూ, లాభాపేక్ష లేకుండా నిత్యం ప్రజా సేవలోనే ఉన్నాను, ఉంటున్నాను ఇకపై ఉంటాను కూడా, పంచాయతీ కార్యాలయం, రేషన్ షాప్, కమ్యూనిటీ భవనం, వీధి దీపాలు, మంచినీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ మొదలగు అభివ ృద్ధి కార్యక్రమాలకు పంచాయతీ నిధులలో జాప్యం జరిగిన ఎమ్మెల్యే నిధులను సమీకరించి అభివ ృద్ధి చేస్థా అని వాగ్దానం చేస్తూ, బ్యాట్ గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ గా నన్ను గెలిపించండి అని కోరారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి బలపరిచిన సిపిఐ వార్డ్ మెంబర్ లు, హౌసింగ్ బోర్డ్ సెక్రటరీ మురళి రెడ్డి, సిపిఐ కార్యకర్తలు, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు

# ఏటూరు నాగారం గ్రామపంచాయతీలో అవినీతి రహిత పాలన అందిస్తాం

- ప్రజాసేవలో ఉన్నాం ప్రజల కోసం ఏమి చేయటానికైనా మేము సిద్ధం
- బెదిరింపులకు భయపడేది లేదు ప్రజలు మాకు అండగా ఉన్నారు ప్రజా సంక్షేమమే మా ధ్యేయం
- దరఖాస్తు పెట్టుకున్న దరఖాస్తుదారులకు సమస్య పరిష్కరించి కొరియర్ లో ఇంటికి పంపిస్తాం
- గంగ దేవి పల్లి లాగ ఆదర్శవంత గ్రామంగా ఏటూరునాగారమును తీర్చిదిద్దుతాం
- ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు.





చర్చ ములుగు జిల్లా బ్యూరో డిసెంబర్ 8 :(ఏటూర్ నాగారం)

ఏటూరునాగారం జనరల్ స్థానంలో మా సతీమణి కాకులమర్రి శ్రీలత బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్నారు ఏటూరునాగారం మహిళా జనరల్ స్థానం రావడంతో గ్రామంలో ఉన్న పెద్దలు పార్టీలకు అతీతంగా యువకులు నిర?యం మేరకు పోటీలో నిలబడటం జరిగింది. ఏటూరునాగారం గ్రామానికి మొట్టమొదటి సర్పంచ్ మా తాత గోపాల్ రావు గారు వీధిలైట్లు లేని పరిస్థితుల్లో నూనె దీపాలకు నూనె అందించి వీధి దీపాలను వెలిగించిన చరిత్ర ఉంది. మా నాన్నగారు కాకులమర్రి చక్రధర్ రావు సర్పంచ్ గా ఉండి మానసపల్లి ఐటీడీ వెనుక కాలనీలు ఏర్పాటు చేయడం జరిగింది. నీతి నిజాయితీతో పరిపాలన అందించిన కుటుంబం మాది మా పెదనాన్న విజయ రామారావు గారు నీతి నిజాయితీగా పేరు తెచ్చుకున్న ఒక సిబిఐ డైరెక్టర్ గా చేసి రాజకీయాల్లోకి వచ్చి మంత్రిగా గోదావరి ముప్పు నుండి వాగులకు అడ్డంగా కట్టలు కట్టిన చరిత్ర ఉందిమా కుటుంబం ప్రజలకు సేవ చేసే కుటుంబమే మేము సేవకులుగానే ఉంటాం మంత్రిగారుప్రజాస్వామ్యంలో పోటీ చేసే హక్కు ఉంటుంది ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం వార్డు మెంబర్ గా పోటీ చేసే హక్కు మాకు ఉందిప్రజాస్వామ్యంలో పోటీ చేసే హక్కు ప్రతి పౌరుడు ది విమర్శించే హక్కు హక్కు మీకు ఎక్కడిది?
జనరల్ స్థానంలో పోటీ చేయడం తప్పేం కాదు కదా? వ్యక్తుల మీద దాడి సరికాదు కచ్చితంగా ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది మన ప్రాంతం అభివ ృద్ధి చెందాలి, అభివ ృద్ధి చేయడమే మా లక్ష్యం అని లక్ష్మణ్ బాబు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు ఒక్క రూపాయి కూడా వ ృధా కాకుండా ప్రజల సంక్షేమానికి వినియోగిస్తాంమంత్రి ద ృష్టికి వచ్చిందో లేదో కానీ గ్రామపంచాయతీలో అవినీతి రాజ్యమేలుత ుంది. అవినీతిని అరికట్టడమే మా లక్ష్యం అవినీతి రహిత పాలనే మా నినాదంకాకులమర్రి శ్రీలత సర్పంచ్ అయినంక ఇంటి పర్మిషన్ కోసం ఏ దరఖాస్తు అయిన అవినీతి లేకుండా దరఖాస్తు చేసుకున్న ప్రజలకు ఇంటికి కొరియర్ లో పంపిస్తాం ఆఫీసులు చుట్టూ తిరిగే పనేలేదు. ఏటూరు నాగారం గ్రామపంచాయతీలో అవినీతి లేని పరిపాలన అందించటమే మా లక్ష్యం ఏటూరు నాగారం గ్రామపంచాయతీని ఒక గంగాదేవి పల్లి ఆదర్శ గ్రామం లెక్క తీర్చిదిద్దుతాం రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా ఏటూరు నాగారాన్ని తీర్చేదిద్దటమే మా లక్ష్యం అని కాకులమర్రి లక్ష్మణ్ బాబు చెప్పారు. కెసిఆర్ ప్రభుత్వంలో దయాకర్ రావు సహకారంతో గ్రామంలో సిసి రోడ్లు బ్రహ్మాండంగా వేసిన%శీ% అనేక అభివ ృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కూడా ఏటూరునాగారంలో అందించామని గర్వంగా చెప్పుకుంటామని కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారుస్థానికంగా మంత్రి హోదాలో ఉండి నన్ను దొర అని సంబోధించడం చాలా బాధాకరం.మీ అనుచరులతో ఎంత తిట్టిచ్చిన ఎంత దురాషేలాడినా మా ప్రాంతా అభివ ృద్ధి గ్రామ అభివ ృద్ధి కోసం ఎన్ని మాటలు అయినా పడతా ప్రజలు గ్రహిస్తున్నారుఅవినీతి లేకుండా పరిపాలన బాగా చేయిటమే మా లక్ష్యం
ఇక్కడ ఉన్న పేద ప్రజలకు చాలామందికి ఇల్లు లేవు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కాకుండా నా మిత్రులు శ్రేయోభిలాషుల ద్వారా పేద ప్రజలకు ఇండ్లు నిర్మించి ఇవ్వటమే మా లక్ష్యంరాజకీయాల్లోకి రాకముందు నుండి 20 సంవత్సరాల నుండి ప్రజాసేవలో ఉన్న కుటుంబం మాది కాకులమర్రి శ్రీలత సర్పంచ్ అభ్యర్థిగా ప్రచారంలో తిరుగుతున్న సందర్భంలో ప్రజలకు మేము చేసిన సహాయాన్ని వాళ్లే వచ్చి కన్నీళ్లు పెట్టుకుని చెప్తుంటే కొన్ని సంఘటనలు వింటుంటే మాకు దుఃఖం వచ్చింది ప్రచారంలో తిరుగుతున్న సందర్భంలో ప్రజలు మా కుటుంబాన్ని గుండెల్లో పెట్టుకొని చూసుకుం టున్నారు. మా కుటుంబానికి ఇంతకంటే ఏమి కావాలి ప్రజలను గుండెల్లో పెట్టుకొని చూసుకు ంటాం మేము చేసిన సేవలు ప్రజలే చెప్పడం మాకు చాలా ఆనందాన్ని కలిగించిందని లక్ష్మణ్ బాబు అన్నారు కాకులమర్రి శ్రీలత గెలిచిన తర్వాత ప్రజల కోసం ఏమైనా చేస్తాం వారిని అని ఈ సందర్భంగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం మీరుఎంత దుమ్మెత్తి పోసిన ప్రజలు మా పక్షాన ఉన్నారు బ్రహ్మండంగా భారీ మెజార్టీతో కాకులమర్రి శ్రీలత గెలవబోతోంది ప్రజాసేవలో మేము ముందుంటాం అని ఈ సందర్భంగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సహకారంతో గౌతంపూర్ పంచాయతీ నీ అభివృద్ధిపథంలో తీసుకెళ్తా

- గౌతంపూర్ పంచాయతీలోని ప్రజలకు నిత్యం అండగా ఉంటా
- పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ఏర్పాటు చేస్తా
- ప్రజలకు అసౌకర్యం కలగకుండా డ్రైనేజీల మరియు రోడ్లు నిర్మాణానికి కృషి చేస్తా
- విస్తృతంగా ప్రచారం చేస్తున్న సిపిఐ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సపవత్ కళ్యాణి





చర్చ, సింగరేణి కొత్తగూడెం,

గౌతంపూర్ కాలనీ పంచాయతీ పరిధిలోని అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానని సిపిఐ పార్టీ గౌతాపూర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి సపవత్ కళ్యాణి అన్నారు. పంచాయతీలో సోమవారం ఇంటింటికి తిరిగి విస్త ృతంగా ప్రచారం నిర్వహించారు.గత 2సంవత్సరాలగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు గారి చేస్తున్న అభివ ృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్తూ పంచాయతీలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు,అదే విధంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా డ్రైనేజీల మరియు రోడ్లను నిర్మాణానికి కూడా క ృషి చేస్తానని, పంచాయతీలో పరిశుద్ధ పారిశుధ్యలోపం లేకుండా నిత్యం గౌతంపూర్ పంచాయతీ లో తిరుగుతూ అభివ ృద్ధి చేస్తానని అన్నారు, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా క ృషి చేస్తానన్నారు. పార్టీ నాయకులు మరియు సింగరేణి గుర్తింపు సంఘం ఎఐటియుసి నాయకుల సహకారంతో నా గెలుపు తధ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈనెల 14న జరిగే గౌతంపూర్ పంచాయతీ ఎన్నికల్లో ఫుట్బాల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభర్థించిన సీపీఐ పార్టీ అభ్యర్థి సపవత్ కళ్యాణి.

# ఉత్పాదకత భద్రత పెంపుకు కీలకమైన టీపీఎం విధానాన్ని ఐటీసీ ప్లాంట్‌లో పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





చర్చ, భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం ఐటీసీ పి ఎస్ పి డి భద్రాచలం యూనిట్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈ సందర్శనలో యూనిట్ హెడ్ శైలేందర్ కుమార్ సింగ్, పేపర్ %ౌ% బోర్డ్ హెడ్ రాంబాబు, హ్యూమన్ రిసోర్సెస్ హెడ్ పి. శ్యామ్ కిరణ్, అడ్మిన్ హెడ్ చెంగల్ రావు తదితర సీనియర్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు. యూనిట్ మేనేజ్‌మెంట్, ప్లాంట్‌లో అమలు చేస్తున్న ఆధునిక భద్రతా ప్రమాణాలు, ఎనర్జీ ఎఫిషియెన్సీ చర్యలు, అలాగే యంత్రాంగ పనితీరును మెరుగుపరచడంతోపాటు బ్రేక్‌డౌన్‌లను తగ్గించేందుకు చేపట్టిన టీపీఎం (టోటల్ ప్రొడక్టివ్ మెయింటెనెన్స్) విధానం గురించి కలెక్టర్‌కు విపులంగా వివరించారు.ప్రాసెస్ కంట్రోల్ వ్యవస్థలు ఉత్పత్తి ప్రతి దశలో ఎలా ఖచ్చితత్వం, నాణ్యత, ఆపరేషనల్ నమ్మకాన్ని నిర్ధారిస్తున్నాయో మేనేజ్‌మెంట్ ప్రెజెంటేషన్ రూపంలో తెలియజేసింది. పేపర్ మరియు బోర్డు తయారీ ప్రక్రియలో వినియోగిస్తున్న ఆధునిక యంత్రాంగం, ఆటోమేషన్ టెక్నాలజీ, పర్యావరణ హిత తయారీ విధానాలను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్శన ద్వారా ఐటీసీ పిఎస్పిడి యూనిట్‌లో భద్రత, టీపీఎం ఆధారిత సామర్థ్యవ ృద్ధి, పర్యావరణానుకూల ఉత్పత్తి విధానాలపై ఉన్న నిబద్ధతను జిల్లా పరిపాలన మరింత సమగ్రంగా అవగాహన చేసుకుంది. ప్లాంట్ కార్యకలాపాలలో నాణ్యత, భద్రత, పారిశ్రామిక ప్రమాణాల అమలుపై కలెక్టర్ సంత ృప్తి వ్యక్తం చేశారు

# ప్రభుత్వ ఉద్యోగులారా బీ అలర్ట్

## – మీ 'ప్రచార' వీడియో చిక్కిందో ఉద్యోగం ఊస్టే



కొంతమంది ఉద్యోగులు ఏదో ఒక అభ్యర్థికి, రాజకీయ పార్టీకి వ్యతిరేకంగానో, సానుకూలంగానో ఉంటూ సందర్భ వచ్చినప్పుడు తమ మనోభావాలను చెప్తుంటారు. ఆ సన్నివేశాన్ని ద ృశ్య, శ్రవణ రూపకం (ఆడియో, వీడియో) ద్వారా ఎవరైనా చిత్రీకరించి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘానికి లేదా అందుబాటులో ఉన్న యంత్రాంగానికి పంపినా, ప్రసార మాధ్యమాలు వాట్సప్, ఫేస్‌బుక్ గ్రూపుల్లో పోస్టు చేసినా ఇక అంతే సంగతులు. సదరు ఉద్యోగులు తమ ఉద్యోగాలను పోగొట్టుకోవాల్సి వస్తుంది. ఇలాంటి వాటిపై నిరంతర నిఘా ఉంటున్న క్రమంలో అభ్యర్థులు, పార్టీలు ఏర్పాటు చేసే మీటింగ్?లకు హాజరు కావడం, పరనింద, ఇష్టారీతిన మాట్లాడటం, ప్రభుత్వ పథకాలను విమర్శించడం లాంటి చర్యలకు దిగే ప్రభుత్వ ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ఎన్నికల సంఘం తమ నిబంధనలకు పదును పెట్టింది.
ఇలా చేస్తే మీ ఉద్యోగం పోతుంది :ప్రభుత్వ ఉద్యోగులు తమను ఎవరూ గమనించడం లేదని రాజకీయ, అభ్యర్థుల పార్టీల సభల్లో లేదా మీటింగ్?లో చురుకుగా పాల్గొంటే చాలు, వారి ఫొటోలు లేదా వీడియో అధికారులకు అందినా, సోషల్ మీడియాలో పొందుపర్చినా జరగాల్సిన నష్టం వెంటనే జరిగిపోతుందిప్రభుత్వ ఉద్యోగులు వాట్సప్, ఫేస్‌బుక్? గ్రూపుల్లో రాజకీయ పార్టీలకు ప్రతికూలంగా, అనుకూలంగా పోస్టులు నమోదు చేసినా కఠినమైన చర్యలు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి. తొలుత జాబ్? నుంచి తొలగింపు వేటుపడ్డాకే, మరో ఆలోచన చేస్తారన్నది మర్చిపోకూడదు. అందుకే ఉద్యోగస్థులు తస్మాత్ జాగ్రత్త ఉండాలి.
ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలి : ఆధారాలు ఉంటే అనుకూలంగా, వ్యతిరేకంగా ప్రవర్తించే ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఎన్నికలు ముగిసే వరకు రాజకీయ నేతలతో సన్నిహితంగా మెలగొద్దని సూచించారు. ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. అందరు పార్టీలను, అభ్యర్థులను సమ న్యాయంతో చూడాలని కోరారు. ఉద్యోగులు ఆ అభ్యర్థి గెలుస్తాడు, ఈ పార్టీ ఓడిపోతాడనే వ్యక్తిగత అభిప్రాయాలను బహిరంగంగా వ్యక్తం చేయవద్దని వివరించారు.
పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు గుర్తుంచుకోవాల్సిన అంశాలు :
పంచాయతీ ఎన్నికల్లో మతాలు, కులాలు, ప్రాంతాల ప్రాతిపదికన ఓట్లు అడగకూడదు. ఫలానా వర్గానికి ఓటు వేయవద్దని చెప్పే హక్కు లేదు. ప్రచారానికి ప్రార్థనా మందిరాలను వేదికగా ఉపయోగించకూడదు. ఓటర్లకు డబ్బు, మద్యం, బహుమతులు, ఇతరత్రా లోబరచుకునే చర్యలు చేపట్టద్దు.ఒక అభ్యర్థి ప్రజా జీవితానికి సంబంధంలేని వ్యక్తిగత విషయాలపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయకూడదు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ఏదేని రాజకీయ పార్టీ అభ్యర్థిగానీ, ఇతర ప్రధాన నేతలుగానీ గ్రామాల్లో విభేదాలు తీవ్రం చేయవద్దు. కులమతాలు, వర్గాల మధ్య విద్వేషాలు స ృష్టించే కార్యక్రమాల్లో పాల్గొనకూడదు.గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్? భవనాలు, గోడలపై యజమానుల రాతపూర్వక అనుమతి లేనిదే ఎన్నికల రాతలు రాయకూడదు. ఫ్లెక్సీలవంటివి కూడా కట్టకూడదు. ఒకరి పోస్టర్లను మరొకరు తొలగించకూడదు. ఫిర్యాదులు ఉన్నచోట అధికారుల సమక్షంలో రాతలను చెరిపివేయడం, ఫ్లెక్సీల తొలగింపు, జరిమానాలు వేయడం వంటివి చేపడతారు.అభ్యర్థులు ముద్రించే పోస్టర్లు, నమూనా బ్యాలెట్లు, కరపత్రాలు తదితరాలన్నింటిపై ప్రచురణకర్త పేరు, చిరునామా, సంఖ్య తప్పనిసరిగా ఉండాల్సిందే. ఒక అభ్యర్థి విజయావకాశాలను దెబ్బతీసేలా తప్పుడు ప్రకటనలు చేయకూడదు. సాంకేతికత పెరిగినందునా ఈసారి ఫిర్యాదులు పెరిగే అవకాశం ఉంది.ఎన్నికల్లో పోటీ చేసేవారు డిక్లరేషన్‌లో పూర్తి సమాచారం నింపాలి. అన్ని ధ్రువపత్రాలను సమర్పించాలి. ఇతరులు అభ్యంతరం చెప్పిన విషయాలను రిటర్నింగ్ అధికారి నోటీసు బోర్డుపై ప్రదర్శిస్తారు. నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ అనుమతించాలా? తిరస్కరించాలా? అనే అంశాన్ని నిర?యిస్తారు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నిఘా బ ృందాలను ఏర్పాటు చేసింది. వ్యయ పరిశీలకుల బ ృందంతో పాటు వీడియో చిత్రీకరణ బ ృందం, ఫ్లయింగ్ స్క్వాడ్, మానిటరింగ్ కమిటీ, స్టాటిస్టికల్ సర్వైవలెన్స్ బ ృందాలు ఉంటాయి. అభ్యర్థులు నిబంధనలు అతిక్రమించవద్దు

# హుస్నాబాద్ ట్రాఫిక్ కష్టాలకు ప్రతిపాదనలు సిద్ధం



చర్చ:- హుస్నాబాద్:సిద్దిపేట జిల్లా.:

కమిషనర్ ఆఫ్ పోలీస్ (సీపీ) గారి ఆదేశాల మేరకు, హుస్నాబాద్ పట్టణంలో తీవ్రమైన ట్రాఫిక్ రద్దీని తగ్గించి, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక ట్రాఫిక్ పోస్ట్ ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేయడమైనది.ఈ ప్రతిపాదనల్లో భాగంగా సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్, సిద్దిపేట టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, మరియు ఎస్ఐ నీరేశ్ పట్టణంలోని పలు రద్దీ ప్రాంతాలను స్వయంగా సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.నేడు సోమవారం, తేదీ 08జరిగిన ఈ పర్యవేక్షణలో హుస్నాబాద్ ఏసీపీ సదానంద్ తో పాటు, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ లక్ష్మారెడ్డి కూడా పాల్గొన్నారు. శుక్రవారం సంత, పశువుల మార్కెట్ వంటి వాటి కారణంగా రద్దీ అధికంగా ఉండే మల్లెచెట్టు చౌరస్తా ప్రాంతాన్ని అధికారులు క్షుణ?ంగా పరిశీలించారు.ముఖ్యంగా అంబేద్కర్ చౌరస్తా మరియు అక్కన్నపేట రోడ్డు కూడళ్ల వద్ద తరచుగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నట్లు అధికారులు గుర్తించడమైనది . ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్‌ను సజావుగా, నిరాటంకంగా నడిపించడానికి తక్షణ చర్యలు అవసరమని ఈ సందర్భగా నిర?యించారు.దీనిని ద ృష్టిలో ఉంచుకుని, కొత్తగా ఏర్పాటు చేయబోయే ట్రాఫిక్ పోస్ట్ కోసం ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ తో పాటు ఆరుగురు పోలీస్ కానిస్టేబుళ్లు అవసరమని ఏసీపీ ట్రాఫిక్ తన నివేదికలో ప్రతిపాదించారు.అంతేకాక, ట్రాఫిక్ విధులు నిర్వహించే సిబ్బంది కోసం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఒక ప్రత్యేక గదిని కేటాయించడానికి ఇప్పటికే ఏర్పాట్లు చేయడమైనది.ఈ ప్రతిపాదనలను ఉన్నతాధికారుల పరిశీలన కోసం త్వరలో పంపనున్నారు. ప్రతిపాదనలకు ఆమోదం లభించిన వెంటనే ఈ ట్రాఫిక్ పోస్ట్‌ను ఏర్పాటు చేసి, హుస్నాబాద్ పట్టణవాసులకు మెరుగైన ట్రాఫిక్ నిర్వహణ సేవలను అందించడం జరుగుతుంది.

# కూకట్‌పల్లి అభివృద్ధిపై కవిత షాకింగ్ కామెంట్స్



**హైదరాబాద్, డిసెంబర్ 8:** హైదరాబాద్‌కు కూకట్‌పల్లి కామధేనువుగా మారిందని తెలంగాణ జాగ ృతి అధ్యక్షురాలు కవితఅన్నారు. సోమవారం కూకట్‌పల్లిలో పర్యటించిన కవిత... వై జంక్షన్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... మేడ్చల్ జిల్లా పర్యటనలో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో తమ పర్యటన సాగుతోందన్నారు. ఇక్కడ 2 వేల కోట్ల రూపాయల విలువైన భూములను ప్రభుత్వం అమ్మిందని... కానీ కూకట్‌పల్లి నియోజకవర్గం కోసం కనీసం రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు.గ్లోబల్ రైజింగ్ సమ్మిట్ అని గొప్పగా పెడుతున్నారని.. కానీ కూకట్‌పల్లిలో కనీస వసతులు లేవన్నారు. ఇక్కడ ఒక్క స్టేడియం కూడా లేదని విమర్శించారు. అసలు హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీ అని ఎలా చెబుతున్నారని ప్రశ్నించారు. జేఎన్టీయూ మెట్రో స్టేషన్ వద్ద విపరీతమైన ట్రాఫిక్ సమస్య ఉందన్నారు. కూకట్‌పల్లి అంటే ఒక మిని ఇండియా మాదిరిగా ఉందన్నారు. కానీ ఇక్కడ పేదవాళ్లు రెంట్‌కు ఇళు తీసుకునే పరిస్థితి కూడా లేదని చెప్పుకొచ్చారు.ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే వచ్చి ఓట్లు అడుగుతున్నారని.. ఓట్లు లేనప్పుడు వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకోవటం లేదంటూ వ్యాఖ్యలు చేశారు. పాలక పక్షం పట్టించుకోవటం లేదని.. ప్రతిపక్షం అడగటం లేదన్నారు. అందుకే జాగ ృతి బాధ్యతను భుజాన వేసుకొని ప్రశ్నిస్తోందని తెలిపారు. కూకట్‌పల్లిలో భూములు అమ్ముడే కాదు.. ఇక్కడ అభివ ృద్ధిపై కాంగ్రెస్ శ్రద్ధ పెట్టాలని కవిత డిమాండ్ చేశారు.

# ఐఏఎస్ ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురు



ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టు లో చుక్కెదురైంది. కేడర్ కేటాయింపుపై గతంలో క్యాట్ ఇచ్చిన ఆదేశాలపై తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ స్టే విధించింది. ఈ పరిణామంతో ఆమ్రపాలికి తాత్కాలికంగా చుక్కెదురైంది. గత ఏడాది అక్టోబర్‌లో కేంద్రంలోని డీవోపీటీ ఆమ్రపాలిని ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆమ్రపాలి డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ క్యాట్‌లో పిటిషన్ దాఖలు చేయగా.. క్యాట్ ఆమెకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. క్యాట్ ఆదేశాల మేరకు.. ఐఏఎస్ అధికారి హరికిరణ్‌తో స్వాపింగ్ (మార్పిడి) పద్ధతి ద్వారా ఆమ్రపాలిని తెలంగాణ రాష్ట్రానికి కేటాయించడం జరిగింది.అయితే.. క్యాట్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ డీఓపీటీ తెలంగాణ హైకోర్టులో అప్పీల్‌కు వెళ్లింది. ఐఏఎస్ కేటాయింపు నిబంధనల ప్రకారం.. ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని డీఓపీటీ ప్రధానంగా వాదించింది. ఐఏఎస్ హరికిరణ్ రిజర్వ్ కేటగిరీకి చెందిన అధికారి కాబట్టి.. ఓపెన్ కేటగిరీకి చెందిన ఆమ్రపాలికి ఆయనతో స్వాపింగ్ చేయడం నిబంధనలకు విరుద్ధమని డీవోపీటీ హైకోర్టు ద ృష్టికి తీసుకువచ్చింది. డీవోపీటీ అప్పీల్‌ను పరిశీలించిన హైకోర్టు.. క్యాట్ ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను హైకోర్టు 6 వారాలకు వాయిదా వేసింది. అప్పటివరకు క్యాట్ ఉత్తర్వులు అమలులో ఉండవని, వాటిపై స్టే కొనసాగుతుందని హైకోర్టు స్పష్టం చేసింది. అంతేకాకుండా కౌంటర్ దాఖలు చేయాలని ఐఏఎస్ ఆమ్రపాలి తరఫు న్యాయవాదికి కూడా హైకోర్టు ఆదేశించింది.కాగా, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐఏఎస్ ఆమ్రపాలిని హెచ్ఎండీ జాయింట్ కమిషనర్, జీహెచ్ఎంసీ కమిషనర్‌గా నియమించారు. అయితే డీవోపీటీ ఆదేశాల మేరకు ఏపీ కేడర్‌కు వెళ్లాల్సి వచ్చింది. ప్రస్తుతం ఆమె ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, ఏపీ టూరిజం అథారిటీ సీఈ వోగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆ తర్వాత క్యాట్‌లో అప్పీ లు చేయగా.. తెలంగాణకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిం ది. తాజాగా క్యాట్ ఉత్తర్వులపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది.

# బిల్డప్ బాబాయ్ రేవంత్ రెడ్డి ఏం మాట్లాడినా అబద్ధమే




**హైదరాబాద్:** రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్ అని, ఆయన ఏం మాట్లాడినా అబద్ధమే అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రెండేండ్ల పాలనలో దోపిడీ తప్ప పారదర్శక లేదని, ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవం త్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రిది ప్రైవేట్ లిమిటెడ్ పాలన అని, తన రెండేండ్ల పాలనలో చేసింది ఒక్కటైనా చెప్పగలడా అని ప్రశ్నించారు. ప్రజాభవన్‌ను జల్సాలకు, విందులు, వినోదాలకు ప్రజాభవన్‌ను కేరాఫ్‌గా మార్చారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. పార్టీ నేతలతో కలిసి రేవంత్ రెండేండ్ల పాలనపై తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. 'రేవంత్ పాలనలో రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత లేదు. ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ రెండేండ్లలో చేసిందేమీ లేదు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారు. రెండేండ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం ఎందుకు తగ్గింది?. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేశాం. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో తెలంగాణను నంబర్ వన్‌గా నిలబెట్టాం. ఎన్నో కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని అన్నారు.ప్రతీరోజు ప్రజల్ని కలుస్తానని రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో చెప్పారు. రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఒక్క రోజు మాత్రమే ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. నాలుగైదు రోజులు మంత్రులు వచ్చారు.. ఆ తర్వాత వాళ్లు కూడా పత్తా లేరు. ఆ దరఖాస్తులను పట్టించుకున్న నాథుడే లేడు. మేనిఫెస్టోలోని మొదటి కార్యక్రమం, రేవంత్ రెడ్డి మొదటి మాటే తుస్సుమంది. ప్రజా భవన్‌ను జల్సాలకు, విందులకు, వినోదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారు. పొద్దుగాల బ్రేక్‌ఫాస్ట్ మీటింగులు.. మధ్యాహ్నం సెటిల్‌మెంట్లు.. సాయంత్రం గానా భజానాలు, సంగీత్‌లు, ఎంగేజ్‌మెంట్లు, విందులు వినోదాలు జరుగుతున్నాయి. కరీంనగర్ జిల్లాకు చెందిన గొడు గు నాగరాజు అనే రైతు తనకు సమస్య ఉందని ప్రజా భవన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. అతని ఫోన్‌కు సమస్య పరిష్కారం అయిందని మెసేజ్ వచ్చింది.. కానీ ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదు.కేసీఆర్ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా తీర్చి దిద్దితే, రేవంత్ రెడ్డి తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నాడు. కేసీఆర్ ప్రతి ఊరికి పల్లె దవాఖానాలు, పెద్ద పెద్ద ప్రభుత్వ హాస్పిటళ్లు కడితే, రేవంత్ రెడ్డి ప్రతి ఊరికి ఒక బారు, పబ్ పెట్టుకోమని చెప్తున్నాడు. ఐటీఐకి, ఐఐటీ, ఐఐఐటీకి తేడా కూడా తెలియని మూరు?డు ఈరోజు ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్నాడు. కల్యాణలక్ష్మి చెక్కులు తీసుకునేందుకు మహిళలు వారి పిల్లలతో వస్తున్నారు. పెళ్లికి సహాయం చేస్తున్నావా లేక పిల్లల 21వ రోజుకు సహాయం చేస్తున్నావా?. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకానికి ఇవ్వాల్సిన రూ.980 కోట్ల నిధులు పెండింగ్‌లో పెట్టింది.అవినీతి ఎలా చేయాలో కాంగ్రెస్ పాలన చూసి నేర్చుకోవాలి. కరప్షన్ నేర్పడానికి కాలేజీ పెడితే.. తెలంగాణ కాంగ్రెస్ కరప్షన్ పాలనను ఒక సిలబస్ మోడల్‌గా పెట్టొచ్చు. ఫైనాన్స్‌లో బిల్లు రావాలి అంటే 30 శాతం ఇవ్వాలి. భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్, ఉత్తమ్, ఆర్ఆర్ ట్యాక్స్ తీసుకువచ్చారు. వ్యవస్థీకృత అవినీతికి కాంగ్రెస్ అధిష్టానం బాధ్యత వహించాలి. రెండేండ్లలో నువ్వు జర్నలిస్టులకు చేసింది ఏంది? . ఒక్క అక్రిడేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. జర్నలిస్టుల సంక్షేమాలకు ఒక్క రూపాయి అయినా ఇచ్చావా?' అని హరీశ్ రావు దుయ్యబట్టారు.

# సింగరేణిలో అప్రెంటిస్‌షిప్ దరఖాస్తుల ఆహ్వానం



**హైదరాబాద్:** ఏడాది పాటు అప్రెంటిస్‌షిప్ చేసేందుకు సుముఖంగా ఉన్నవారి కోసం సింగరేణి సంస్థ శనివారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఆన్‌లైన్ ద్వారా భ్యర్థులు ఈ నెల 25లోగా దరఖాస్తు చేసుకో వాల్సి ఉంటుంది. ఆ ప్రతిని విద్యార్హత, కుల ధ్రువీకరణ, ఆధార్‌కార్డుతో కలిపి సమీపంలోని ఏరియా ఒకేషనల్ ట్రైనింగ్? సెంటర్లలో అందజేయాల్సి ఉయింది. 18 సంవత్సరాలు నిండి 28 ఏళ్లలోపు వారు అర్హులు. రిజర్వేషన్? అభ్యర్థులకు 33 ఏళ్ల లోపు వర్తిస్తుంది.దాదాపు 95 శాతం స్థానికులకే : స్థానికులకు 95 శాతం, స్థానికేతరులకు 5 శాతం రిజర్వేషన్? పద్ధతిన అప్రెంటిస్ చేసే అవకాశాన్ని కల్పించనున్నారు. భద్రాద్రి కొత్త గూడెం, ఖమ్మం, వరంగల్? రూరల్?, వరంగల్? అర్బన్, జనగాం, ములుగు, మహబూబాబాద్?, జయశంకర్? భూపాలపల్లి, పెద్దపల్లి, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ఆదిలాబాద్, నిర్మల్ మంచిర్యాల, అసిఫాబాద్? అభ్యర్థులను స్థానికులుగా మిగిలిన జిల్లాల అభ్యర్థులను స్థానికేతరులుగా గుర్తిస్తారు. అభ్యర్థుల సీనియారిటీ ప్రాతిపదికగా అవకాశాన్నిస్తా రు. ఒకే సంవత్సరం ఉత్తీర్ణులైతే వారి మార్కుల ఆధారంగా సీటు కేటాయిస్తారు.తుది జాబితాను కార్పొరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసే ప్రత్యేక కమిటీ నిర్ణయిస్తుంది.సింగరేణిలో మహిళలకు అవకాశం : మహిళా సాధికారతలో భాగంగా సింగరేణి బొగ్గు గనుల యాజమాన్యం ఓపెన్ కాస్ట్ గనుల్లో మహిళలకు భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పనిచేసే అవకాశం కల్పిస్తోంది. ఈ ఉద్యోగాలకు మహిళలను ఎంపిక చేయడం సింగరేణి చరిత్రలో ఇదే తొలిసారి. సింగరేణి సంస్థలో ప్రస్తుతం జనరల్? అసిస్టెంట్? లేదా బదిలీ వర్కర్?గా పనిచేస్తున్న వారు దీనికి అర్హులు.35 సంవత్సరాలు లోపు వయసు ఉండి కనీసం ఏడో తరగతి పాసైన మహిళా అభ్యర్థులు ఈ ఆపరేటర్? పోస్టుకు దరఖాస్తు చేసుకోవచ్చు అని యాజమాన్యం పేర్కొంది. దరఖాస్తు చేసుకునే మహిళలు శారీరక సామర్థ్యం కలిగి ఉండాలని తెలిపింది. వారికి కనీసం ద్విచక్ర లేదా నాలుగు చక్రాల వాహన డ్రైవింగ్? లైసెన్సు కలిగి ఉండాలని అది ఆగస్టు 2024 కన్నా యాజమాన్యం తెలిపింది.ఎంపిక విధానం : ఈ అర్హతలు కలిగిన మహిళా ఉద్యోగులు వారికి ఇచ్చిన నమూనాతో అప్లికేషన్లను నింపి వాటిని పూర్తి చేసి సంబంధిత శాఖాధిపతి, గని మేనేజర్, జనరల్ మేనేజర్?కు అందించాలని యాజమాన్యం తెలిపింది. వారి దరఖాస్తులు స్వీకరణ పూర్తయిన తర్వాత జనరల్? మేనేజర్? సీపీపీ నేత ృత్వంలో ఒక కమిటీని వేస్తారు. వారి ఈ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి కనీస అర్హత కలిగిన మహిళా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆ తర్వాత వారి జాబితాను విడుదల చేస్తారు.

# తెలంగాణలో రెండ్రోజుల పాటు చలిగాలులు - ఎల్లో హెచ్చరికలు జారీ



**హైదరాబాద్:** తెలంగాణలోని ఉత్తర, పశ్చిమ జిల్లాల్లో ఇవాళ, రేపు చలిగాలులు వీచే అవకాశం ఉందని తాజాగా హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉమ్మడి ఆదిలాబాద్?తో పాటు సంగారె డ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో చలి తీవ్రత అధికంగా ఉండే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. ఈ జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలు జారీ చేసినట్లు వెల్లడించింది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉషో?గ్రతలు సాధారణం కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలోకి క్రింది స్థాయి గాలులు ప్రధానంగా ఈశాన్య దిశ నుంచి వీస్తున్నాయని తెలిపింది.ఉమ్మడి ఆదిలాబా ద్?లో గజగజే : రాష్ట్రంలో రాత్రి నుంచి ప్రారంభం అవుతున్న చలి ఉదయం పూట తీవ్ర స్థాయిలో ఉంటోంది. చలి తీవ్రతకు ఇంట్లో నుంచి అడుగు బయట పెట్టాలంటే వణుకు పుడుతోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, నిర్మల్? వంటి జిల్లాలో సాధారణ ఉషో?గ్రతలు మరింత కనిష్టానికి పడిపోతున్నాయి.వెచ్చని దుస్తులు ధరించడం : చలిగాలుల ప్రభావం నుంచి తమను తాము కాపాడుకోవడానికి ప్రజలు తగు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ చలి తీవ్రత నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా పిల్లలు, వ ృద్ధులు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారి పట్ల అదనపు శ్రద్ధ వహించాలని చెబుతున్నారు. చలి తీవ్రత పెరిగే క్రమంలో ఉదయం వేళల్లో, రాత్రి సమయాల్లో వెచ్చని దుస్తులు ధరించడం, అవసరమైతే తప్ప బయటకు రాకుండా ఉండటం మంచిదని వైద్యనిపుణులు చెబుతున్నారు. పొగమంచు, చలి కారణంగా వాహనదారులు కూడా రహదారులపై పలు జాగ్రత్తలు పాటించి ప్రయాణించాలని హెచ్చరించారు. ఉదయం చలికాలంలో ప్రమాదాలు జరగడానికి ఎక్కువగా అవకాశాలు ఉంటాయన్నారు.హైదరాబాద్?లో పడిపోతున్న ఉషో?గ్రతలు : రోజురోజుకు హైదరాబాద్? నగరంలో చలి తీవ్రత పెరుగుతోంది. చాలా ప్రాంతాల్లో రాత్రి కూడా విజ ృంభిస్తున్నాయి. పిల్లల నుంచి పెద్దల వరకు జలుబు, దగ్గు, జ్వరం, ముక్కుకారటం లాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. న్యుమోనియా, ఇన్‌ఫ్లూయెంజా కేసులు కూడా పెరుగుతున్నాయి. ముఖ్యంగా చలికాలంలో సరైన ఆహారపు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా విటమిన్లు, మినరల్స్‌తో వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవచ్చునని ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజారావు తెలిపారు.సమతుల ఆహారంతోనే శరీరం వెచ్చగా : చిరుధాన్యాలతో చేసిన ఆహారం తీసుకోవడం వల్ల చలి వాతావరణంలో ఎంతో మేలు చేస్తుంది. జొన్న, రాగి, సామలు, అరికలు, కొర్రలు, సజ్జలు, ఊదలతో చేసిన రొట్టెలు, జావ, సూప్స్, చిరుతిళ్లు శరీరానికి కావాల్సిన మిటమిన్లను పుష్కలంగా అందిస్తాయి. గాలుల తీవ్రత ఎక్కువగా ఉండడానికి అనేక రకాల కారణాలు ఉన్నాయని అందులో ప్రధానమైంది తెలంగాణకు ఉన్న ప్రత్యేకమైన భౌగోళిక పరిస్థితి అని నిపుణులు చెబుతున్నారు.

# ఎన్నికల సమయంలో కేసు నమోదైతే జీవితాంతం స్టేషన్ చుట్టే



ఎన్నికల సమయంలో ఒకసారి కేసు నమోదైతే జీవితాంతం పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సి ఉంటుందని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ అన్నారు. సోమవారం పెన్‌పహాడ్ మండలంలో ఈ నెల 14న నిర్వహిస్తున్న రెండో విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నియ మావళిపై పోటీ అభ్యర్థు లకు రైతు వేదికలో ఎస్పీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా, శాంతియుత వాతావరణంలో సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించా లన్నారు. గ్రామాల్లో అభ్యర్థులు ఎవరి ప్రచారం వారు నిర్వహించుకోవాలని, ఒకరిపై ఒకరు ద్వేషిం చుకోకూడదన్నారు. తమ ప్రచారాన్ని శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. గ్రామాల్లో వాహనాలు, మైక్‌సెట్లు వాడే అభ్యర్థులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, అనుమతులు లేకుండా ప్రచారం నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు.సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలు చేస్తూ వీడియోలు పోస్ట్ చేయకూడదని, అభ్యర్థులు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల లోపు మాత్రమే గ్రామాల్లో ప్రచారం నిర్వహించుకోవాలన్నారు. గ్రామాల్లో గోడ రాతలు, పోస్టర్లు, ప్రభుత్వ కార్యాలయాలపై వేయకూడదని, ప్రైవేట్ భవనాలపై వేసేప్పుడు తప్పనిసరిగా యజమానుల అనుమతి తీసుకుని ప్రచారం చేయాలని సూచించారు. ప్రత్యేకంగా ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు డబ్బు, మద్యం ప్రలోభాలు, బెదిరింపులు కలిగించడం వంటి చర్యలపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. శాంతిభద్రత విషయంలో ఎంతటి వారినైనా ఎలాంటి రాజీలేదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, తాసీల్దార్ లాలూ నాయక్, ఎంపీడీఓ జానయ్య, సీఐ రాజశేఖర్, ఎస్ఐ కాస్తాల గోపిక ృష?, మండల ప్రత్యేక అధికారి రాములు పాల్గొన్నారు.

# అవినీతి రహిత సమాజమే మనందరి లక్ష్యం : సీపీ సన్ ప్రీత్ సింగ్




**హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 8:** అవినీతి రహిత సమాజం ఏర్పాటు చేయడం మన అందరి లక్ష్యమని వరంగల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. అవినీతి వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని వరంగల్ పోలీస్ కమిషనర్ జండా ఊపి ప్రారంభించారు. హనుమకొండ జూనియర్ కళాశాల నుంచి అశోక సెంటర్ వరకు నిర్వహించిన ఈ అవగాహన ర్యాలీలో విద్యార్థులతో పాటు, స్వచ్ఛంద సంస్థలకు సభ్యులు, ఏసీబీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీపీ సన్‌ప్రీత్‌సింగ్ మాట్లాడుతూ అవినీతిని నిర్మూలించడం ద్వారా దేశాభివృద్ధి జరుగుతుందని, భవిష్యత్తులో అవినీతి నిర్మూలనలో విద్యార్థి, యువత పాత్ర చాలా కీలకమన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే 1064 టోల్‌ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ డీఎస్పీ సాంబయ్య, ఇన్‌స్పెక్టర్ రాజు, ఇతర ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేకు నిరసన సెగ ప్రచారం ఆపేసి మధ్యలోనే వెళ్లిపోయిన వెడ్మ బొజ్జు



**మంచిర్యాల జిల్లా :** పంచాయతీ ఎన్నికల ప్రచారానికి వెళ్లిన కాంగ్రెస్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకు మరోసారి నిరసన సెగ తగిలింది. నిన్న నిర్మల్ జిల్లా పెంబిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేని ప్రజలు నిలదీయగా.. ఇవాళ మంచిర్యాల జిల్లాలోనూ అదే సీన్ రిపీటయ్యింది.మంచిర్యాల జిల్లా జన్నారం మండలం దేవునిగూడ గ్రామంలో సోమవారం నాడు సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పాల్గొన్నారు. ఓట్లు అడుగుతున్న సమయంలో గ్రామంలోని మహిళలు ఆయన్ను ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేదని.. ఇప్పుడు మళ్లీ ఓట్ల కోసం ఎలా వచ్చారని నిలదీశారు. ఇలా మహిళలు ఒక్కొక్కరుగా ప్రశ్నలు సంధించడంతో సమాధానం చెప్పలేక.. ప్రచారం మధ్యలోనే ఆపేసి వెడ్మ బొజ్జు అక్కడి నుంచి వెళ్లిపోయారు.శనివారం నిర్మల్ జిల్లాలో.నిర్మల్ జిల్లా పెంబిలో కాంగ్రెస్ మద్దతుతో సర్పంచ్‌గా పోటీచేస్తున్న మల్లపెల్లి సత్యనారాయణస్వామి తరఫున ప్రచారం చేసేందుకు శనివారం ఎమ్మెల్యే బొజ్జు ఎస్సీకాలనీకి వెళ్లారు. ఓట్లు అడుగుతున్న సమయంలో పలువురు ఆయన్ను ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరిచేశారు. 'రెండేండ్ల పాలనలో మాకు ఏం మేలు చేశారు? రుణమాఫీ, రైతు భరోసా పేరిట మోసం చేశారు' అంటూ పలువురు యువకులు, మహిళలు నిలదీశారు. కేవలం ఓట్ల సమయంలోనే వచ్చావని, ఇప్పటివరకు తమ కాలనీకి ఎందుకు రాలేదని విరుచుకుపడ్డారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులోనూ అన్యాయం జరిగిందని మండిపడ్డారు.

# తెలంగాణ అమెరికా తెలుగు సంఘం సేవాడేస్



**హైదరాబాద్:** తెలంగాణ అమెరికా తెలుగు సంఘం () 'సేవాడేస్' పేరుతో పెద్ద ఎత్తున సామాజిక కార్యక్రమాలు నిర్వహించనున్నది. ఈ టీటీఏ సేవాడేస్ 2025 డిసెంబర్ 9 నుంచి డిసెంబర్ 23 వరకు తెలంగాణ జిల్లాల్లో కొనసాగనునన్నాయి. ఈ నెల 14న గచ్చిబౌలిలో '10కే రన్'తో డ్రగ్స్‌పై భారీ స్థాయిలో అవగాహన కార్యక్రమం జరుగనున్నది. 25న టీటీఏ 10వ వార్షికోత్సవ వేడుకలు చేపడుతారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీటీఏ నాయకులు 'టీటీఏ సేవాడేస్ 2025' వివరాలు ప్రకటించి, కార్యక్రమాల గురించి వివరించారు. సేవాడేస్‌లో భాగంగా ఆరోగ్యం, విద్య, సమాజ అభివృద్ధి, యువత అవగాహనా కార్యక్రమాలు, మాదకద్రవ్యాల నివారణపై చైతన్యం, రక్తదానం, ఆహార పంపిణీ, గిరిజన ప్రాంతాలకు మద్దతు తదితర 40పైగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# వల్లభనేని వంశీకి బిగ్ షాక్



**విజయవాడ, డిసెంబరు 8 :** గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత వల్లభనేని వంశీమోహన్‌కు బిగ్ షాక్ తగిలింది. వంశీ ప్రధాన అనుచరుడు కొమ్మా కోట్లును విజయవాడ పటమట పోలీసులు (సోమవారం) అదుపులోకి తీసుకున్నారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఏ2గా ఉన్నారు కొమ్మా కోట్లు.గత కొంతకాలంగా ఆయన అజ్ఞాతంలో ఉంటున్నట్లు తెలుస్తోంది. ఎట్టకేలకు కొమ్మా కోట్లును పటమట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, కొమ్మా కోట్లును ఇవాళ అరెస్ట్ చేసినట్లు చూపనున్నారు పోలీసులు. విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించిన అనంతరం కోర్టుకు పోలీసులు తీసుకువచ్చారు. న్యాయాధికారి ముందు కొమ్మా కోట్లును హాజరు పరిచారు పోలీసులు. ఈ సందర్భంగా కొమ్మా కోట్లు మీడియాతో మాట్లాడారు.నేను ఏ తప్పూ చేయలేదు:కొమ్మల కోట్లుసత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో తన ప్రమేయం ఏమీ లేదని కొమ్మా కోట్లు స్పష్టం చేశారు. తాను ఏ తప్పూ చేయలేదని, తన మీద పోలీసులు కేసు నమోదు చేశారని చెప్పుకొచ్చారు. అందువల్లే ఈరోజు పటమట పోలీస్‌స్టేషన్‌కు వచ్చి తాను లొంగిపోయానని తెలిపారు. కోర్టులో తనకు న్యాయం జరగుతుందనే నమ్మకం ఉందని కొమ్మా కోట్లు పేర్కొన్నారు.

# కరెంట్ ఛార్జీలపై సీఎం చంద్రబాబు గుడ్‌న్యూస్



**అమరావతి, డిసెంబర్ 8:** విధ్వంసమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మళ్ళీ గాడిలో పెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లా డుతూ. టీడీపీ అనేక విజయాలను చవిచూసిందని.. కానీ 2024 విజయం నమ్మకం, విశ్వాసం మీద వచ్చిందని తెలిపారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామన్నారు. పరీక్ష రాసినప్పుడు పిల్లలు ఎంత టెన్షన్‌గా ఉంటారో తాము అంతే టెన్షన్‌గా ఉంటామని చెప్పుకొచ్చారు. జీఎస్డీపీ విషయంలో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటున్నామని తెలిపారు.ఈ రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టగలుగుతారా అనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయని.. అయితే సిట్యుయేషన్ చూసి పారిపోమని ప్రజలకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. నాడు సూపర్ సిక్స్ తీసుకువచ్చామని... అయితే అభివృద్ధికి నిధులు లేవన్నారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ బాగా తగ్గి అభివృద్ధి లేకుండా పోయిందని వెల్లడించారు. తరువాత అన్ని వ్యవస్థలను గాడిన పెట్టామన్నారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌ను బాగా పెంచామని.. సుపరిపాలనకు టెక్నాలజీని అభివృద్ధి చేశామని అన్నారు. ఆగిపోయిన స్కీంలు అన్నింటినీ తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు.సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో చేపట్టామన్నారు. 18 నెలలుగా ప్రతి గంట, ప్రతి క్షణం కష్టపడ్డామన్నారు. 93 స్కీంలను మరలా రివైవ్ చేసినట్లు తెలిపారు. రూ. 9000 కోట్ల సోలార్ విండ్ రెన్యూవబుల్ ఎనర్జీ కింద నాటి ప్రభుత్వం డబ్బులు పెంచేసిందని విమర్శించారు. కరెంటు ఛార్జీలు పెంచకుండా వ్యవస్థను నిలబెట్టామన్నారు. కరెంటు ఛార్జీలు ఈ ఏడాది కూడా పెంచమని. వచ్చే ఏడాది పెంచుకుంటామని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలో చాలా చోట్ల గ్రౌండ్ వాటర్ పెంచగలిగామన్నారు. ఏపీ బ్రాండ్ రాష్ట్రంలో పూర్తిగా దెబ్బతిన్నదని.. పరిశ్రమలను వెళ్లగొట్టారని మండిపడ్డారు. విద్యా వ్యవస్థలో ఆంగ్ల మీడియం అని చెప్పి డ్రాపవుట్‌లను పెంచారన్నారు. ఆలిండియా లెవల్‌లో టాప్ ఫైవ్ ఉన్న ఎడ్యూకేషన్ సిస్టంను టాప్ త్రీ లేదా వన్‌కు తీసుకువస్తామని స్పష్టం చేశారు.భూగర్భ జలాలను పెంచడం కూడా చేశామన్నారు. ఇటీవల జరిగిన ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పెట్టుబడుల గురించి అందరికీ తెలిసిందన్నారు. జీఎస్డీపీ, తలసరి ఆదాయం ఎలా పెరిగిందో చూస్తే రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ గాడిలో పడుతోందని అర్థమవుతోందన్నారు.ఇలాంటి వారితో రాజకీయం చేయడం తనకు సిగ్గు అనిపిస్తోందన్నారు. సింగయ్య అనే వ్యక్తిని కారు కింద తొక్కిం చేసి ఆయన భార్యతోనే తమపై ఆరోపణలు చేయిస్తూ మీడియా సమావేశం పెట్టించారని సీఎం చంద్రబాబు వివరించారు. హైదరాబాద్ నుంచి మద్యం సేవిస్తూ వచ్చి ప్రమాదంలో పాస్టర్ మరణిస్తే.. ఆ ఘటనను కూడా హత్య కింద చిత్రీకరించే ప్రయత్నం చేశారని ఆయన గుర్తు చేశారు. ఇలా ప్రతీ అంశంలోనూ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారంటూ వైసీపీ అగ్రనేతల వైఖరిపై సీఎం చంద్రబాబు నిప్పులు చెరిగారు.నెల్లూరు ఒకప్పుడు ప్రశాంతమైన నగరమని.. కానీ ప్రస్తుతం ఆ నగరంలో లేడీ డాన్‌లు తయారయ్యారని విమర్శించారు. వారు హత్యలు చేస్తున్నారు.. గంజాయి డాన్‌లుగా మారారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎలాంటి సమస్య ఉండేది కాదని.. ప్రజలకు ఈ విషయాలన్నీ తెలియాలనే ఉద్దేశంతో అన్నీ చేస్తున్నామన్నారు. రాష్ట్ర విభజన తరువాత టీడీపీ అయిదేళ్ళు అధికారంలో ఉందన్నారు. ఇక్కడ సరాసరి జీఎస్టీ 13.5 శాతం సాధించామని. కేంద్ర జీఎస్డీపీ కన్నా ఎక్కువ సాధించామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక 12.02 శాతం వృద్ధి సాధించామని. ఆల్ ఇండియా లెవల్‌లో 9.8 శాతంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.కాగా.. 2025–26 తొలి అర్ధ సంవత్సరం (ఏప్రిల్ నుంచి సెప్టెంబర్)... అలాగే 2వ త్రైమాసికం (జూలై నుంచి సెప్టెంబర్) ఫలితాలను సీఎం విడుదల చేశారు. స్థిర ధరల వద్ద నమోదైన ఆర్థిక వృద్ధి, రాష్ట్ర స్థూల ఉత్పత్తి, గ్రాస్ వాల్యూ అడిషన్, వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలు నమోదు చేసిన వృద్ధి గణాంకాలు ముఖ్యమంత్రి విడుదల చేశారు.

# ఎన్టీఆర్ సర్కిల్‌కు వాజ్‌పేయి పేరు టీడీపీ అభ్యంతరం




**కృష్ణాజిల్లా, మచిలీపట్నం డిసెంబరు 8 :** మచిలీపట్నంలో ఎన్టీఆర్ సర్కిల్ వివాదాస్పదంగా మారింది. గత రెండు రోజుల క్రితం హౌసింగ్ బోర్డు రింగ్‌కు దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి సర్కిల్ అని నామకరణం చేసి ప్లెక్సీలు ఏర్పాటు చేశారు బీజేపీ నేతలు. సోమవారం అదే రింగ్‌లో వాజ్‌పేయి విగ్రహా శంకుస్థాపనకు సిద్ధమయ్యారు బీజేపీ నేతలు. ఈ క్రమంలోనే వాజ్‌పేయి పేరు పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు తెలుగుదేశం నేతలు.ఈ నేపథ్యంలోనే హౌసింగ్ బోర్డు రింగ్‌లో కూర్చుని నిరసన తెలిపారు అర్బన్ బ్యాంక్ చైర్మన్ దిలీప్ కుమార్. గతంలోనే హౌసింగ్ బోర్డు రింగ్ సెంటర్‌ను ఎన్టీఆర్ సర్కిల్‌గా నామకరణ చేస్తూ మున్సిపాల్టీలో తీర్మానం చేసిన విషయం తెలిసిందే. ఎన్టీఆర్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని మున్సిపాల్టీలో తీర్మానం చేసింది అప్పటి పాలకవర్గం. ఎన్టీఆర్ సర్కిల్‌గా ఉన్న ఈ సెంటర్‌ను.. వాజ్‌పేయి సర్కిల్‌గా ఎలా పెడతారని ప్రశ్నిస్తున్నారు టీడీపీ నేతలు. వాజ్‌పేయీ సర్కిల్‌గా పెట్టవద్దని తెలుగు తమ్ముళ్ల ఆందోళనకు దిగారు. ఇదే క్రమంలో హౌసింగ్ బోర్డ్ రింగ్‌కు వచ్చి బీజేపీ నేతలు కూడా పోటా పోటీగా నిరసన తెలిపారు. ఇప్పుడు ఈ వివాదం మచిలీపట్నంలో చర్చనీయాంశంగా మారింది.

# సొంత ఇలాకాలో జగన్‌కు గట్టి ఎదురుదెబ్బ



**కడప, డిసెంబర్ 8:** ఏపీలో అధికారం కోల్పోయినప్పటి నుంచి వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. కేవలం 11 సీట్లతో ఘోర ఓటమిని చవిచూసిన జగన్‌కు.. పార్టీ నేతలు కూడా కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాత ముఖ్య నేతల నుంచి కిందస్థాయి శ్రేణులు అందరూ కూడా పార్టీని వీడుతున్నారు. ఓటమి మొదలు జగన్‌కు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. తాజాగా సొంత ఇలాకాలో జగన్‌కు ఆ పార్టీ నేతలు భారీ షాక్ ఇచ్చారు. పులివెందులలో వైసీపీ నుంచి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి.వేంపల్లి పట్టణంలో పలువురు నేతలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. (సోమవారం) పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి సమక్షంలో కొంతమంది వైసీపీ శ్రేణులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ బీటెక్ రవి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యం కారణంగా ఆగిపోయిన పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. చంద్రబాబు నాయుడు పాలన చూసి పులివెందుల వైసీపీ నేతలు పార్టీలో చేరుతున్నారని బీటెక్ రవి వెల్లడించారు.

# వర్సిటీలో విద్యార్థినిపై లైంగిక దాడి కేసులో ఎవరిని ఉపేక్షించం



**తిరుపతి :** తిరుపతి సంస్కృత వర్సిటీలో విద్యార్థిని పై లైంగిక దాడి పట్ల ఏపీ హోం మంత్రి వంగలపుడి అనిత( స్పందించారు. బాధిత విద్యార్థికి న్యాయం చేస్తామని, కేసులో ఎవరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. మహిళల రక్షణే తమ ప్రథమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను తిరుపతి ఎస్పీ, పోలీసు ఉన్నతాధికారుల నుంచి అడిగి తెలుసుకున్నానని, బాధితురాలి నుంచి పోలీసులు వెంటనే ఫిర్యాదు తీసుకున్నారని వెల్లడించారు. కేసును తిరుపతి ఎస్పీ వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారని వివరించారు. పూర్తిస్థాయి విచారణ కోసం పోలీసుల బృందం ఒడిశాకు వెళ్లిందని తెలిపారు.తిరుపతి నేషనల్ సంస్కృత యూనివర్సిటీలో ఒడిశాకు చెందిన యువతి బీఎడ్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఆ యువతిపై అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మణ్ కుమార్ (లైంగికంగా వేధింపులకు గురి చేసి, శారీరక సంబంధం పెట్టుకుని గరవేతిని చేశాడు. లక్ష్మణ్ కుమార్ లైంగిక దాడికి పాల్పడ గా ఆ దృశ్యాలను మరో అసిస్టెంట్ ప్రొఫెసర్ శేఖర్ రెడ్డి మొబైల్ ఫోన్లో చిత్రీకరించాడు.ఆ తర్వాత ఇద్దరూ ఆ విద్యార్థినిని బ్లాక్ మెయిల్ చేయగా.. వేధింపులు తాళలేక బాధిత విద్యార్థిని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కృష?మూర్తికి ఫిర్యాదు చేయడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. వీసీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టి ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్ల సెల్‌ఫోన్లను సీజ్ చేశారు . ఈ ఘటన జరిగిన తర్వాత బాధితు రాలు ఒడిషాకు వెళ్లిపోగా ప్రభుత్వం అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మన్‌కుమార్‌ను విధుల నుంచి తొలగించింది.

# ఎమ్మెల్యే మాధవి ప్రోటోకాల్ అంశం ప్రివిలేజ్ కమిటీ ఏం తేల్చిందంటే



**అమరావతి, డిసెంబర్ 8:** అసెంబ్లీ కమిటీ హాల్‌లో ప్రివిలేజ్ కమిటీ (సోమవారం) భేటీ అయ్యింది. ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్ పితాని సత్యనారాయణ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి విషయంలో ప్రోటోకాల్ పాటించడంలో నిర్లక్ష్యంపై కమిటీ విచారించింది. రిమ్స్‌లో క్యాథ్లాబ్ ప్రారంభోత్సవ శిలా ఫలకంలో ఎమ్మెల్యే పేరు లేకపోవడంపై చర్చ జరిగింది. ఈ వ్యవహారానికి సంబంధించి అప్పటి మెడికల్ సూపరింటెండెంట్, డీఆర్వోను కమిటీ ప్రశ్నించింది. గత వాయిదాకు ఇరువురు హాజరుకాకపోవటంపై తీవ్రంగా మందలించింది. ప్రభుత్వం మారిందనే స్పృహ లేకుండా పనిచేస్తున్నారా అని కమిటీ మండిపడింది.తీరు మారకుండా ఎమ్మెల్యేల పట్ల అగౌరవంగా ఉంటున్నారని కమిటీకి మాధవీ రెడ్డి ఫిర్యాదు చేశారు. జరిగిన తప్పును అంగీకరించి కమిటీకి నాటి సూపరింటెండెంట్ క్షమాపణలు చెప్పారు. తప్పు పునరావృతం కాకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. అయితే ఈ వ్యవహారంపై పొంతన లేని సమాధానాలు చెప్పిన నాటి డీఆర్వోపై కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మరోసారి విచారణకు రావాలని ఇరువురునీ ఆదేశించింది. అలాగే 2019–24 మధ్య ఎమ్మెల్యేగా తనకు జరిగిన ప్రోటోకాల్ ఉల్లంఘనలపై జోగేశ్వరరావు ఇచ్చిన ఐదు ఫిర్యాదులపైనా కమిటీ చర్చించింది. ఐదు ఫిర్యాదులపై నాటి అసెంబ్లీ సిబ్బంది నోటీసులు కూడా పంపకపోవటంపై కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. నాటి ప్రభుత్వ పెద్దల ఒత్తిడికి తలొగ్గే ప్రోటోకాల్ పాటించలేకపోయామని అధికారులు వివరణ ఇచ్చారు. కమిటీని క్షమాపణలు కోరి, తప్పు పునరావృతం కాకుండా చూసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

# ఏకంగా హవాలా డబ్బునే ఎత్తుకెళ్లిన దుండగులు




**శ్రీ సత్య సాయి జిల్లా, డిసెంబర్ 8:** సూరత్ నుంచి బెంగుళూరు తరలిస్తున్న హవాలా డబ్బునే ఎత్తుకెళ్లిపోయారు దుండగులు. జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. సూరత్ నుంచి ఇద్దరు వ్యక్తులు నాలుగు కోట్ల 20 లక్షల రూపాయలను బెంగళూరుకు తరలిస్తున్నారు. అయితే హవాలా డబ్బు తరలిస్తున్న ఇన్నోవా కారును దుండగులు అడ్డగించారు. డబ్బును తరలిస్తున్న కారును.. మరో నాలుగు కార్లతో వెంబడించిన దుండగులు.. పెనుకొండ దగ్గర కారును అడ్డగించారు. ఆపై కారుతో సహా సూరత్ నుంచి వచ్చిన వ్యక్తులను కిడ్నాప్ చేశారు.అనంతరం ఓ చోట కారు ఆపి మూడు కోట్ల రూపాయలు దుండగులు ఎత్తుకెళ్లారు. అయితే కారు సీటు కింద ప్రత్యేక అరలలో ఉన్న కోటి 20 లక్షల రూపాయలను తీసుకెళ్లటం కుదరక అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా.. బెంగళూరు జాతీయ రహదారిపై హవాలా డబ్బు తరలిస్తున్న కారును దుండగులు అడ్డగించిన దృశ్యాలు వెనుక వస్తున్న కారు డాష్ కెమెరాలో రికార్డు అయ్యాయి. ఈ క్రమంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన కారు యజమాని ఈ విషయాన్ని పెనుకొండ దగ్గర చెక్‌పోస్ట్‌లో ఓసీఐకు తెలియజేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఇచ్చిన సమాచారంతో గాలిస్తుండగా... సూరత్ నుంచి డబ్బు తరలిస్తున్న ఇన్నోవా కారు పోలీసుల కంటబడింది. వెంటనే వారిని పట్టుకుని నిలదీశారు. అసలు విషయాన్ని సూరత్ నుంచి వచ్చిన వ్యక్తులు.. పోలీసులకు తెలిపారు.తమను నాలుగు కార్లలో వచ్చిన కొంతమంది దుండగులు కిడ్నాప్ చేసి... మూడు కోట్లు ఎత్తుకెళ్లినట్లు చెప్పారు. అయితే కారు సీటు కింద హవాలా డబ్బు తరలించేందుకు ప్రత్యేక అరలు ఏర్పాట్లు చేసుకున్న దృశ్యాలు చూసి పోలీసులు షాక్ అయ్యారు. ఆపై ప్రత్యేక అరలో దాచిన కోటి 20 లక్షల రూపాయలను పెనుకొండ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మూడు కోట్లతో నాలుగు కార్లలో పరారైన దుండగుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# ఏపీలో ఫ్లవర్ ఎక్స్‌పో ఆకట్టుకుంటున్న ప్రత్యేక మొక్కల ప్రదర్శన

**విజయవాడ, డిసెంబరు 8 :** రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఫ్లవర్ ఎక్స్‌పో డిసెంబరు 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఫ్లవర్ ఎక్స్‌పోకు పలు ప్రపంచ దేశాల నుంచి కూడా మొక్కలను తీసుకువచ్చి ప్రదర్శించారు. విజయవాడ వాసులు ఈ ఎక్స్‌పోను సందర్శించి తమకు కావాల్సిన మొక్కలను కొనుగోలు చేశారు. పలువురు అందమైన మొక్కలతో సెల్ఫీలు దిగి సందడి చేశారు. నాలుగు రోజుల పాటు నగర వాసులను అలరించింది ఈ ఫ్లవర్ ఫ్లవర్ ఎక్స్‌పో. ఈ ప్రదర్శనలో దేశా, విదేశాలకు చెందిన మొక్కలు ఎంతో స్పెషల్‌గా నిలిచాయి. బోన్సాయ్ మొక్కలు ఈ ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.ఫ్లవర్ ఎక్స్‌పోలో 90 స్టాల్స్ ఏర్పాటు చేశాం: ఉషారాణిఈ మేరకు రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్వాహకులు ఉషారాణి మీడియాతో మాట్లాడారు. సిద్ధార్థ్ హోటల్ మేనేజ్‌మెంట్ ఆవరణలో ఫ్లవర్ ఎక్స్‌పో ఏర్పాటు చేశామని తెలిపారు. సుమారు 90 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. నగరవాసులు భారీ సంఖ్యలో ఫ్లవర్ ఎక్స్‌పోకు వచ్చారని తెలిపారు. మొక్కలు, వాటిని పెంచటానికి అవసరమైన సామగ్రిని కూడా ఇక్కడ అమ్ముతున్నట్లు తెలిపారు.ఫ్లవర్ ఎక్స్‌పో ఇతర దేశాల మొక్కల ప్రదర్శన: రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు పద్మశ్రీఫ్లవర్ ఎక్స్‌పోలో వివిధ రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర దేశాల నుంచి కూడా వచ్చిన మొక్కల ప్రదర్శన జరిగిందని రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు పద్మశ్రీ తెలిపారు. ఈ రోజుతో ఈ ప్రదర్శన ముగుస్తుందని చెప్పుకొచ్చారు. ఫ్లవర్ ఎక్స్‌పోలో నగర వాసులు పలు రకాల మొక్కలు కొనుగోలు చేశారని పేర్కొన్నారు.

# ఇసుక స్కాం కేసు సుప్రీంలో కీలక పరిణామం



**న్యూఢిల్లీ, డిసెంబర్ 8:** మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో జరిగిన ఇసుక కుంభకోణం కేసుకు సంబంధించి సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎన్జీటీ విధించిన రూ.18 కోట్ల జరిమానాపై జేపీ వెంచర్స్ ఈరోజు (సోమవారం) సుప్రీంలో ఐఏ దాఖలు చేసింది. ఎన్జీటీ విధించిన జరిమానాను తాము చెల్లించాల్సిన అవసరం లేదంటూ సుప్రీంలో జేపీ వెంచర్స్ వాదనలు వినిపించింది. ఇసుక తవ్వకాలకు పర్యావరణ అనుమతులు తీసుకున్నది ప్రభుత్వమే కాబట్టి తాము జరిమానా ఎందుకు చెల్లించాలని వాదించింది.కాగా.. చిత్తూరు జిల్లాలోని ఆరణీయార్ నదీ పరీవాహక ప్రాంతాల్లో బి–2 కేటగిరీలో 18 రీచ్‌లలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపినందుకు జేపీ వెంచర్స్‌కు ఎన్జీటీ రూ.18కోట్లు జరిమానా విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎన్జీటీ తీర్పుపై సుప్రీంను జేపీ వెంచర్స్ ఆశ్రయించింది. ఎన్జీటీ విధించిన జరిమానాను సుప్రీంకోర్టులో డిపాజిట్ చేయాలని జేపీ వెంచర్స్‌కు ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అయితే సుప్రీం ఆదేశాలలో సవరణ కోరుతూ తాజాగా జేపీ వెంచర్స్ ఐఏను దాఖలు చేసింది.ఈసీలు ప్రభుత్వమే తీసుకుందని, తాము తవ్వకాలు మాత్రమే చేపట్టినందున జరిమానా ప్రభుత్వమే చెల్లించాలని జేపీ వెంచర్స్ సుప్రీంకు తెలియజేసింది. ఇప్పటి వరకూ ఈ వాదనను ఎక్కడా వినిపించకుండా కొత్తగా తెరపైకి జేపీ వెంచర్స్ తీసుకొచ్చింది. జేపీ వెంచర్స్ వాదనలకు సమాధానం ఇవ్వాలని ఏపీ ప్రభుత్వానికి సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి సుప్రీం కోర్టు వాయిదా వేసింది.

# ఒక వ్యక్తినే టార్గెట్ చేయడం పద్ధతి కాదు: రవిశాస్త్రి



సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌ను 2-1 తేడాతో టీమిండియా సొంతం చేసుకుంది. టెస్టు సిరీస్‌లో మాత్రం క్లీన్‌స్వీప్ అయింది. ఈ ఓటమిపై రకరకాల విమర్శలు ఇప్పటికీ వస్తూనే ఉన్నాయి. కొంతమంది ఓటమికి కారణమని హెడ్ కోచ్ గంభీర్ నిర్ణయాలని.. అతడిని పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో క్రికెట్ దిగ్గజం రవిశాస్త్రి ఈ విషయంపై కీలక వ్యాఖ్యలు చేశారు.'ఇలాంటి ఫలితాలు వచ్చినప్పుడు ఆటగాళ్లది కూడా బాధ్యతే అని గుర్తించాలి. కేవలం ఒక వ్యక్తిని టార్గెట్ చేయడం పద్ధతి కాదు. నా విషయంలోనూ ఇలాగే జరిగింది. అందుకే నేను ఆ అనుభవంతో మాట్లాడుతున్నా. అందుకే ఓటమికి ఆటగాళ్లు కూడా బాధ్యత తీసుకోవాలి. వైఫల్యాన్ని వారు కూడా అంగీకరించాలి. టీమ్ మేనేజ్‌మెంట్ నుంచి ఆటగాళ్ల వరకు ఒక్కరిని మాత్రమే బాధ్యులను చేయకూడదు. సౌతాఫ్రికా.. భారత్‌ను ఓడించింది.. అంతే కానీ ఏ ఒక్క సౌతాఫ్రికా ఆటగాడు భారత్‌ను ఓడించలేదు. దక్షిణాఫ్రికా జట్టు బాగా ఆడింది. మనం ఆడామా?' అని రవిశాస్త్రి ప్రశ్నించాడు.భారత గడ్డపై సౌతాఫ్రికా దాదాపు 25 ఏళ్ల తర్వాత టెస్ట్ సిరీస్ నెగ్గింది. 1999-2000 సంవత్సరంలో సౌతాఫ్రికా జట్టు రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. అప్పుడు కూడా టీమిండియా.. ప్రొటీస్ చేతిలో వైట్ వాష్ అయింది. అయితే గంభీర్( ప్రధాన కోచ్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మిశ్రమ ఫలితాలు వస్తున్నాయి. సొంతగడ్డపై టీమిండియా.. న్యూజిలాండ్, సౌతాఫ్రికా చేతిలో వైట్ వాష్ అయింది. ఆసీస్ టూర్‌లో సిరీస్ కోల్పోయింది. ఇంగ్లండ్ సిరీస్‌ను సమం చేసుకుంది. అయితే వైట్‌బాల్ క్రికెట్‌లో మాత్రం టీమిండియా మంచి ప్రదర్శనలే చేస్తుంది.

# 87 ఏళ్ల రికార్డు జాబితాలో ఒకే ఒక్క భారత ప్లేయర్

టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఎన్నో రికార్డులు బ్రేక్ అవుతున్నా.. 87 ఏళ్ల నుంచి ఓ అరుదైన రికార్డును ఎవ్వరూ బద్దలు కొట్టలేకపోయారు. ఆస్ట్రేలియా దిగ్గజం డాన్ బ్రాడ్‌మాన్ నెలకొల్పిన ఈ రికార్డుకు సమీపంలోకి వచ్చింది ఒకే ఒక్క భారత ప్లేయర్. అతడే ప్రస్తుతం టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్. సచిన్, రాహుల్ ద్రవిడ్, సునీల్ గావస్కర్ వంటి దిగ్గజాలు కూడా ఈ రికార్డును అందుకోలేకపోయారు.ఆ రికార్డు ఏంటంటే..?టెస్టు క్రికెట్‌లో వరుసగా ఆరు మ్యాచుల్లో సెంచరీలు చేసిన ఏకైక ప్లేయర్ ఆస్ట్రేలియా లెజెండరీ బ్యాటర్ డాన్ బ్రాడ్‌మాన్. 1937 జనవరి 1న ఇంగ్లండ్‌పై మొదలైన సెంచరీల ప్రవాహం.. 1938 జులై 22 వరకు కొనసాగింది. ఈ 87 ఏళ్లలో మరే ఇతర బ్యాటర్ కూడా వరుసగా ఆరు మ్యాచుల్లో సెంచరీలు చేయలేకపోయారు. అయితే ఈ అరుదైన ఘనతకు అత్యంత చేరువలోకి వచ్చిన ఏకైక భారత ప్లేయర్ గౌతమ్ గంభీర్. 2009-2010 మధ్య కాలంలో గంభీర్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నారు. వరుసగా 5 టెస్టు మ్యాచుల్లో 5 సెంచరీలు చేశాడు. న్యూజిలాండ్, శ్రీలంక జట్లపై ఈ ఘనత సాధించాడు. కాగా ప్రపంచ వ్యాప్తంగా గంభీర్‌తో పాటు జాక్వెస్ కల్లిస్(సౌతాఫ్రికా), మహ్మద్ యూసుఫ్(పాకిస్తాన్) కూడా వరుసగా 5 మ్యాచుల్లో సెంచరీలు చేశారు.



# పరుగుల వేటలో రికార్డు వన్డే క్రికెట్‌లో అత్యధిక సింగిల్స్ తీసిన టాప్-5 బ్యాట్స్‌మెన్ వీళ్లే




భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను భారత్ 2-1తో గెలుచుకుంది. ఈ సిరీస్‌లో స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఆటతీరు అద్భుతంగా ఉంది. వన్డే క్రికెట్‌లో పరుగులను వేగంగా పెంచడానికి సింగిల్స్ ద్వారా స్ట్రైక్ రొటేట్ చేయడం చాలా ముఖ్యం. ఎందుకంటే వన్డే ఫార్మాట్‌లో బ్యాట్స్‌మెన్ తమ కెరీర్‌లో దాదాపు మూడింట ఒక వంతు కంటే ఎక్కువ పరుగులను సింగిల్స్ తీయడం ద్వారానే సాధించారు. కోహ్లీ వంటి ఆటగాళ్లు సింగిల్స్‌తో తమ ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లడానికి ఇష్టపడతారు. అయితే ఆశ్చర్యకరంగా ఈ టాప్-5 జాబితాలో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరు లేదు. వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక సింగిల్స్ తీసుకున్న టాప్-5 బ్యాట్స్‌మెన్ల వివరాలు ఇక్కడ ఉన్నాయి.

**1. విరాట్ కోహ్లీ (భారత్)**

టీమిండియా స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక సింగిల్స్ తీసిన ఆటగాడిగా అగ్రస్థానంలో ఉన్నాడు. అతని అద్భుతమైన ఫిట్‌నెస్ కారణంగా వికెట్ల మధ్య వేగంగా పరుగెత్తడం, స్ట్రైక్ రొటేట్ చేయడం కోహ్లీ ప్రత్యేకత. కోహ్లీ ఇప్పటివరకు 294 ఇన్నింగ్స్‌లలో 59.15 సగటుతో 14,492 పరుగులు సాధించాడు. వీటిలో కోహ్లీ ఏకంగా 5,992 సింగిల్స్‌ను పూర్తి చేశాడు.తద్వారా సింగిల్స్ ద్వారానే దాదాపు ఆరు వేల పరుగులు సాధించిన అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు.

**2. కుమార్ సంగక్కర (శ్రీలంక)**

ఈ జాబితాలో రెండో స్థానంలో శ్రీలంక మాజీ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ కుమార్ సంగక్కర ఉన్నాడు. తన కెరీర్ పొడవునా స్థిరమైన ఆటతీరును ప్రదర్శించిన సంగక్కర, అత్యధిక సింగిల్స్ తీసిన ఆటగాళ్లలో ఒకరిగా నిలిచాడు. సంగక్కర తన 358 ఇన్నింగ్స్‌లలో 44.56 సగటుతో మొత్తం 13,681 పరుగులు సాధించాడు. ఇందులో ఆయన ఖాతాలో 5,503 సింగిల్స్ ఉన్నాయి.

**3. మహేళ జయవర్ధనే (శ్రీలంక)**

శ్రీలంక మాజీ కెప్టెన్ మహేళ జయవర్ధనే ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. మైదానంలో నిలకడగా పరుగులు రాబట్టే జయవర్ధనే, సింగిల్స్ తీసుకోవడంలోనూ ముందున్నాడు. జయవర్ధనే 357 ఇన్నింగ్స్‌లలో 36.07 సగటుతో 11,112 పరుగులు చేయగా, అందులో 4,789 సింగిల్స్ ఉన్నాయి. ఈ విధంగా టాప్-3 జాబితాలో ఇద్దరు శ్రీలంక దిగ్గజాలు ఉండటం విశేషం.

**4. మహేంద్ర సింగ్ ధోని (భారత్)**

టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని ఈ జాబితాలో నాలుగో స్థానంలో ఉన్నాడు. ధోని అద్భుతమైన రన్నింగ్ స్కిల్స్, మ్యాచ్‌ను ఫినిష్ చేయడంలో అతని నైపుణ్యం సింగిల్స్ రికార్డులో కూడా ప్రతిబింబిస్తుంది. ధోని తన 297 ఇన్నింగ్స్‌లలో 51.54 సగటుతో 10,773 పరుగులు సాధించాడు. వీటిలో ధోని తీసిన సింగిల్స్ సంఖ్య 4,470.

**5. రికీ పాంటింగ్ (ఆస్ట్రేలియా)**

ఆస్ట్రేలియా అత్యంత విజయవంతమైన మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ ఈ టాప్-5 జాబితాను పూర్తి చేశాడు. పాంటింగ్ తన 281 ఇన్నింగ్స్‌లలో 44.17 సగటుతో 10,690 పరుగులు చేయగా, అందులో 3,916 సింగిల్స్ తీశాడు. జట్టుకు సుదీర్ఘకాలం నాయకత్వం వహించిన పాంటింగ్, ఇన్నింగ్స్‌ను నిర్మించడంలో సింగిల్స్‌కు ఎంత ప్రాధాన్యత ఇచ్చేవారో ఈ రికార్డు నిరూపిస్తుంది.

# భారతదేశంలో నోట్లను రద్దు చేసే నిర్ణయం ఎవరు తీసుకుంటారు



ఏ దేశానికైనా డీమోనిటైజేషన్ ఒక పెద్ద నిర్ణయం. కానీ ఈ నిర్ణయం తీసుకోవడానికి ఎవరు బాధ్యత వహిస్తారో మీకు తెలుసా? మన భారతదేశంలో చూస్తే ఇటీవల కొన్ని పెద్ద నోట్లు రద్దయిన విషయం తెలిసిందే. మరి ఈ నోట్లను ఎవరు రద్దు చేస్తారు? నోట్లను రద్దు చేసే నిర్ణయం ఎవరికి ఉంటుంది..? పూర్తి వివరాలు తెలుసుకుందాం.నోట్ల రద్దు:పాత కరెన్సీ నోట్లను ఉపసంహరించుకోవడం, కొత్త నోట్లను ప్రవేశపెట్టడం అనేది ఏ దేశం అయినా తీసుకోగల అతిపెద్ద ఆర్థిక నిర్ణయాలలో ఒకటి. కానీ భారతదేశంలో ఇంత ముఖ్యమైన నిర్ణయం ఎవరు తీసుకుంటారనే ప్రశ్న తలెత్తుతుంది? నోట్ల రద్దు వెనుక అనుసరించిన ప్రక్రియ ఏమిటి?భారతదేశంలో కరెన్సీ నోట్లను రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?:రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరెన్సీని జారీ చేసి నియంత్రిస్తుండగా, నోట్లను రద్దు చేసే అంతిమ అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది. రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 ప్రకారం.. ప్రభుత్వం చట్టబద్ధమైన కరెన్సీగా ఉన్న ఏదైనా కరెన్సీని రద్దు చేయవచ్చు. నవంబర్ 8, 2016న ఇదే జరిగింది. రూ.500, రూ.1000 నోట్లను రాత్రికి రాత్రే రద్దు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే.

ఈ మొత్తం ప్రక్రియలో ఆర్‌బిఐ కూడా కీలక పాత్ర పోషిస్తుంది. దేశ ద్రవ్య అధికారంగా, ఇది ప్రభుత్వానికి సాంకేతిక, ఆర్థిక, కార్యాచరణ ఇన్‌పుట్‌లను అందిస్తుంది. కొత్త నోట్లు చెలామణికి సిద్ధంగా ఉన్నాయని ఆర్‌బిఐ నిర్ధారిస్తుంది. భద్రతా లక్షణాలను అంచనా వేస్తుంది. అలాగే పాత నోట్లను ఉపసంహరించుకోవడం, కొత్త నోట్లను జారీ చేయడం వంటి ప్రధాన లాజిస్టిక్‌లను అమలు చేయడంలో సహాయపడుతుంది. ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది. అలాగే వ్యవస్థ సజావుగా నడుస్తుందని ఆర్‌బిఐ నిర్ధారిస్తుంది.డీమోనిటైజేషన్ ప్రక్రియ ఎలా పనిచేస్తుంది?:2016 డీమోనిటైజేషన్ ప్రక్రియ. ఈ ప్రక్రియ స్పష్టమైన నివేదికను అందిస్తుంది. నల్లధనాన్ని అరికట్టడం, నకిలీ నోట్ల ప్రసరణను ఆపడం లేదా అక్రమ రుణాలను అరికట్టడం వంటి నిర్దిష్ట లక్ష్యాలను సాధించడానికి కేంద్ర ప్రభుత్వం ఒక విధాన నిర్ణయంతో ప్రారంభమవుతుంది. నిర్ణయం తీసుకున్న తర్వాత కొత్త కరెన్సీ సరఫరాను అంచనా వేయడానికి, డిజైన్‌ను మెరుగుపరచడానికి, మెరుగైన భద్రతా లక్షణాలను పరీక్షించడానికి ఆర్‌బిఐ ఆర్‌బిఐతో కలిసి పనిచేస్తుంది.ఆ తరువాత ప్రభుత్వం ఆర్బీఐ చట్టంలోని నిబంధనల ప్రకారం.. అధికారిక నోటిఫికేషన్ జారీ చేస్తుంది. ఈ నోటిఫికేషన్ ఒక నిర్దిష్ట తేదీ నుండి పాత నోట్లను చెల్లదని అధికారికంగా ప్రకటిస్తుంది. ఆ తర్వాత అవి చట్టబద్ధంగా చెల్లవు. నోట్ల రద్దు ప్రకటించిన వెంటనే అమలు దశ ప్రారంభమవుతుంది. ఆర్బీఐ బ్యాంకులకు కొత్త కరెన్సీ నోట్లను సరఫరా చేస్తుంది. అదనంగా ఆర్బీఐ నగదు ప్రవాహాన్ని నిర్వహిస్తుంది. నోట్ల రద్దు చేసిన నోట్ల మార్పిడి లేదా డిపాజిట్ కోసం మార్గదర్శకాలను నిర్దేశిస్తుంది. కొత్త నోట్లు చెలామణిలోకి ఎలా వస్తాయి?:పాత నోట్ల ఉపసంహరణతో ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యతను కొనసాగిం చడానికి కొత్త నోట్లను ప్రవేశపెట్టడం చాలా ముఖ్యం అవుతుంది. ఆర్‌బిఐ కొత్త డిజైన్ల నోట్లను జారీ చేస్తుంది. ఈ కొత్త నోట్లు బ్యాంకులు, ఎటిఎంలు, నగదు పంపిణీ పాయింట్ల ద్వారా ఆర్థిక వ్యవస్థలోకి ప్రవేశిస్తాయి.

# రోజుకు రూ.222 ఆదాతో చేతికి రూ.11 లక్షలు




పోస్టాఫీసులు అంటే కేవలం ఉత్తరాలు మాత్రమే కాదు.. అద్భుతమైన సేవింగ్ స్కీమ్స్‌కు నిలయం. ఈ మధ్య చాలా మంది పోస్టాఫీస్ పథకాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ప్రభుత్వం హామీ, రిస్క్ లేకుండా మంచి ఆదాయం ఉండడమే దీనికి కారణం. అటువంటి సూపర్ స్కీమ్స్‌లో ఒకటి పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ పథకం. ఈ పథకంలో రోజుకు కేవలం రూ.222 పెట్టుబడి పెట్టడం ద్వారా 10 ఏళ్లలోనే ఏకంగా రూ.11 లక్షలకు పైగా నిధిని సృష్టించే అవకాశం ఉంది. ఈ పథకంలో మీ డబ్బు పూర్తిగా సురక్షితంగా ఉంటుంది.పోస్టాఫీస్ ఆర్‌డి పథకంలో మీరు ప్రతి నెలా ఒక స్థిర మొత్తాన్ని డిపాజిట్ చేయాలి. ఉదాహరణకు.. మీరు రోజుకు రూ.222 ఆదా చేస్తే అది నెలకు రూ.6,660 అవుతుంది. 5 ఏళ్లలో మీరు మొత్తం రూ.3,99,600 జమ చేస్తారు. ఈ మొత్తం ప్రస్తుతం 6.7శాతం వార్షిక వడ్డీని సంపాదిస్తుంది. వడ్డీని ప్రతి మూడు నెలలకు లెక్కించి, ప్రిన్సిపల్ బ్యాలెన్స్‌కు జోడిస్తారు (చక్రవడ్డీ).పోస్టాఫీస్ ఆర్‌డి పథకంలో మీరు ప్రతి నెలా ఒక స్థిర మొత్తాన్ని డిపాజిట్ చేయాలి. ఉదాహరణకు.. మీరు రోజుకు రూ.222 ఆదా చేస్తే అది నెలకు రూ.6,660 అవుతుంది. 5 ఏళ్లలో మీరు మొత్తం రూ.3,99,600 జమ చేస్తారు. ఈ మొత్తం ప్రస్తుతం 6.7శాతం వార్షిక వడ్డీని సంపాదిస్తుంది. వడ్డీని ప్రతి మూడు నెలలకు లెక్కించి, ప్రిన్సిపల్ బ్యాలెన్స్‌కు జోడిస్తారు (చక్రవడ్డీ).5 ఏళ్ల తర్వాత మీకు వడ్డీతో కలిపి రూ.4,75,297 లభిస్తుంది. మీరు ఈ పెట్టుబడిని మరో 5 సంవత్సరాలు కొనసాగిస్తే మీ మొత్తం డిపాజిట్ రూ.7,99,200 అవుతుంది. 10 సంవత్సరాల తర్వాత మీకు లభించే మొత్తం ఆదాయం రూ.11,37,891 వరకు ఉంటుంది. ఈ విధంగా ప్రతిరోజూ చిన్న పొదుపుల నుండి ఇంత పెద్ద నిధిని సృష్టించవచ్చు.5 ఏళ్ల తర్వాత మీకు వడ్డీతో కలిపి రూ.4,75,297 లభిస్తుంది. మీరు ఈ పెట్టుబడిని మరో 5 సంవత్సరాలు కొనసాగిస్తే మీ మొత్తం డిపాజిట్ రూ.7,99,200 అవుతుంది. 10 సంవత్సరాల తర్వాత మీకు లభించే మొత్తం ఆదాయం రూ.11,37,891 వరకు ఉంటుంది. ఈ విధంగా ప్రతిరోజూ చిన్న పొదుపుల నుండి ఇంత పెద్ద నిధిని సృష్టించవచ్చు.ఈ పథకాన్ని ప్రారంభించడానికి మీకు ఎక్కువ డబ్బు అవసరం లేదు. మీరు నెలకు కేవలం రూ.100 తో కూడా ఖాతాను తెరవవచ్చు. చిన్నవారు, వృద్ధులు లేదా వారి పిల్లల తల్లిదండ్రులు సహా ఎవరైనా ఈ పథకంలో చేరడానికి అర్హులు. మీరు ఈ ఖాతాను వ్యక్తిగతంగా లేదా సంయుక్తంగా కూడా ఓపెన్ చేయవచ్చు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడేలా నామినీ వెసులుబాటు కూడా ఉంది.ఈ పథకాన్ని ప్రారంభించడానికి మీకు ఎక్కువ డబ్బు అవసరం లేదు. మీరు నెలకు కేవలం రూ.100 తో కూడా ఖాతాను తెరవవచ్చు. చిన్నవారు, వృద్ధులు లేదా వారి పిల్లల తల్లిదండ్రులు సహా ఎవరైనా ఈ పథకంలో చేరడానికి అర్హులు. మీరు ఈ ఖాతాను వ్యక్తిగతంగా లేదా సంయుక్తంగా కూడా ఓపెన్ చేయవచ్చు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడేలా నామినీ వెసులుబాటు కూడా ఉంది.మీకు ముందుగానే డబ్బు అవసరమైతే, పథకంలో చేరిన 3 సంవత్సరాల తర్వాత మీరు ఖాతాను మూసివేయవచ్చు. అలాగే మీరు ఒక సంవత్సరం పాటు నిరంతరం డిపాజిట్ చేస్తే మీ డిపాజిట్‌లో 50శాతం వరకు రుణం పొందవచ్చు. ఈ రుణంపై వడ్డీ కేవలం 2శాతం మాత్రమే ఉంటుంది. ఇది అవసరమైన సమయాల్లో చాలా ఉపయోగకరంగా ఉంటుంది.మీకు ముందుగానే డబ్బు అవసరమైతే, పథకంలో చేరిన 3 సంవత్సరాల తర్వాత మీరు ఖాతాను మూసివేయవచ్చు. అలాగే మీరు ఒక సంవత్సరం పాటు నిరంతరం డిపాజిట్ చేస్తే మీ డిపాజిట్‌లో 50శాతం వరకు రుణం పొందవచ్చు. ఈ రుణంపై వడ్డీ కేవలం 2శాతం మాత్రమే ఉంటుంది. ఇది అవసరమైన సమయాల్లో చాలా ఉపయోగకరంగా ఉంటుంది.ఈ పథకం 5 సంవత్సరాల కాలవ్యవధితో ఉంటుంది. కానీ దానిని మరో 5 సంవత్సరాలు పొడిగించుకునే అవకాశం ఉంది. నెలవారీ మొత్తాన్ని సకాలంలో జమ చేయడం తప్పనిసరి. మీరు వాయిదా మిస్ అయితే నెలకు 1శాతం జరిమానా చెల్లించాలి. వరుసగా నాలుగు వాయిదాలు మిస్ అయితే ఖాతా క్లోజ్ చేస్తారు. ఈ పోస్టాఫీస్ పథకం చిన్న పొదుపులను పెద్ద నిధిగా మార్చడానికి సురక్షితమైన మార్గం.

ఈ పథకం 5 సంవత్సరాల కాలవ్యవధితో ఉంటుంది. కానీ దానిని మరో 5 సంవత్సరాలు పొడిగించుకునే అవకాశం ఉంది. నెలవారీ మొత్తాన్ని సకాలంలో జమ చేయడం తప్పనిసరి. మీరు వాయిదా మిస్ అయితే నెలకు 1శాతం జరిమానా చెల్లించాలి. వరుసగా నాలుగు వాయిదాలు మిస్ అయితే ఖాతా క్లోజ్ చేస్తారు. ఈ పోస్టాఫీస్ పథకం చిన్న పొదుపులను పెద్ద నిధిగా మార్చడానికి సురక్షితమైన మార్గం

# నష్టాలతో ప్రారంభమైన సూచీలు




డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి రోజు రోజుకూ క్షీణిస్తుండడంతో దిగుమతులపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ నేపథ్యంలో మదుపర్లు ఆందోళన చెందుతున్నారు. రూపాయి క్షీణిస్తుండడం స్టాక్ మార్కెట్లపై నెగిటివ్ ప్రభావం చూపుతోంది. దీంతో ఈ వారాన్ని దేశీయ సూచీలు నష్టాలతో ప్రారంభించాయి. అలాగే అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు కూడా ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలకు కారణంగా కనబడుతున్నాయి. గత సెషన్ ముగింపు (85, 712)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 100 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత కిందకు దిగజారింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 69 పాయింట్ల నష్టంతో 26, 116 వద్ద కొనసాగుతోంది సెన్సెక్స్‌లో హెచ్‌ఎఫ్‌సీఎల్, ఎమ్‌సీఎక్స్ ఇండియా, అంబర్ ఎంటర్‌ప్రైజెస్, దాల్మియా భారత్, టెక్ మహీంద్రా మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి (). కేన్స్ టెక్నాలజీస్, గోద్రేజ్ ప్రాపర్టీస్, హీరో మోటోకార్ప్, ప్రెస్టీజ్ ఎస్టేట్, మాజగాన్ డాక్ మొదలైన షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి.పోల్చుకుంటే రూపాయి బ్యాంక్ నిఫ్టీ 200 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. నిఫ్టీ మిడ్ క్యాపోల్చుకుంటే రూపాయ్ ఇండెక్స్ 42 పాయింట్ల నష్టంతో ఉంది. మారకం విలువ 90.08గా ఉంది.



# అవసరమైతే 24 గంటలు పనిచేయడానికైనా సిద్ధం

యంగ్ హీరోయిన్ కృతి శెట్టి, సినిమా రంగంలో పని గంటలపై జరుగుతున్న చర్చపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొందరు నటీమణులు రోజుకు 8 గంటలు మాత్రమే పనిచేస్తామని చెప్పడంపై తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. సినిమా పరిశ్రమలో అందరికీ ఒకేరకమైన నియమాలు వర్తించవని, పని గంటలనేది పూర్తిగా వ్యక్తిగత నిర్ణయమని ఆమె అన్నారు.తాను నటించిన కొత్త తమిళ చిత్రం 'వా వాతియార్' ప్రమోషన్‌లో భాగంగా ఐఏఎన్ఎస్‌కు ఇచ్చిన ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో కృతి శెట్టి మాట్లాడారు. "సినిమాలో అందరి పని విధానం ఒకేలా ఉండదు. ప్రతి ఒక్కరూ విభిన్నంగా ఉంటారు. ముఖ్యంగా నటీమణులు తమ జీవనశైలి, పని విషయంలో చాలా స్పష్టతతో ఉంటారు. కాబట్టి, ఎవరికి ఏది సౌకర్యంగా ఉంటుందనే దానిపైనే ఇది ఆధారపడి ఉంటుంది" అని ఆమె వివరించారు.తన వ్యక్తిగత అభిప్రాయం గురించి చెబుతూ, "నాకు ప్రస్తుతం కుటుంబ బాధ్యతలు తక్కువ. శక్తి ఉన్నంతవరకు అవసరమైతే 24 గంటలు పనిచేయడానికైనా నేను సిద్ధం. నేను ఒక డైరెక్టర్ అనుకూల యాక్టర్‌ను. 13 గంటలు నేను సెట్‌లో ఉండాలని దర్శకుడు కోరుకుంటే కచ్చితంగా ఉంటాను. ఈ సినిమా షూటింగ్ సమయంలో ఒకేసారి హైదరాబాద్, చెన్నైలలో డబుల్ షిఫ్టులు కూడా చేశాను. అయితే, ఎవరైనా తక్కువ గంటలు పనిచేస్తామంటే దాన్ని నేను తప్పుగా చూడను... అది వారి అభిప్రాయం" అని కృతి పేర్కొన్నారు.

పని గంటల విషయంలో నటీనటులు, దర్శకనిర్మాతలు ముందే మాట్లాడుకుంటే ఎలాంటి సమస్యలు రావని ఆమె సూచించారు. "ఒక నటి ఎన్ని గంటలు పనిచేయగలదో ముందే దర్శకనిర్మాతలకు తెలిస్తే, అందుకు అనుగుణంగా ప్రణాళిక వేసుకుంటారు. లేదంటే మరో నటిని ఎంచుకుంటారు. కాబట్టి, ముందస్తు చర్చలే ఈ సమస్యకు ఉత్తమ పరిష్కారం" అని కృతి శెట్టి తన అభిప్రాయాన్ని తెలిపారు.

## దూసుకుపోతున్న 'దురంధర్' .. 3 రోజుల్లో 100 కోట్లు!



బాలీవుడ్ సినిమా ఒకటి ఇప్పుడు బాక్సాఫీస్ ను ఒక ఊపు ఊపేస్తోంది. యాక్షన్ సినిమాలను ఇష్టపడేవారు ఈ సినిమాను గురించే మాట్లాడుకుంటున్నారు. అంతగా వాళ్లను ఆకట్టుకున్న సినిమానే 'దురంధర్'. రణ్ వీర్ సింగ్ కథానాయకుడిగా నటించిన ఈ సినిమాకి ఆదిత్య ధర్ దర్శకత్వం వహించాడు. టైటిల్ తోనే ఈ సినిమా అందరిలోను ఆసక్తిని పెంచుతూ వెళ్లింది. పోస్టర్స్ తోనే ఈ సినిమాపై అంచనాలు .. నమ్మకాలు పెరుగుతూ వెళ్లాయి.

అలాంటి ఈ సినిమా ఈ నెల 5వ తేదీన భారీ స్థాయిలో విడుదలైంది. తొలి ఆటతోనే ఈ సినిమా హిట్ టాక్ ను తెచ్చుకుంది. యాక్షన్ డ్రామా ఆడియన్స్ కి ఒక రేంజ్ లో కనెక్ట్ అయిందనే టాక్ వినిపించింది. టాక్ కి తగినట్టుగానే రోజు రోజుకీ వసూళ్లు పెరుగుతూ వెళ్లాయి. అలా వీకెండ్ పూర్తయ్యేనాటికి ఈ సినిమా 118 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ప్రపంచవ్యాప్తంగా చూసుకుంటే ఈ సంఖ్య మరింత పెరుగుతుంది.

రణ్ వీర్ ఇంతకు ముందు చేసిన సినిమాలలో, 'పద్మావత్' .. 'సింబా' సినిమాలు తొలి మూడు రోజులలో 75 కోట్ల వసూళ్లను దాటాయి. ఆ రెండు సినిమాల వసూళ్లను అధిగమిస్తూ, ఈ సినిమా 100 కోట్ల వసూళ్లను దాటేయడం విశేషం. ఈ సినిమా జోరు చూస్తుంటే మరిన్ని రికార్డులను దక్కించుకునే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ప్రత్యేకమైన ఆకర్షణగా ఈ సినిమాలో సంజయ్ దత్ .. అర్జున్ రాంపాల్ .. అక్షయ్ ఖన్నా .. సారా అర్జున్ కనిపించనున్నారు. ఈ సినిమా ఓటీటీ హక్కులను భారీ రేటుకు 'నెట్ ఫ్లిక్స్' వారు దక్కించుకున్నట్టుగా తెలుస్తోంది.

## టాలీవుడ్ లోకి హీరోగా ఎంట్రీ ఇస్తున్న నివేదా థామస్ సోదరుడు




టాలీవుడ్‌లో మరో నూతన కథానాయకుడు అడుగుపెడుతున్నాడు. 'జై లవకుశ', 'జెంటిల్ మెన్' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటి నివేదా థామస్ సోదరుడు నిఖిల్ థామస్ హీరోగా పరిచయం కాబోతున్నాడు. ఆయన నటిస్తున్న తొలి చిత్రానికి 'బెంగళూరు మహానగరంలో బాలక' అనే విభిన్నమైన టైటిల్‌ను ఖరారు చేస్తూ, చిత్రబృందం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది.

మహి - రాజ్ దర్శక ద్వయం ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. బెంగళూరు నేపథ్యంలో సాగే ఈ కథకు సంబంధించిన పోస్టర్‌ను ఆసక్తికరంగా తీర్చిదిద్దారు. పవన్ కల్యాణ్ 'పంజా' సినిమా ఫస్ట్ లుక్, సత్యం కంప్యూటర్స్, 'కొలవెరి డి' పాట వంటి అంశాలను పోస్టర్‌పై పొందుపరచడంతో ఇది ఒకప్పటి కాలాన్ని ప్రతిబింబించే కథగా తెలుస్తోంది. సయా క్రియేషన్స్, ఫాల్కన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అఖిల్ యమ్మన్నగారి, ఎంఎస్ఎన్ మూర్తి, సీహెచ్ వీ శర్మ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

ఈ చిత్రానికి సాంకేతిక బృందం కూడా బలంగా ఉంది. ఇటీవల విజయవంతమైన 'మ్యాడ్', 'జాతిరత్నాలు' చిత్రాలకు రచయితగా పనిచేసిన ప్రవీణ్ పట్టు స్క్రీన్‌ప్లే, సంభాషణలు అందిస్తుండటం విశేషం. విశ్వదీప్ సంగీతం సమకూరుస్తుండగా, మల్లు నాయక్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. త్వరలోనే సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని నిర్మాతలు తెలిపారు.

# 20 నిముషాల పాటు వెంకీ సందడి

## దర్శకుడు అనిల్ రావిపూడి

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం మన శంకర వర ప్రసాద్ గారు. 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రాన్ని అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెంకటేశ్ కామియో రోల్ చేస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీలో వెంకీ, చిరు పాటకు సంబంధించిన వార్తతో సినిమాపై అంచనాలు పెరిగి పోతున్నాయి. ఈ చిత్రంలో వెంకటేశ్ ఎంతసేపు కనిపించబోతున్నాడనే దానిపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాన్ని షేర్ చేశాడు అనిల్ రావిపూడి. వెంకటేశ్ ఇందులో సుమారు 20 నిమిషాలు కనిపిస్తాడని చెప్పాడు. అంతేకాదు క్లైమాక్స్‌లో చిరంజీవి, వెంకటేశ్ మధ్య వచ్చే సన్నివేశాలు చాలా ఎంటర్‌టైనింగ్‌గా సాగుతాయని క్లారిటీ ఇచ్చేశాడు. ఈ కామెంట్స్‌తో మూవీ లవర్స్‌కు ఫుల్ మీల్స్ వినోదాన్ని గ్యారంటీ అని చెప్పకనే చెబుతున్నాడు అనిల్ రావిపూడి.



ఇప్పటికే మన శంకర వర ప్రసాద్ గారు నుంచి రిలీజ్ చేసిన మీసాల పిల్ల సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతుండగా.. శశిరేఖ సాంగ్ కూడా మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. ఈ చిత్రంలో వీటీవీ గణేశ్, కేథరిన్ థ్రెసా, హర్షవర్ధన్, రేవంత్ భీమల కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వెంకటేశ్ ఎక్స్‌టెండెడ్ క్యామియో పాత్ర మరింత హైలైట్ కానుందని తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి వెల్లడించారు. ఓ తాజా ఇంటర్వ్యూలో మాట్లాడిన అనిల్ రావిపూడి, వెంకటేష్ పాత్ర చాలా ఆసక్తికరంగా ఉంటుందని, కేవలం గెస్ట్ అప్పియరెన్స్ మాత్రమే కాకుండా 20 నిమిషాలపాటు ప్రేక్షకులను పూర్తిగా ఎంటర్‌టైన్ చేస్తాడని స్పష్టంచేశారు.ఇటీవల వెంకటేష్ ఒక పాట షూట్ కూడా పూర్తి చేశారు. వెంకీ ఎంట్రీతో సినిమా హాస్యభరిత వాతావరణం మరింత పెరిగేలా ఉన్నట్లు తెలుస్తోంది. ఇద్దరు స్టార్లు కలిసి కనిపించడం చాలా అరుదుగా జరిగే విషయం కావడంతో, ఈ కాంబినేషన్ స్క్రీన్‌పై సూపర్ ఎనర్జీ క్రియేట్ చేయనుంది. చాలా రోజుల తర్వాత మళ్లీ పూర్తిస్థాయి కామెడీ సినిమాతో వస్తున్నందుకు చిరంజీవి కూడా ఉత్సాహంగా కనిపిస్తున్నారు.చిరంజీవి కుమార్తె సుస్మిత కొణిదెల, సాహు గారపాటి సంయుక్తంగా ఈ భారీ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# హారర్ మూవీ ఈషా ట్రైలర్ విడుదల

ఇటీవలే లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించారు బన్నీవాస్, వంశీ నందిపాటి. ఈ కాంబో తాజాగా 'ఈషా' పేరుతో ఓ హారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతుంది. రాజు వెడ్స్ రాంబాయి ఫేం అఖిల్‌రాజ్‌తోపాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ మూవీలో హెబ్బాపటేల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్నిడిసెంబర్ 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వం వహించిన ఈ మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. ఈ ట్రైలర్‌ను గమనిస్తే.. ఇప్పటి వరకు వచ్చిన రెగ్యులర్ హారర్ థ్రిల్లర్ జానర్‌లో ఇదొక ఆసక్తికరమైన పాయింట్‌తో అల్లుకున్న భయపెట్టే కథ అనిపిస్తుంది. సినిమా రెగ్యులర్ హారర్ ఫార్ములాకు భిన్నంగా ఉండేలా కనిపిస్తుంది. మీరు ఊహించని చీకటి ప్రపంచం మరొకటి ఉంది అని ట్రైలర్ ఆసక్తికరంగా మొదలవుతుంది. ఈ ట్రైలర్‌ను చూస్తుంటే ప్రేక్షకులు ఉలిక్కిపడే ట్విస్ట్‌లు పుష్కలంగా ఉన్నాయని పిస్తుంది. దెయ్యాలు, ఆత్మలు లేవని బలంగా నమ్మే స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎక్స్ పోజ్ చేయడానికి బయలుదేరిన వీరికి, బాబ్లూ పృథ్వీరాజ్ రూపంలో ఒక సవాలు ఎదురవుతుంది.



## లైంగిక దాడి కేసులో నటుడు దిలీప్ ను నిర్దోషిగా తేల్చిన కోర్టు

మలయాళ ఇండస్ట్రీలో సంచలనం సృష్టించిన లైంగిక వేధింపుల కేసులో ప్రముఖ నటుడు దిలీప్ ను కోర్టు నిర్దోషిగా తేల్చింది. ఇప్పటికే బెయిల్ పై బయట ఉన్న నటుడికి ఈ తీర్పుతో ఊరట లభించింది. 2017లో దిలీప్ తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని ప్రముఖ నటి ఫిర్యాదు చేయడం ఇండస్ట్రీని కుదిపేసింది. నటి ఫిర్యాదుతో దిలీప్ ను అరెస్ట్ చేసిన పోలీసులు.. ఆయనను జైలుకు తరలించారు. తర్వాత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన దిలీప్ బెయిల్ పై విడుదలయ్యారు. తాజాగా కేరళలోని ఎర్నాకుళం కోర్టు ఈ రోజు తీర్పును వెలువరిస్తూ దిలీప్ ను నిర్దోషిగా ప్రకటించింది.



Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com